ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,
5-9-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 217, పేజీలు : 10+4 వెల : 6.50

**జిన్‌పింగ్ భారత్‌కు రావడంలేదు: చైనా ప్రభుత్వం** 5లో

**ఉక్రయిన్ రక్షణమంత్రిపై వేటు: అధ్యక్షుడు జెలెన్‌స్కీ**

# మళ్లీ ముంచెత్తుతున్న వానలు



**వచ్చే నాలుగు రోజుల్లో భారీ వర్ష సూచన**
**శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**
**మిగిలిన జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ**

**విజయవాడ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ముసురువాతవరణం నెలకొని ఉంది. పలు చోట్ల ఆకాశం మేఘావృతంగా ఉంది. వాయవ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం బలపడు తోందని వాతావరణశాఖ వెల్లడించింది. విజయ వాడ (అమరావతి) విపత్తునిర్వహణ సంస్థఅంచనాను అనుసరించి మరో 24 గంటల్లో ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఉత్తర కోస్తా నుంచి తెలంగాణ వరకు ద్రోణి విస్తరించింది. దీంతో ఏపీలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇదే సందర్భంలో ఏపీలో ఒకటి, రెండు చోట్ల అతి భారీ వర్షాలకు అవకాశం ఉంది. సముద్రం మధ్య తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నాయి. ఈ పరిస్దితుల్లో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం పైర్లుకు వర్షాల అవసరత అధికంగా ఉంది. వాస్తవానికి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి తగినంతగా వానలు లేకపోవడంతో పైర్లు ఎండుతున్న పరిస్థితులు, ప్రస్తుతానికి పంటసాగు సాగునీటి పథకాలు, అనుబంధ సేద్యపు పథకాల ఆధారపడి జరుగుతుంది. అయితే ఇవి ఆశించిన స్దాయిలో నీటిని అందించే పరిస్థితులు లేవు, నాగార్జున సాగర్ ఆయకట్టు కింద పైర్లు ఎండుతున్న పరిస్దితులున్నాయి. రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు అధికారిక లెక్కలను అనుసరించి 1174.58 టీఎంసీలు ఉండవల్సి ఉంది. అయితే లభించిన సమాచారాన్ని అనుసరించి ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు 507.88 టీఎంసీలు. ఈ పరిస్థితుల్లో పంటచేలకు వర్షాధారం అవసరం. ఈ సీజన్‌లో జూన్ నుంచి ఆగస్టు వరకు సాధారణ వర్షపాతం 419,6 మి.మీ. ఇందుకు బిన్నంగాదా 25శాతం తక్కువగా 314.6శాతం వర్షాలు మాత్రమే కురిసాయి. ఈ పరిస్థితుల్లో వానలు సాధారణ వర్షపాతాన్ని దాటి కురిస్తేనే పంటల >>2

# 3వేల ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## ఒక్కో ఆలయానికి రూ.10లక్షలు

**దేవుని ప్రసాదం నాణ్యత పరిశీలనకు విజిలెన్స్‌వ్యవస్థ**

**ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ**



**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** దేవస్థానాల్లో అన్న ప్రసాదం, దేవుని ప్రసాదం తయారీ సరుకుల నాణ్యత పరిశీలించేందుకు రాష్ట్ర స్దాయిలో విజిలెన్స్ వ్యవస్దను ఏర్పాటు చేస్తున్నామని దేవాదాయశాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ స్దలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు, భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతిన పాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్ధం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేకచర్యలు తీసుకోవాలని ఆదేశం >>2

## పరిశ్రమలకు విద్యుత్ పరిమితులు ఎత్తివేత

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు విద్యుత్తు పరిమితులు ఎత్తివేసారు. ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. ఆ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. వర్షాల దృష్ట్యా గ్రిడ డిమాండ్ కొంత మేరతగ్గిందన్నారు. గత రెండు రోజులుగా ఎలాంటి విద్యుత్తు కొరత లేదని ఆయన తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఏపీపీసీసీ అధికారులతో విజయివాడలోని విద్యుత్తు సౌధలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం లోడ కొద్ది మేర తగ్గి సరఫరా మెరుగుపడినందున పారిశ్రామిక వినియోగదారులకు అధికారిక లోడ్ షెడ్డింగ్ విధంచే అవసరం లేదని భావిస్తున్నట్లు చెప్పారు. దీంతో విద్యుత్తు పంపిణీ సంస్దలు పారిశ్రామిక రంగానికి విద్యుత్తు వాడకంపై పరిమితి నిబంధనలు అమలును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పవర్ హాలిడే లేదని, పరిశ్రమలకు విద్యుత్తు సరఫరాపై ఎలాంటి పరిమితులు అమలు చేయడం లేదని విజయానంద్ స్పష్టం చేసారు. >>2

# గిరిజన భూములకు పూర్తి రక్షణ

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనుల సంక్షేమం, భూముల పరిరక్షణ విషయంలో పూర్తిస్దాయిలో దృష్టి పెట్టాలని ఏపీ సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. గిరిజనుల ప్రయోజనాలకు ఏ మాత్రం భంగం వాటిల్లకుండా వారి భూవివాదాలను పరిష్కరించేందుకు అధికారులు దృష్టి పెట్టి పని చేయాలని ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. గిరిజన సంక్షేమశాఖాధికారులను అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కన్పరుస్తున్నారు. గిరిజనుల భూముల వివాద పరిష్కారానికి అధికారులు కనీసంగా ఆరు నెలలు గడవు ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.. అప్పటికి పరిష్కారం కాకపోతే అప్పిల్‌కు రెండు నెలలు గడువు తీసుకోవాలన్నారు. ఏళ్ళ తరబడి పేరుకుని పోయిన వివాదాలు సతర్వం పరిష్కాంం కావాలని సీఎం జగన్ ఆదేశం, గిరిజన సంక్షేమ శాఖ సీఎం జగన్ మార్గదర్శకాలకు అనుగుణంగానే గిరిజన భూవివాదాలను వేగంగా పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్రంలోని గిరిజనులకు చెందిన షేడ్యూల్డ్ ఏరియా భూదలాయింపు నిబంధనలు(ఎల్‌టీఆర్) 1/70 ప్రకారం వారి హక్కుల పరిరక్షణకు పకడ్బంది చర్యల చేపట్టింది. 197 నుంచి పేరుకుపోయిన వేలాది ఎల్‌టీఆర్ కేసుల్లో వేగంగా విచారణ వారికి న్యాయం అందించే దిశగా సీఎం జగన్ ఆదేశాలును అనుసరించి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందు కోసం అవసరమైన యంత్రాంగాన్ని గిరిజన సంక్షేమ శాఖ సమకూర్చుకుంది. ఈ విషయంలో సంబం ధిత యంత్రాంగానికి అందుకు అనుగుణంగా

**వివాద పరిష్కారానికి అధికారులకు సిఎం ఆదేశాలు**
**చర్యలు చేపడుతున్న గిరిజన సంక్షేమశాఖ**
**గిరిజనులకు అనుకూలరీతిలో 12,678 కేసులు**

తీసుకోవాల్సిన మార్గదర్శకాలు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న ఎల్‌టీఆర్ కేసుల విచారణ వేగవంతం చేయడం, పాత కేసుల్లోని భూవివాదాలను త్వరిగతిన పరిష్కరించడం, కొత్తగా నమోదైన కేసులను ఆరు నెలలు గడువులోను, అప్పీల్‌కు వెళ్ళిన కేసులు రెండు నెలల్లో పరిష్కరించాలని ఆదేశాలను జారీ చేసింది. అప్పటికి వివాదం కొలిక్కిరాకపోతే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, కమీషనర్ విచారణకు వెళ్ళుతుంది. కేసుల్లో గిరిజనులకు అనుకూలమైన ఉత్తర్వులను



సత్వరం అమలులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని సీఎం జగన్ ఆదేశాన్ని పాటిస్తోంది. గిరిజనులకు వ్యతిరేకంగా వచ్చిన వాటి వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేయడంతో పాటు ఆయా గ్రామ సచివాలయాలు వద్ద ప్రదర్శించాల్సి ఉంటుంది. వీటికి సంబంధించిన సమాచారాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి నివేదిక పంపించాలన్నారు. ఎల్‌టీఆర్ కేసుల ప్రగతిపై ఎప్పటికప్పుడు ఐటీడీఏ పీవోలు, మైదాన ప్రాంత కలెక్టర్లు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎల్‌టీఆర్ కేసులు, హక్కులపై ఐటీడీఏల పరిధిలో వాల్‌పోస్టర్లు. కరపత్రాలు ద్వారా గిరిజనులకు పెద్ద అవగాహన కల్పించాలని సీఎం జగన్ సూచనలకు అనుగుణంగా గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలో ఎల్‌టీఆర్ ఆర్డర్ అమలుకు సంబంధించి 1976 నుంచి ఈ ఏడాది జూన్ వరకు 29,810 ఎల్‌టీఆర్ వివాదాలు మొత్తం 1,47,554 ఎకరాల పరిధిలో గుర్తించారు. ఇందులో 56,882 ఎకరాలకు సంబంధించిన 12,678 కేసులు గిరిజనులకు అనుకూలరీతిలో ఉత్తర్వులు అమలులోకి వచ్చాయి. 51,278 ఎకరాలను 11,75 కేసుల్లో గిరిజనులకు స్వాధీనం చేసారు. 5.604 ఎకరాలను 924 కేసుల్లో అప్పగించాల్సి ఉంది. మరి కొన్నికేసులు పలు స్దాయిలో కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి, రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గిరిజనులకు ప్రత్యేకహక్కులు కల్పించారు. భూములకు సంబంధించి 1/70(1959 చట్టసవరణ) >>2

## వివేకా హత్య కేసు.. భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల బెయిల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులుగా వుండి అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న కడప ఎంపి అవినా ష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డికి హైకోర్టులో షాక్ తగిలింది. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సోమవారం సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. భాస్క ర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ సందర్భంగా సిబిఐ న్యాయవాది చేసిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. భాస్కర్ రెడ్డితో పాటు మరో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను కూడా హైకోర్టు డిస్మిస్ చేసింది. వివేకా హత్య కేసులో గత ఏప్రిల్ నెల 16వ తేదీన భాస్కర్ రెడ్డిని పులివెందులలోని ఆయన స్వగృహంలో సిబిఐ అరెస్టు చేసి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా తరలించడం తెలిసిందే. వివేకా హత్య కేసును తెలంగాణ సిబిఐ విచారించడం మొదలు పెట్టిన తరువాత భాస్కర్‌రెడ్డి తదిత >>2

# ఖరీఫ్ కోసం.. నెలాఖరు దాకా!

**వాణిజ్యపంటల సాగుకు ప్రాధాన్యం**
**కొత్తగా గృహాలు మంజూరు ప్రతిపాదనలు**
**ఒటిఎస్ కింద రిజిస్ట్రేషన్‌లు చేయాలి**
**ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు**
**అద్దంకి నియోజకవర్గ సమీక్షలో మంత్రి సత్యనారాయణ వెల్లడి**

**అద్దంకి , సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** ఈ సంవత్సరం వర్షాలు ఆలస్యమైనందు వలన నేలాఖరు వరకు ఖరీఫ్ సాగుకు వేచి చూడాలని, వాణిజ్యపంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉపముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మాత్యులు, బాపట్లజిల్లా ఇన్‌చార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ సూచించారు. సోమవారం సాయంత్రం అద్దంకి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొట్టు అధ్యక్షతన సింగరకొండలోని వేమారెడ్డి సేవా సత్రహాలులో జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈఏడాది వర్షాలు అలస్యమైనందువలన ఖరీఫ్ సాగుకు నెలాఖరు వరకు వేచి చూడాలని ఆయనసూచించారు. అదే విధంగా వాణిజ్య పంటలను సాగు చేసే విధంగా రైతులకు సూచించాలని వ్యవసాయాధికారులను కోరారు. కొత్తగా గృహాల మంజూరు కొరకు ధరఖాస్తు చేసుకున్నవారి విషయమై ప్రతిపాదనలను సిద్ధంచేయాలని, ఒటిఎస్ కింద రిజిస్ట్రేషన్‌ల కిందలబ్దిదారులకు చేయాలని సూచించారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేకచర్యలు చేపట్టాలని ఆధికారులను అదేశించారు. అద్దంకి పట్టణంలో టిడ్కో గృహాల నిర్మాణాలను పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అద్దంకి నియోజకవర్గానికి మంజూరుచేయబడి, నిర్మాణంలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రభవనాలను వెంటనే పూర్తి చేయాలని ఆయన సూచించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, పునరావాస కోసం 110కోట్లును మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపు తున్నట్లు ఆయన వివరించారు. అద్దంకి పట్టణంలో ప్రతి గృహానికి జలజీవన్ మిషన్ ద్వారా మంజూరు చేయనున్నట్లు కూడా మంత్రి వివరించారు. సమావేశంలో పాల్గొన్న అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య అద్దంకి ప్రాంతంలో ట్రామా కేర్ సెంటర్‌ను మంజూరు చేయాలని మంత్రి దృష్టికితీసుకెళ్ళారు. దీనిపై స్పందించిన మంత్రి అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, వ్యవ సాయశాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధకశాఖ జెడి హనుమంత రావు, మత్యశాఖ జెడి సురేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, పౌరసరఫరాలశాఖ డిఎంశ్రీలక్ష్మి, డిఎస్ఒ విలియమ్స్, స్థానిక తహశీల్దార్ జివి సుబ్బా రెడ్డి, దేవాదాయశాఖ సింగరకొండ ఎసి టి.సుభద్ర, ఇ.ఒ.కోటిరెడ్డి, ఎఒ వెంకటకృష్ణ, ఎంపిడిఒ దేవసేన, పౌర సంబంధాల అధికారి రాజు పాల్గొన్నారు.

# చంద్రబాబుది చీకటి చరిత్ర

## ఆర్థిక నేరాలపై ఇచ్చిన నోటీసుకు ఆయన నుంచి ఏదీ స్పందన?

**రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఆర్థిక నేరాలలో అడ్డంగా దొరికిపోయినా తాను ఇంకా నిజాయితీ పరుడనంటూ చంద్రబాబు తప్పించుకు తిరుగుతున్నాడని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. సోమవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాడు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆర్థిక నేరాలను అంకెలతో సహా ఆదాయ పన్ను శాఖ అధికారులు రుజువుచేసినా, వాటితో తనకు సంబంధంలేదని చంద్రబాబునాయుడు బుకాయించడం విడ్డూరంగా ఉందని అన్నారు. కుట్రలు, కుతంత్రాలు అవినీతితో నిర్మితమైన రాజకీయ జీవితం అంతా చీకటి చరిత్ర అని అమర్నాథ్ విమర్శించారు. దేశంలోని ఏ రాజకీయ నాయుకుడికి లేనన్ని అవినీతి ఆరోపణలు కుంభకోణాలు చంద్రబాబుకే ఉన్నాయని ఆయన చెప్పారు. ఏలేరు స్టాంపుల కుంభకోణాలలో బాబు హస్తం ఉందని అనేకసార్లు రుజువైందని ఆయన చెప్పారు. నేరుగా రాజకీయాల్లో ఎదగలేక వెన్నుపోటు పొడిచి దొడ్డి దారిన రాజకీయంలోకి వచ్చారని ఆయన అన్నారు. నారావారి పల్లె నుంచి జూబ్లీహిల్స్ ప్యాలెష్ వరకు ఆయన ప్రతి అడుగు అవినతీతి మయమేనని అమర్నాథ్ విమర్శించారు. తాను నిజాయితీప రుండని రోజు ప్రవచనాలు వల్లించే చంద్రబాబు నాయుడు 118కోట్ల రూపాయల తన లంచావతా రం గురించి ఎందుకు మాట్లాడటం లేదని అమర్నాథ్ ప్రశ్నించారు. అన్నా హాజారే వారసుడునని గాంధీజీ తమ్ముడునని చెప్పుకునే చంద్రబాబు తన అవినీతి ఆరోపణలపై వ్యవస్దలను మేనేజ్ చేసి స్టే తెచ్చుకున్నారని అమర్నాథ్ మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు తాజా ఆర్థిక నేరాపై పత్రికలు టీవీ చానళ్ల అనేక కధనాలు వెల్లడిస్తున్నా చంద్రాబాబు నాయుడు ఎందుకు స్పందించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఐటీ శాఖ బాబు బాగోతాన్ని స్పష్టంగా వివరిస్తూ ఆయన ఎక్కడెక్కడ నుంచి డబ్బులు ఎలా దండుకున్నాడో 46పేజీల షోకాస్ నోటీసులో స్పష్టంగా పేర్కొందని అమర్నాథ్ చెప్తూ , దీనిపై చంద్రబాబు నాయుడు స్పందించకపోగా తన పేరు అందులో లేదు కదా మీరెవరు నాకు నోటీసులు ఇవ్వడానికి అంటూ ఐటీ అధికారులను అర్థం లేని ప్రశ్నలు వేస్తూ తప్పించుకుంటున్నాడని ఆయన అన్నారు. అంతేకాకుండా చంద్రబాబు నాయుడు పీఏ శ్రీనివాస్ బాబు ఆర్థిక నేరాలను స్పష్టంగా ఐటీ అధికారులకు వివరించాడని టిట్కో ఇల్లు, హైకోర్టు నిర్మాణ పనులకు సంబందించి డబ్బులు ఏవి ధంగా తీసుకున్నారో వెల్లడించారు. ఆయన తెలియజేశారు. దుబాయ్ నుంచి కూడా దినామ్స్‌లో 15కోట్ల రూపాయలు వరకు చేజిక్కించుకున్నారని అమర్నాథ్ ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో చంద్రబాబునాయుడు అధికారులను మంత్రివర్గాన్ని తప్పుదోవ పట్టించి సుమారు 350కోట్ల రూపాయలు కొట్టేసారని ఆయన వివరించారు. చంద్రబాబునాయుడు అవినీతి చరిత్రను ప్రజల్లోకి తీసుకువెళతామని ప్రజా కోర్టులో ఆయన సమాధానం చెప్పుకోవాలని ఆయనకు శిక్ష తప్పదని అమర్నాథ్ అన్నారు. చంద్రబాబు ఇడి జోక్యం చేసుకోవాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు.

## టిడిపి నేతలకు ముందస్తు బెయిల్‌పై 'సుప్రీం'కు సర్కార్

2లో

## నేటి నుంచి అనంతపురం జిల్లాలో చంద్రబాబు పర్యటన

6లో



# భూమికి సురక్షితంగా చేరిన నలుగురు వ్యోమగాములు!

**ఫ్లోరిడా, సెప్టెంబరు 4:** దాదాపు ఆరు నెలల అంతరిక్ష యాత్రను ముగించుకుని నలుగురు వ్యోమగాములు సురక్షితంగా స్ప్లాష్‌డౌన్ విధానంలో ఫ్లోరెడా తీరంలోని సముద్రజలాల్లో దిగారు. ఇందు కోసం స్పేస్ ఎక్స్‌కు చెందిన క్రూడ్రాగన్ క్యాప్సుల్‌ను వినియోగించారు. నాసా స్పేస్ ఎక్స్ సంయుక్తంగా నిర్వహించిన క్రూ 6 మిషన్‌లో వీరు పని చేశారు. వీరు స్పేస్ స్టేషన్ నుంచి 13 అడుగుల వెడల్పైన క్రూడ్రాగన్ వెహికల్‌లోకి ప్రవేశించారు. దాదాపు ఒక రోజు భూకక్ష్యలో తిరిగి ఫ్లోరెడాలోని జాక్సన్‌విల్లే సముద్ర తీరం వద్ద ల్యాండ్ సైట్ సమీపంలోకి చేరుకున్నారు. అర్ధరాత్రి తర్వాత వారి క్యాప్సుల్ సముద్ర జలాలపై దిగింది. ఈ ప్రయాణంలో క్రూడ్రాగన్ క్యాప్సుల్ ఒక దశలో గంటకు 27,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. ఇది భూ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత దాదాపు 1,900 డిగ్రీల దీని బాహ్య ఉష్ణోగ్రత చేరుకొంది. అనంతరం దీనికి అమర్చిని ప్యారాచూట్లు విచ్చుకోవడంతో వేగం నెమ్మదించి మెల్లగా సముద్రంలో పడింది. దీనిని డ్రాగన్స్ నెస్ట్ అనే ప్రత్యేకమైన బోట్‌లోకి ఎక్కించారు. అక్కడే వ్యోమగాములకు అన్ని పరీక్షలు నిర్వహించారు. తాజాగా నేలపైకి చేరి వ్యోమగాముల్లో అమెరికాకు చెందిన ఇద్దరు వ్యోమగాములు ఉన్నారు. వీరితో పాటు రష్యాకు కాస్మోనాట్ ఆండ్రీఫెడ్యావ్, యూఏఇకి చెందిన రెండో ఆస్ట్రోనాట్ సుల్తాన్ అల్నేయాడి కూడా ఉన్నారు. ఈ బృందం మార్చి నుంచి ఆరు నెలల పాటు అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు చేరుకొంది. దీంతో అక్కడి పరిశోధనలను వారికి అప్పగించి వీరు తిరుగుముఖం పట్టారు. వీరు తమ ఆరునెలల కాలంలో దాదాపు 200కు పైగా సైన్స్ అండ్ టెక్ ప్రాజెక్టులను చేపట్టారు.



సోమవారం న్యూఢిల్లీ లోని 'గాంధీ దర్శన్' వద్ద మహాత్మునికి పుష్పాంజలి ఘటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# మళ్లీ ముంచెత్తుతున్న వానలు

>> కు కలిసి వస్తోంది. దాంతో వాతావరణంలో మార్పురావడంతో వానలు చాలినంతగా పడతాయని రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే ప్రస్తుతం బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం ద్వారా వర్షాలు మోస్తరు నుంచి భారీగా కురుస్తాయి. తాజా వాతవరణ పరిస్థితులను అనుసరించి ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలో యెల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది. ఆరెంజ్ అలెర్టును ప్రకటించిన ప్రాంతాల్లో 11నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షం కురిసే అవకాశం ఉంది. విజయవాడ పరిసర ప్రాంతాల్లో వానలు మోస్తరు నుంచి భారీగా కురుస్తున్నాయి, గత రాత్రి విజయవాడలో కురిసిన కుంభవృష్టికి ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి, వాహనాల రాక పోకలకు స్వల్ప ఇబ్బందులు ఏర్పడ్డాయి, ఈ రోజు విజయవాడలో ఓ మోస్తరు వాన కురిసింది. గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వానజల్లులు పడ్డాయి.

# గిరిజన భూములకు పూర్తి రక్షణ

>> సెక్షన్-3తో గిరిజనులకు భూము లపై హక్కులున్నాయి. షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు చెందిన భూములు వారే అనుభ వించాల్సి ఉంటుంది. గిరిజనులు నుంచి గిరిజ నులు భూముల పొందవచ్చు. గిరిజనుల నుంచి గిరిజనేతరులు కొనుగోలు చేయడం, ఆక్రమించడం వంటివి చెల్లవు, భూములు అన్యాక్రాంతాన్ని నిరోధించడమూ దీని ఉద్దేశమని ఇప్పటికే సీఎం జగన్ పలు పర్యాయాలు స్పష్టం చేసారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతం(షెడ్యూల్డ్ ఏరియా)37 మండలాలు పరిధిలోని 3,512 గ్రామాల్లో నివశించే వారికి ఈ హక్కులు వర్తిస్తాయి. గిరిజనులకు చెందిన భూవివాదాల పరిష్కారం కోసం అల్లూరి సీతారామరాజు, పార్వతీపుకం మన్యం, ఏలూరు జిల్లాలకు చెందిన రంపచోడవరం, పాడేరు, సీతంపేట, కోట రామచంద్రాపురం. పోలవరం ఐటీడీఏల పరిధిలో ఐదు ప్రత్యేక ఎల్‌టీఆర్ కోర్టులను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఆయా ప్రాంతాల్లో భూవివాదాలను తొలుత డిప్యూటీ తహసీల్దార్(డీటీ) గుర్తించి నోటీసులు జారీ చేస్తారు. తగిన సమాచారం సేకరించిన అనంతరం ఐటీడీఏల పరిధిలోని పాడేరు, రంపచోడవరం, ఎల్‌వీఎన్‌పేట, కేఆర్‌పురం, పోలవరం కోర్టులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు విచారణ చేపడతారు. ఈ వివాదాల్లో తగిన పత్రాలు. ఆధారాలను సమర్పించడం ద్వారా భూమి ఎవరిదో నిరూపించుకోవాల్సి ఉంటుంది. గిరిజనుల భూముల విషయంలో అధికార యంత్రాంగం పకడ్బందిగా వ్యవహరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ అధికారులకిచ్చిన ఆదేశాల్లో స్పష్టం చేసారు.

# ప్రత్యేక చర్యలు

>> చారన్నారు. ప్రతి దేవాలయంలో భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో జీర్ణోద్ధరణ స్థితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాన దేవస్థానాల్లో టెండర్లు మూడు స్థాయిల్లో నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. టెండర్ల నిర్వహణలో విమర్శలకు తావులేకుండా మార్పులు అమలు లోకి తెచ్చామన్నారు. గతంలో అన్ని కలిపి ఒకే టెండరు పిలిచేవారని తెలిపారు. ఇకపై పడితరం సామాగ్రికి రూ.కోటి టర్నోవరు, అన్న ప్రసాదం తయారీ సరకులు రూ.5కోట్లు టర్నోవరు ఉన్న కాంట్రాక్టర్లుకు టెండరులో పాల్గొనే అర్హత కల్పించామన్నారు. డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో విజిలెన్స్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు. వీటి పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఐటీ బృందంతో ఏ రోజు డేటా ఆ రోజు పరిశీలించేందుకు అవకాశం లభిసు్తందన్నారు. మూడు వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షల అభివృద్ధి చేస్తున్నామన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించామన్నారు. గదులు కట్టించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు. రాజకీయంశాల ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు దగాకోరన్నారు. అమరావతి అంతా అవినీతిమయం అన్నారు. తన అక్రమాలను ఆయన ఎంతో కాలం దాచిపెట్టలేరన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేయడం ద్వారా తప్పుల నుంచి తప్పించుకోవచ్చుననే ఆలోచనతో ఆయన ఉన్నారన్నారు. రూ.118కోట్లు అవినీతిపై ఐటీ ఇచ్చిన నోటీసులపై చంద్రబాబు స్పందించాలన్నారు.

# కోటీశ్వర పార్టీ 'కమలం'

## బిజెపి ఆస్తులు రూ.6046.81 కోట్లపైనే

## కాంగ్రెస్‌కు రూ.805.68 కోట్లు

## రూ.458 కోట్లకు భారీగా పెరిగిన టిఎంసి ఆస్తులు

## సిపిఐ కంటే సిపిఎంకు ఆస్తులెక్కువ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** రాజకీయ పార్టీలకు వస్తున్న విరాళాలు, ఆస్తులను చూసుకుంటే బిలియనీర్‌పార్టీగా బిజెపి నమోదయింది. ఎనిమిది జాతీయ పార్టీలుప్రకటించిన ఆస్తుల వివరాలను చూస్తేమొత్తం ఎనిమిదిపార్టీలకు కలిపి 8828.158 కోట్లరూపాయలుగా ఉన్నట్లు తేలింది. 2021-22 సంవత్సరానికి సంబంధించి ఈ లెక్కలను పార్టీలు ఎన్నికల సంఘానికి నివేదించాయి. వీటిలో అత్యధికంగా భారతీయ జనతాపార్టీకే ఆస్తులున్నాయి. 2021-22 సంవత్సరంలో బిజెపికి 6046.81 కోట్ల మేర అధికారపార్టీకి ఆస్తులున్నట్లు ప్రకటించింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక(ఎడిఆర్) తన నివేదికలో మొత్తంఎనిమిది పార్టీలకు 2020-21లో 7297.61 కోట్ల మేర ఆస్తులున్నాయి. అదే తదుపరి సంవత్సరానికి 8829.15 కోట్లకుపెరిగాయని వెల్లడించింది. బిజెపికి 2020-21లో మొత్తం ఆస్తులు 4990.19 కోట్లుగా ఉంటే 21.17 శాతంపెరిగి 6046.81 కోట్లవరకూ ఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ ఆస్తులు 2020-21లో 691.11కోట్లుగాఉంటే 16.58శాతంపెరిగి 805.68 కోట్లకు పెరిగాయి. మాయావతి అధ్వర్యం లోని బహుజన్‌సమాజ్‌పార్టీకి రానురాను సంపద కరిగిపోతోంది. బిఎస్‌పికి 2020-21 కంటే 2022లో 5.74శాతం ఆస్తులు దిగజారాయి. 732.79 కోట్లనుంచి 690.71 కోట్లకు తగ్గినట్లు తేలింది. తృణమూల్‌కాంగ్రెస్‌ఆస్తులు భారీస్థాయిలో పెరిగాయి. 182.001 కోట్లనుంచి 458.10 కోట్లకుపెరిగాయి. ఏడాదికాలంలోనే 151.70శాతం వృద్ధినమోదయింది. ఎనిమిది పార్టీల్లో బిజెపి, కాంగ్రెస్, ఎన్సీపీ, బిఎస్‌పి, సిపిఐ, సిపిఎం, ఎఐటిసి, ఎన్‌పిపిపార్టీల ఆస్తుల వివరాలను ఎడిఆర్‌పరిశీలనచేసింది. శరద్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీకి 74.54కోట్లమేర ఆస్తులున్నాయి. అంతకు ముందు 30.93కోట్లనుంచి రెట్టింపు అయ్యాయపి. సిపిఐ పార్టీకి 14.05 కోట్లనుంచి 15.72 కోట్లకుపెరిగాయి. సిపిఎం ఆస్తులు పరికిస్తే 654.79 కోట్ల నుంచి 735.77కోట్లకు పెరిగాయి. ఇక ఎనిమిది జాతీయపార్టీల అప్పులు మొత్తంగాచూస్తే 103.55 కోట్లుగా ఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీకి అత్యధికంగా 71.58 కోట్లవరకూ ఉన్నట్లు తేలింది. ఆ తర్వాత సిపిఎంకు 16.109కోట్ల అప్పులున్నాయి. 2022లో అప్పులు 41.95కోట్లవరకూ ఉన్నట్లు కాంగ్రెస్‌ప్రకటిస్తే సిపిఎం 12.21కోట్లు, బిజెపికి 5.17 కోట్లు అప్పులున్నట్లుప్రకటించాయి. ఐదు పార్టీలకు 2022లో రుణాలు తగ్గాయి. కాంగ్రెస్ పార్టీకి 29.63కోట్లు, బిజెపి 6.035కోట్లు, సిపిఎం 3.899 కోట్లు , ఎఐటిసి 1.30 కోట్లు, ఎన్సీపికి రూ.1లక్ష మేర రుణాలు తగ్గినట్లు చూపించాయి. 2020 నుంచి 2022 వరకూ సిపిఐ 6.28 లక్షలమేర అప్పులున్నాయని ప్రకటిస్తే బిఎస్పీ, ఎన్సీపీలు రుణాలు లేవని వెల్లడించాయి. జాతీయ పార్టీలకు ఉన్న రిజర్వునిధులు 7194.064 కోట్లుగా ఉంటే గత ఏడాది చివరినాటికి 8766.494 కోట్లకుపెరిగాయి. ప్రస్తుతం బిజెపికే ఎక్కువ రిజర్వునిధి ఉంది. 6041.64 కోట్లుగా ఉంది. కాంగ్రెస్‌కు 763.73 కోట్లు, సిపిఎంకు 723.56 కోట్లు రిజర్వునిధి ఉన్నట్లు ప్రకటించాయి. నేషనల్ పీపుల్స్‌పార్టీ రిజర్వునిధి 1.825 కోట్లుగా ఉందని ప్రకటిస్తే సిపిఐ తమకు 15.6752కోట్లు ఉన్నట్లు ప్రకటించాయి. స్థిరాస్తులకు సంబంధించి కొన్ని పార్టీలు సమగ్ర వివరాలను కూడా అందించలేదని తెలుస్తోంది.

# భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల బెయిల్ పిటిషన్ కొట్టివేత

>>రుల అరెస్టు సంచలనం రేపింది. కాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్‌లు వేరు వేరుగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేసుకున్నారు. దీనిని నాంపల్లి సిబిఐ కోర్టు తిరస్కరరించగా వారు హైకోర్టును ఆశ్రయించగా గత నెల 24వ తేదీన దీనిపై విచారణ పూర్తవ డంతో న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ తీర్పును సోమవారం ఉదయం హైకోర్టు వెలువరించగా ఈ తీర్పు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలకు నిరాశ కలిగించింది. మరోవైపు వివేకా హత్య కే సులో సహ నిందితుడుగా వున్న అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 11వ తేదీన సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది.

# పరిశ్రమలకు విద్యుత్ పరిమితులు ఎత్తివేత

>>రాష్ట్రంలో అన్ని రంగాలకు ఆదివారం ఎలాంటి కోతలు, పరిమితులు లేకుండా విద్యుత్తు సరఫరా చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో నిన్న మొత్తం 206.5 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా చేసామని, సరఫరాలో ఎక్కడా అంతరాయాలుగాని, లోడ షెడ్డింగ్‌గాని లేదని చెప్పారు. సెప్టెంబరు1న రాష్ట్రంలో నెలకొన్న గ్రిడ్ డిమాండ్, సరఫరా పరిస్థితులను బట్టి పారిశ్రామిక రంగానికి కొద్ది మేర విద్యుతు్ సరఫరా తగ్గించి, గృహ, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యత ఇచ్చి, అంతరాయాలు లేకుండా విద్యుత్తు సరఫరా చేసాయన్నారు. వ్యవసాయ, గృహ వినియోగరంగాలను ప్రాధాన్యతా రంగాలుగా పరిగణించి అంతరాలు లేని విద్యుత్తు సరఫరా చేయాలని భావించినట్లు చెప్పారు. గృహ వినియోగదారులకు పూర్తి స్థాయిలో విద్యుత్తు సరఫరా చేస్తామని తెలిపారు. విద్యుత్తు సరఫరా చేస్తామని విద్యుత్తు నియంత్రణ మండలికి అభ్యర్ధన పంపించాయని చెపారు. ఈ నెల 5 నుంచి రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి స్వల్పంగా విద్యుత్తు వాడకంలో పరిమితులకు ప్రభుత్వం అనుమతించిందన్నారు. ఇప్పుడు ఉత్తర్వులు అమలు చేయడం లేదని తెలిపారు.

# టిడిపి నేతలకు ముందస్తు బెయిల్‌పై 'సుప్రీం'కు సర్కార్

**విజయవాడ, సెప్టెంబరు4, ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరు జిల్లా పుంగనూరు, అంగుళ్ళు దాడి కేసులో నిందితులకు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడాన్న ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు(ఉమా), పులివర్తి నాని, నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డిలకు ఉన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల మంజూరు చేస్తూ ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

# 17న హైదరాబాద్‌లో కొత్త వర్కింగ్‌కమిటీ సమావేశం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కాంగ్రెస్ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మల్లిఖార్జున్‌ఖర్గే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీనిపూర్తిగా పునర్వ్యవస్థీకరించిన సంగతి తెలిసిందే. మొట్టమొదటిసారిగా వర్కింగ్‌కమిటీ సమావేశం ఈనెల 16వ తేదీ హైదరాబాద్‌లోజరుగుతోందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ చెప్పారు. 17వ తేదీన విస్తరించిన వర్కింగ్ కమిటీ తొలి సమావేశం అందరు పిసిసి అధ్యక్షులతోపాటుగా జరుగుతుందని చెప్పారు. అలాగే అదేరోజు హైదరాబాద్ సమీపంలో ఒక పెద్ద ర్యాలీని కూడా నిర్వహిస్తామన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకుగాను పార్టీపరంగా కొన్ని హామీలను కూడాప్రకటిస్తామని వేణుగోపాల్, జైరామ్‌రమేష్‌లు చెప్పారు. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే గత ఆగస్టు 20వ తేదీ వర్కింగ్ కమంటీని పునర్‌నిర్మాణంచేసిన సంగతి తెలిసిందే. కమిటీలో యువత, జి23 గ్రూపులోని ప్రముఖ నాయకులు శశిథరూర్, ఆనంద్‌శర్మవంటివారికి చోటు కల్పించారు. మొత్తం 84 మందితో వర్కింగ్‌కమిటీని ఏర్పాటుచేసారు. ఖర్గే బాధ్యతలు స్వీకరించిన తర్వాత పదినెలలకు ఈ కమిటీని పునర్‌నిరాక్మణంచేసారు. పూరిక్తకాలపు సభ్యులుగా 39 మంది, 32 మంది శాశ్వత ఆహ్వానితులు, 13 మందిప్రత్యేక ఆహ్వానితులను నియమించారు. వీరిలో 15 మంది మహిళలు, మరికొందరు కొత్తముఖాలుకూడా ఉన్నాయి. సచిన్‌పైలెట్, గౌరవ్‌గగోయ్ వంటి యువ సభ్యులను ఈకమిటీలో నియమించారు.

# 16 మందితో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ: ఉత్తమ్‌కు చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్4:** త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ కాంగ్రెస్ పార్టీ మరో కీలక కమిటీని ప్రకటించింది. ఇటీవల 39 మందితో సిడబ్ల్యూసీని ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మొత్తం 16 మంది ఉండగా, తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చోటు కల్పించారు. ఈ కమిటీని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సోమవారం రాత్రి ఓ ప్రకటనలో వెల్లడించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సారథ్యంలో ఏర్పాటైనే ఈ కీలక కమిటీలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, అంబికా సోని, అధిర్ రంజన్ చౌధురి, సల్మాన్ ఖుర్షిద్, మధుసూదన్ మిస్త్రీ, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టిఎస్ సింగ్ దేవ్, కేజే జార్జ్, ప్రీతమ్‌సింగ్, మహమ్మద్ జావేద్, అమీ యజానిక్, పిఎల్ పునియా, ఓంకార్ మార్కమ్, కేసీ వేణుగోపాల్ సభ్యులుగా ఉన్నారు.

## వారం - వర్జ్యం

5-9-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుబ్బ
షష్ఠి రా.08-14; భరణి మ.02-22
వర్జ్యం రా.02-19 ల 03-54
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

**వృషభం:** శారీరక శ్రమ అధికం. ఉద్యోగంలో ఒడుదుడుకులు వుంటాయి.

**మిథునం:** వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. భాగస్వామ్య వ్యాపారులకు లాభం.

**కన్య:** రుణాలు తీర్చడంలో సమస్యలు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**తుల:** ధన లాభం. ఉద్యోగులకు బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ఉద్యోగంలో పని వత్తిడి.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగం లభిస్తుంది.

**కుంభం:** శత్రుబాధలు సమసిపోతాయి. తొందరపడి నిర్ణయాలు తీసుకోకండి.

**మీనం:** వ్యాపారులకు లాభం. కుటుంబంలో ప్రశాంతత ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 378900
2nd Prize Rs.7000/- 70263
3rd Prize Rs.3500/-
00051 14532 22823 23249 45185
45253 56293 65971 84302 88788
4th Prize Rs.200/-
0863 2942 3086 3774 4184 4822 5033
6219 8743 9107
5th Prize Rs.100/-
0959 1772 2289 2624 2645 4538 4599
5912 7572 9786
6th Prize Rs.50/-
0006 1653 3335 4858 5889 8001 9083
0217 1752 3360 4942 5963 8022 9176
0433 2065 3374 4949 6133 8117 9266
0448 2091 3725 4961 6167 8269 9337
0593 2107 3836 4966 6386 8423 9393
0594 2268 3969 5086 6454 8433 9524
0626 2293 4127 5284 6461 8477 9544
0659 2452 4151 5341 6756 8481 9747
0680 2461 4263 5380 6823 8651 9888
1054 2537 4412 5402 6961 8702 9923
1166 2625 4499 5462 7253 8786
1284 2709 4502 5486 7264 8915
1383 2884 4523 5618 7502 8921
1528 2887 4640 5706 7875 9032
1623 3137 4704 5747 7925 9061

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 442473
2nd Prize Rs.7000/- 64239
3rd Prize Rs.3500/-
01220 14112 22474 32717 48083
54553 79433 83236 83621 99176
4th Prize Rs.200/-
0706 1244 2340 2529 5123 5551 7461
9021 9498 9898
5th Prize Rs.100/-
2171 2488 2490 2692 3937 3993 4819
7251 8602 8672
6th Prize Rs.50/-
0085 1289 2537 3940 6055 7301 9106
0097 1382 2610 4154 6234 7331 9272
0206 1539 2905 4262 6374 7519 9335
0274 1545 2912 4367 6409 7526 9421
0280 1606 3072 4432 6541 7863 9430
0292 1693 3095 4726 6592 7929 9530
0337 1820 3149 4851 6713 7995 9538
0367 1972 3205 4968 6720 8023 9563
0771 2057 3238 5273 6724 8104 9770
0815 2204 3421 5313 6770 8182 9866
0990 2238 3427 5369 6845 8521
1100 2293 3451 5592 6884 8569
1136 2367 3581 5759 6967 8627
1143 2370 3826 5896 7139 8971
1234 2426 3931 5986 7235 9082

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 537510
2nd Prize Rs.7000/- 47551
3rd Prize Rs.3500/-
03130 04081 17609 28357 34347
45588 49551 64779 79911 85038
4th Prize Rs.200/-
0538 0767 1656 1690 2011 2707 5700
7344 7453 8103
5th Prize Rs.100/-
0487 0604 1391 5025 6962 7229 8140
8837 8946 9632
6th Prize Rs.50/-
0064 1507 2877 4094 6198 7312 9019
0098 1604 2917 5039 6288 7333 9145
0204 1612 3089 5111 6503 7613 9251
0281 1620 3167 5136 6566 7659 9378
0412 1642 3205 5539 6614 7829 9442
0528 1722 3222 5546 6724 7961 9537
0549 1900 3246 5698 6792 8023 9674
0580 2050 3261 5784 6862 8030 9728
0686 2194 3294 5867 6920 8032 9812
0719 2248 3662 5904 6927 8104 9883
0860 2269 3684 5906 6934 8134
1016 2294 3794 6018 6954 8139
1399 2596 3797 6095 6959 8186
1409 2750 3909 6144 7075 8285
1484 2863 3961 6163 7175 8572

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 875389
2nd Prize Rs.7000/- 67097
3rd Prize Rs.3500/-
20177 27613 57740 62712 66415
70334 71503 77246 90124 95016
4th Prize Rs.200/-
0102 1769 3787 4591 5362 5647 6056
7907 8337 9093
5th Prize Rs.100/-
0244 2134 5632 5695 5893 7261 7626
7741 8787 9626
6th Prize Rs.50/-
0026 0642 2147 3902 5549 7232 9036
0071 0652 2166 3967 5815 7601 9228
0151 0790 2189 4016 6021 7630 9247
0153 0855 2305 4041 6060 7769 9403
0168 0861 2307 4119 6184 7806 9446
0333 0928 2309 4252 6261 7823 9482
0414 0957 2624 4263 6608 7875 9604
0448 1222 2835 4300 6616 7967 9620
0507 1292 2879 4505 6686 8246 9638
0508 1485 2950 4702 6766 8411 9896
0549 1489 3059 5105 6778 8481
0576 1498 3162 5181 6809 8504
0588 1538 3338 5333 6873 8850
0600 1571 3854 5397 6929 8958
0612 1713 3896 5423 7096 9020

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 897235
2nd Prize Rs.7000/- 23245
3rd Prize Rs.3500/-
09747 10504 15367 28094 29561
68524 72884 82901 88682 98634
4th Prize Rs.200/-
0202 1936 2344 4517 4970 5969 7073
7111 7364 7581
5th Prize Rs.100/-
0595 1012 2830 3191 3250 4408 4660
4744 8698 9459
6th Prize Rs.50/-
0284 1763 3813 5251 6720 7594 9007
0299 1773 4003 5273 6767 7747 9043
0366 1789 4080 5357 6955 7988 9241
0528 1956 4180 5581 6968 8112 9500
0678 2405 4240 5599 7151 8142 9644
0742 2456 4257 5603 7196 8193 9645
0746 2646 4312 5656 7212 8202 9726
0755 2661 4496 5798 7293 8391 9788
1113 3324 4526 5843 7297 8455 9793
1160 3441 4648 5860 7336 8472 9983
1329 3647 4865 6175 7346 8492
1442 3659 4918 6401 7368 8579
1506 3694 4966 6413 7405 8599
1722 3717 5221 6454 7423 8864
1728 3740 5225 6661 7477 8959

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 241548
2nd Prize Rs.7000/- 46892
3rd Prize Rs.3500/-
10374 31716 36072 46632 59434
62366 63863 66150 84574 93195
4th Prize Rs.200/-
1618 2251 2958 3756 5093 6266 6622
7005 7390 7919
5th Prize Rs.100/-
3027 3319 3712 4473 5372 5535 8466
9033 9176 9632
6th Prize Rs.50/-
0096 2143 3701 4792 6215 7096 8632
0104 2246 3725 4901 6291 7176 8738
0395 2342 3796 4930 6333 7183 8769
0536 2379 3884 5133 6369 7329 9474
0891 2790 3955 5137 6370 7389 9568
0958 2797 3990 5141 6398 7401 9727
1223 2851 4118 5463 6551 7612 9739
1265 2887 4125 5560 6595 7715 9783
1362 2996 4336 5652 6755 7759 9869
1680 3086 4423 5682 6776 8035 9891
1902 3375 4508 5743 6790 8206
1959 3418 4518 5748 6835 8258
1975 3456 4733 5911 6850 8358
2062 3589 4749 6113 6988 8458
2069 3606 4757 6184 7033 8555

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 522105
2nd Prize Rs.7000/- 52472
3rd Prize Rs.3500/-
00386 06201 34940 45531 57039
58002 58865 90006 90286 98912
4th Prize Rs.200/-
0855 1406 1990 3128 3268 4858 6247
7427 9692 9851
5th Prize Rs.100/-
0566 0595 1486 2882 4056 7293 8050
9104 9265 9271
6th Prize Rs.50/-
0212 1978 2651 4434 5670 6528 8667
0634 2001 2690 4452 5694 6930 8680
0673 2071 2723 4510 5784 7438 8772
0678 2106 2926 4683 5904 7457 8862
0920 2123 3098 4794 5952 7532 8904
0944 2179 3292 4895 6015 7573 8996
1176 2199 3411 4905 6026 7676 9044
1290 2283 3747 4968 6126 7700 9295
1305 2309 3888 4970 6135 7915 9616
1394 2425 4230 5096 6136 7936 9963
1465 2444 4285 5161 6145 7941
1521 2488 4298 5227 6273 8049
1799 2501 4346 5382 6286 8501
1819 2527 4349 5580 6365 8625
1888 2613 4402 5616 6387 8666

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 417618
2nd Prize Rs.7000/- 55400
3rd Prize Rs.3500/-
06317 07618 25536 32108 34866
43725 44250 52770 86636 90958
4th Prize Rs.200/-
0050 0325 3021 5246 5582 6323 6549
6552 7619 9623
5th Prize Rs.100/-
2763 2960 3121 3417 5427 5455 5550
8337 8916 9288
6th Prize Rs.50/-
0040 1075 2490 3655 5689 6616 8606
0064 1363 2593 3738 5751 6744 8727
0313 1364 2603 4140 5775 7016 8811
0360 1368 2762 4234 5842 7021 8927
0361 1434 2764 4431 5955 7062 9448
0672 1435 2897 4506 5967 7071 9618
0693 1554 2921 4604 6044 7262 9749
0696 1618 3017 4664 6070 7322 9752
0709 1675 3143 4828 6105 7395 9915
0715 1783 3221 4978 6120 7479 9972
0874 1894 3264 5120 6345 7516
0942 2229 3342 5302 6386 7595
0963 2288 3444 5511 6409 7614
1028 2367 3543 5638 6447 7873
1036 2423 3545 5647 6451 7900

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 839102
2nd Prize Rs.7000/- 22225
3rd Prize Rs.3500/-
36267 46477 47127 54391 60700
65959 77972 87384 92433 95328
4th Prize Rs.200/-
0884 1140 1919 5269 5806 6324 6376
7360 9033 9498
5th Prize Rs.100/-
0139 3110 5555 5684 6618 6925 9243
9489 9505 9677
6th Prize Rs.50/-
0067 1689 2987 4153 5871 7388 8805
0193 1705 3159 4216 5899 7570 8923
0213 1830 3192 4413 6063 7573 9088
0342 1954 3214 4464 6312 7649 9122
0483 2127 3234 4859 6335 7969 9373
0596 2139 3292 5038 6536 8018 9432
0607 2336 3306 5228 6617 8023 9448
0623 2356 3349 5332 6712 8400 9569
0823 2384 3365 5347 6740 8448 9640
0876 2541 3380 5476 6821 8551 9674
0981 2664 3442 5529 6868 8584
1057 2687 3683 5581 6934 8662
1620 2690 3848 5699 7107 8703
1641 2800 3924 5715 7185 8759
1687 2916 4056 5796 7296 8780

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 962444
2nd Prize Rs.7000/- 56711
3rd Prize Rs.3500/-
03686 14326 31878 37615 38235
41050 51559 67672 75272 98862
4th Prize Rs.200/-
1232 2969 3533 3980 5939 6329 6458
6836 7519 9148
5th Prize Rs.100/-
0321 1039 2225 3809 5983 6093 8106
8634 9370 9830
6th Prize Rs.50/-
0144 1616 2901 4749 6265 7425 9194
0382 1632 3024 4802 6405 7821 9302
0521 1727 3026 4832 6430 7847 9321
0627 1751 3053 4839 6923 7936 9418
0718 1824 3120 4969 6948 7987 9460
0864 1900 3370 5087 6987 8051 9650
0985 1950 3612 5106 7029 8179 9724
1135 2020 3742 5232 7087 8585 9768
1188 2129 3835 5332 7116 8657 9847
1334 2303 3971 5635 7163 8725 9921
1350 2415 4037 5778 7190 8762
1471 2535 4103 5901 7259 8941
1514 2757 4247 6107 7264 9044
1551 2813 4415 6169 7297 9054
1585 2861 4643 6207 7419 9161

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/09/23

DAY - SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 742531
2nd Prize Rs.7000/- 64855
3rd Prize Rs.3500/-
18418 29724 31206 42141 53237
64332 75317 75622 86549 97816
4th Prize Rs.200/-
0421 1416 2055 3859 3923 5104 5435
5651 8170 9387
5th Prize Rs.100/-
0116 0373 3293 4449 4467 5097 5921
5931 8424 9314
6th Prize Rs.50/-
0094 1386 3302 4347 6001 7544 8788
0157 1921 3328 4385 6172 7603 8900
0287 1928 3377 4411 6561 7649 9327
0336 2031 3449 4574 6564 7779 9346
0441 2212 3490 4773 6611 7792 9433
0609 2261 3583 4951 6665 7837 9556
0705 2446 3871 5046 6724 7966 9557
0751 2478 3976 5146 6795 8060 9696
0777 2577 4006 5173 7080 8195 9818
0836 2588 4150 5216 7087 8267 9953
0928 2677 4182 5340 7262 8384
1198 2859 4199 5376 7350 8464
1205 2911 4208 5513 7362 8524
1216 2947 4251 5558 7408 8531
1317 3007 4340 5961 7510 8608

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 952435
2nd Prize Rs.7000/- 39132
3rd Prize Rs.3500/-
17320 28411 39659 41575 52622
63812 74758 85307 85503 96866
4th Prize Rs.200/-
1987 2456 2465 2723 3925 5517 8954
9040 9234 9982
5th Prize Rs.100/-
0281 6143 6342 7808 8352 8362 8517
9217 9460 9648
6th Prize Rs.50/-
0027 1102 3023 4191 6339 7908 9024
0072 1143 3055 4300 6411 7968 9053
0074 1256 3131 4313 6478 7992 9319
0111 1332 3191 4340 6697 8032 9368
0177 1435 3204 4408 6737 8157 9370
0229 1541 3320 4868 6869 8221 9463
0436 1647 3338 4953 6936 8365 9498
0468 1649 3394 4971 7126 8405 9736
0626 2115 3537 5145 7144 8435 9966
0670 2175 3578 5291 7199 8506 9977
0681 2266 3673 5342 7201 8653
0702 2610 3967 5383 7428 8723
0847 2729 4032 5726 7650 8829
0889 2744 4068 6009 7822 8915
1097 2922 4146 6034 7859 8923

# విద్యావాక్కు లక్ష్యసాధనకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

## టీచర్స్‌డే సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్



**విజయవాడ, సెప్టెంబర్4, ప్రభాతవార్త ప్రతినిధి :** విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ విద్యావాక్కును అందించాలన్న లక్ష్యసాధనలో ఉపాధ్యాయులే మార్గదర్శకులుగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. భావపౌరులకు విద్య, విజ్ఞానాన్ని అందించి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని సీఎం జగన్ తెలిపారు. నైతిక విలువలే పునాదులుగా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అన్నారు. అద్భుత శిల్పాలను చెక్కే శిల్పులు మన ఉపాధ్యాయులన్నారు. సామాజికంగా అనేక మార్పులకు వారు నాంది ప్రస్తావన చేస్తారని సీఎం జగన్ అన్నారు.ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు వివేకాన్ని కూడా పెంచుతారన్నారు.విద్యార్థులందరికి భవిష్యత్తులో సుస్థిర జీవితం కోసం బాటలను ఉపాధ్యాయులు వేస్తారన్నారు.మన విద్యారంగాన్ని గమనించినప్పుడు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా మనకు మనం విద్యారంగంలోను,దేశాన్ని,రాష్ట్రాన్ని అభ్యుదమ పథంలోకి నడిపించే మౌలిక మార్పులు తీసుకుని రాలేక పోయామన్నారు.ప్రపంచంతో పోటీపడలేని పరిస్థితి ఉందన్నారు.విద్యార్థులు తమపై బలవంతంగా రుద్దిన చదు వును మరో గత్యంతరం లేక చదువుకుంటున్న దుస్థితి ఉందన్నారు.ఈ పరిస్థితులను తమ ప్రభుత్వం పూర్తిగా మార్చేసిందన్నారు.ప్రతి పేదకుటుంబానికి చెందిన విద్యార్థి అత్యాధునీకం విద్యావిధానంలో చదువుకునే అవకాశం తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు మంచి చేసే దిశలో విద్యారంగాన్ని తీర్చిదిద్దుతూ అడుగులు వేస్తున్నామన్నారు. ప్రభుత్వబడికి ఆ గుర్తింపు, వైభవం రావాలన్న తపనతో మార్పులు చేస్తున్నామన్నారు. విద్యార్థుల హాజరుశాతం, అక్షరాశ్యత పెంచడం, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్పోరేట్ స్కూల్ కంటే ప్రభుత్వ బడి బాగుండాలని మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు. ఉపాధ్యాయులపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత గౌరవం,శ్రద్ధ, బాధ్యత ఉన్నాయన్నారు.వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ విధానాలను ఓర్వలేని విపక్షాలు,వారి అనుకూల మాధ్యమాలు ఉపాధ్యాయులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.ఉపాధ్యాయులు అడక్క పోయినా వారి పదవి విరమణ వయస్సును 62 ఏళ్ళకు పెంచామన్నారు.మధ్యాహ్నం భోజనం(గోరుముద్ద) నాణ్యమైనది ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తోందన్నారు.ఉపాధ్యాయులకు శిఖరం వంటి మహానీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు.ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.తనకు విద్యనేర్పిన గురువులకు జీవితకాలం రుణపడి ఉంటానన్నారు. ఉపాధ్యా యులతో పాఠ్యాంశాల వారిగా పిల్లలకు బోధన అందించబోతునా ్నమన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తిశాస్త్రీయంగా ఉండేలా రూపొందిస్తామన్నారు. పూర్వప్రాథమక,ప్రాథమిక పాఠశాలల స్థాయి నుంచే విద్యార్థుల్లో పరిపూర్ణ అక్షర జ్ఞానాన్ని పెంపొందించాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. క్షేత్రస్థాయి నుంచే విద్యాపునాదులు పటిష్టంగా ఉంటేనే పరిపూర్ణ విద్యార్థిని తీర్చిదిద్దుతామన్నారు.ఫౌండేషన్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.మనో వికాసానికి చిన్నప్పటినుంచి విద్యార్థులకు సమగ్ర విద్యావిధానాన్ని అమలు చేసినప్పుడే సాధ్యమగుతుందని తెలిపారు.ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విదా ్యస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అందిస్తుందని స్పష్టం చేసారు.మొత్తం విద్యావ్యవస్థలో అత్యంత కీలకమైన భాగస్వామ్యం ఉపాధ్యాయునిదన్నారు. గురువులేనిదే ఏ జీవన జ్యోతి వెలుగదన్నారు.విజ్ఞానం వికసించాలంటే ఉపాధ్యాయుని అవసరం ఎంతో ఉందన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాదశ నుంచే విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంతో నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు.విద్యా విధానంలో వినూత్నమైన మార్పులు తెచ్చిందన్నారు.ఇవేమీ కూడా తమ ఉపాధ్యాయులకు ఇబ్బంది కలిగించేవి కావని తెలిపారు.గత మూడేళ్ళ తమ పరిపాలనా కాలంలో ప్రభుత్వం విద్యారంగ పురోగతిపై అత్యధికంగా సమీక్షలు నిర్వహించిందన్నారు.ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే ఏ నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోలేదన్నారు.ఉపాధ్యాయుల చేతిలో శిల్పులుగా మారే పిల్లల భవిష్యత్తును మరింత మెరుగ్గా ఉంచేందుకు విధానంలో తీసుకుని వస్తున్న మార్పులు, అట్టడుగున ఉన్న పేద సామాజిక వర్గాల చరిత్రను పూర్తిగా మారే ్చవనారు.పేద విద్యార్థులకు మరింత అర్థవంతమైన భవి ష్యత్తు తరాలకు అవసరమైన చదువుల కోసం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. మంచి చదువులకు పేదరికం అడ్డు కాకూడదన్నారు.విద్య అందరికి అందుబాటులో ఉండాలని చేస్తున్న మార్పులివన్నారు.గత ప్రభుత్వం బడులను,ఉపాధ్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు.ఆ ప్రభుత్వం చేసిన మార్పులు ఉపాధ్యాయులకు.పేద విద్యార్థులకు ఇబ్బందిగా పరిణమించాయన్నారు.వాటిని తాము నిలిపివేసామన్నారు.ఒక పరిపూర్ణమైన వ్యవస్థీకృత సమాజ నిర్మాణానికి బాటలు వేసేది ఉపాధ్యాయులన్నారు.వారి సంక్షేమానికి,హక్కులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. చదువే తరగని ఆస్తి,గురువే రూపశిల్పి,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాగురువును దైవంగా పూజించే సంప్రదాయం భారతదేశానిది. విద్య, వివేకం, విలువలు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు వందనం అని సీఎం జగన్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులకు గవర్నర్ శుభాకాంక్షలు



**విజయవాడ, సెప్టెంబర్4, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉపాధ్యాయులతోనే ప్రగతిశీల సమాజం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు గవ ర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులకు సమాజం యొక్క వాస్తుశిల్పులని, భారతావని నిర్మాణంలో వారి భూమిక ఎంచదగినదని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ రాధాకృష్ణన్ ఆదర్శవంతమైన విద్యావేత్త, పండితుని గానే కాక తత్వవేత్తగా, రచయితగా భారతదేశానికి సేవలు అందించారన్నారు. సర్వేపల్లి తన జీవితంలో ఉన్నత నైతిక విలువలకు కట్టుబడిన మహనీయుడని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ కొనియాడారు.

# రాజ్యాంగాన్ని అవమాన పరిచేలా ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు

## బిజెపి ఎపి విభాగం అధ్యక్షురాలు పురందేశ్వరి



**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగాన్ని అవమాన పరిచే రీతిలో వ్యాఖ్యానించే వారిపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవాలి ్సందేనని భారతీయ జనతా పార్టీ ఏపీ విభాగం అధ్యక్షరాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు.ఆ మేరకు ఒక వీడియో ప్రకటనను ఆమె ట్రెండింగ్‌లోకి తీసుకుని వచ్చారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రమాణం చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఆక్షేపించారు.ఇవి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు.హిందు ధర ్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమన్నారు.ఉదయనిధి స్టాలిన్ మాటలు హిందు సమాజాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు.సనాతన ధర్మాన్ని విచ్ఛి న్నం చేయడమే లక్ష్యంగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కుట్ర చేస్తున్నా యనడానికి డిఎంకె మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు నిదర్శన మన్నారు. తమిళనాడులోని హిందు మతపరమైన,ధర్మాదాయ సంస్థలకు బాధ్యత వహించే శేఖరరబాబు ఎటువంటి అభ్యంతర చెప్పకుండా మౌనంగా ఉండడాన్ని దేనికి సంకేతమనుకోవాలన్నారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ,మలేరియా,కరోనా లాంటి రోగాలను నిర్మూలించినట్లే నిర్మూలన చేయాలని ఉదయనిధి స్టాలిన్ అన్నందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.



# కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నా

## మాజీ ఎంపి లగడపాటి

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** చాలారోజుల తరువాత కుటుంబంతో కలసి దేవదేవుడు వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం జరిగిందని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ తెలిపారు. తన మనవడికి తలనీలాలు సమర్పించేందుకు స్వామివారి చెంతకు వచ్చామన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పన బావుందన్నారు. సోమవారం ఉదయం లగడపాటి రాజగోపాల్ కుటుంబం ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు.టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# కలంకారిని రాష్ట్ర కళగా ప్రకటించేందుకు కృషి

## మూడురోజుల సదస్సులో టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలంకారిని రాష్ట్రకళగా ప్రకటించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఒప్పిస్తానని టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి చెప్పారు. తిరుపతిలోని టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శిల్పకళాశాలలో కళంకారి రెండేళ్ల సర్టిఫికేట్ కోర్సును నాలుగేళ్ల డిప్లోమా కోర్సుగా మార్చేందుకు బోర్డులో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. 30వేల సంవత్సరాల క్రితమే శిల్పకళ ప్రారంభమైందని ప్రపంచంలోని ప్రతి దేశ చరిత్రకు శిల్పకళ ఆధారభూతమని వివరించారు. తిరుపతి అలిపిరి వద్ద ఉన్న ఎస్వీ సంప్రదాయ శిల్పశిక్షణ సంస్థలో "సంప్రదాయ ఆలయ శిల్పకళలు -అనుబంధ అంశాలపై" మూడురోజుల సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులతో అర అడుగు,ఒక అడుగు మేర శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రతిమలు తయారు చేయించాలని గతంలో భావించానని చెప్పారు. స్వామివారు తనకు మళ్లీ అవకాశం ఇచ్చారని తెలిపారు. ఇలాంటి విగ్రహాలు ప్రతి ఇంట్లో ఉంచుకోవడం ద్వారా స్వామివారు తమతోనే ఉన్నారన్న భావన భక్తులకు కలుగుతుందని ,విద్యార్థులు సదస్సును సద్వియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మరింత పెంచుకోవాలని సూచించారు. టిటిడి జెఇఒ సదా భార్గవి మాట్లాడుతూ కోర్సు పూర్తిచేసుకున్న విద్యార్థులకు లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని కరుణాకర్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ప్రకటించారని గుర్తుచేశారు. అదేబాటలోనే ప్రస్తుతం పయనిస్తూ కళాశాలను ప్రగతిపథంలో నడిపిస్తున్నామని చెప్పారు. కళాశాల ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 815మంది విద్యార్థులను శిల్పులుగా తయారుచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణ ఏర్పాటుచేసిన శిల్పకళాప్రదర్శనను ప్రారంభించారు. ఆలయ నిర్మాణకళ, శిలావిగ్రహాలు, సిమెంటువిగ్రహాలు, కొయ్యవిగ్రహాలు, లోహవిగ్రహాలు, సంప్రదాయ చిత్రకళ, సంప్రదయా కళంకారి,హస్తకళా ప్రదర్శనలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు సిద్దవటం యానాదయ్య, టిటిడి డిఇఒ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, స్తపతి సంతానకృష్ణన్, శ్వేత సంచాలకురాలు ప్రశాంతి, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి,పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో

## 5నుంచి 11వ తేదీ వరకు పలు రైళ్లు రద్దు

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైళ్ళు రద్దయ్యాయి,ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు ఆయా రూట్లుల్లో రైళ్ళు రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు ప్రకటించారు.ట్రాక్‌ల మరమ్మత్తులు,నిర్వాహణ పనుల నిమిత్తం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఆయా రూట్లులో సెప్టెంబరు 5నుంచి 10వతేదీవరకు రైళ్ళు రద్దు చేసారు. గుంటూరు-విశాఖ(17239) సింహాద్రి ఎక్స్‌ప్రెస్,విశాఖ- మచిలీపట్టణం(17220) రైలుసెప్టెంబరు 5నుంచి 10వ తేదీ వరకు రద్దుచేసారు.విశాఖపట్టణం- గుంటూరు (17240) రైలును 6 నుంచి 11వరకు, విశాఖపట్టణం-విజయవాడ(22701), విజయవాడ-విశాఖ(22702) ఉదయ్‌ఎక్స్‌ప్రెస్‌ను 5,6,8,9 తేదీల్లో రద్దు చేసారు. గుంటూరు-రాయగడ ఎక్స్‌ప్రెస్(17243),మచిలీపట్టణం- విశాఖ(17219). విశాఖపట్టణం-లింగంపల్లి(12805)జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 9వరకు, లింగంపల్లి-విశాఖ(12806) జన్మభూమి ఎక్స్‌ప్రెస్,రాయగడ-గుంటూరు(17244), విజయవాడ-విశాఖ(12718),విశాఖ- విజయవాడ(12717)రత్నాచల్‌లను 10 వరకు రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు ప్రకటించారు తిరుపతి- విశాఖపట్టణం(22708) డబుల్ డెక్కర్‌ఎక్స్‌ప్రెస్ 6,8 తేదీల్లో సామర్లకోట వరకే నడుస్తుందని తెలిపారు.విశాఖలో బయలేర్దాల్సిన విశాఖపట్టణం-తిరుపతి(22707) రైలు 7,9 తేదీల్లో సామర్లకోట స్టేషన్ నుంచి బయలుదేరుతుందన్నారు.



# చంద్రబాబు,లోకేష్‌పై సిబిఐ విచారణ చేయాలి

## రజినీకాంత్‌ను విమర్శించలేదు:మంత్రి రోజా

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పేరుతో భూముల కుంభకోణంలో బినామీలు, దొంగపేర్లు సృష్టించి 118కోట్ల రూపాయలు లెక్కలు లేకుండా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేశ్ కూడ బెట్టిన ఆదాయంలో కేంద్ర ఐటిశాఖ ఇచ్చిన నోటీసులపై సిబిఐతో విచారణ చేయాలని రాష్ట్ర పర్యాటకశాఖమంత్రి ఆర్‌కె రోజా డిమాండ్ చేశారు. 14ఏళ్ళుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి చేసిందేమీలేదని దుయ్యబట్టారు. అలాంటి వ్యక్తి గురించి మాట్లాడితే రజినీకాంత్ ఇమేజ్ తగ్గుతుందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబుకు ఓటరు, ఆధార్ కార్డు, ఇల్లులేవని,హైదరాబాద్‌నుండి వచ్చి వైసిపి నేతలపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పాదయాత్రలో ప్రతి ఎమ్మెల్యేపై లోకేష్ అసత్యఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవాచేశారు. చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీ తీసుకుని పవన్‌కల్యాణ్ ఊగిపోతున్నారని అన్నారు. చంద్రబాబును గెలిపించండని, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకొస్తారని రజినీ చెప్పడాన్ని మాత్రమే నేను ఖండించానని రోజా తెలిపారు. సోమవారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన మంత్రి రోజా ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయుడ్ని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. టిటిడిఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అల్లర్లకేసులో చల్లా రామచంద్రారెడ్డి లొంగుబాటు

**పుంగనూరు,సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** గతనెల 4న పుంగనూరులో ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా జరిగిన అల్లర్ల కేసులలో పోలీసులు ఏవన్‌గా నమోదుచేసిన తెలుగుదేశంపార్టీ పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్ చల్లారామచంద్రారెడ్డి సోమవారం స్థానిక సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. వివరాలిలా ఉన్నాయి. గతనెల 4న పుంగనూరు బైపాస్‌మీదుగా చంద్రబాబునాయుడు పలమనేరు ప్రాంతాలు చేరుకోవాల్సి ఉంది. ఈక్రమంలో ఆయన పుంగనూరు పరిసరాల్లోకి రాగానే పోలీసులపై రాళ్ళదాడులు ప్రారంభమయ్యాయి. దాడులలో 47 మంది పోలీసులు గాయపడగా,రెండు పోలీసు వాహనాలు దగ్ధం చేశారు. ఒకపోలీసు ఒక కన్ను కోల్పోయారు. ఈవిషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసుశాఖ వీడియోల ద్వారా దాడులకు పాల్పడని వారిని గుర్తించింది. ఇప్పటి వరకు 74 మందిని అరెస్టుచేశారు. అయితే, ఈఅల్లర్లకు ప్రధాన సూత్రధారిగా పోలీసులు చెబుతున్న పార్టీ కన్వీనర్ చల్లారామచంద్రారెడ్డి నెలరోజులుగా అదృశ్యంలో ఉన్నారు. ఈక్రమంలో ఆయనతోపాటూ మరికొందరు నిందితులు కూడా లొంగిపోయారు. ఈసందర్భంగా పుంగనూరు పోలీసుస్టేషన్ వద్ద ఉదయం నుంచి ఉద్రిక్తత నెలకొంది. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు చల్లారామచంద్రారెడ్డి పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి వద్ద లొంగిపోతున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి వెంట రాష్ట్ర మాజీ మంత్రి,టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి,మాజీ మంత్రులు పల్లెరఘునాధరెడ్డి,తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,మాజీ ఎమ్మెల్యే దొరబాబు,పార్టీనాయకులు శ్రీనివాసులురెడ్డి, నర్సింహయాదవ్, మునికృష్ణలు మద్దతుగా వచ్చారు. డిఎస్పీసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిందితులను కట్టుదిట్టమైన జాగ్రత్తలు,భద్రతల మధ్యన కడప సెంట్రల్‌జైలుకు తరలిస్తున్నట్లు తెలిపారు.కాగా అల్లర్లకు ముందే పక్కాగా వ్యూహం వేశారని, ఈసంఘటనలకు సంబంధించి ప్రధాన సూత్రధారిగా చెబుతున్న చల్లా రామచంద్రారెడ్డిపై జిల్లా పోలీసులు ఏడు కేసులలో ఆయనను ఏ1గా పేర్కొన్నారు. అన్నికేసులకు సంబంధించి చల్లా రామచంద్రారెడ్డి హైకోర్టును ఆశ్రయించగా,నాలుగుకేసులకు బెయిల్ లభించింది. మూడింటిని కోర్టు తిరస్కరించింది.దీంతో చల్లా రామచంద్రారెడ్డి సోమవారం మధ్యాహ్నం మూడుకేసులకు సంబంధించి ఏ1గా ఉన్నందున పోలీసులకు లొంగిపోయారు.



పుంగనూరు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోవడానికి వచ్చిన తెలుగుదేశం నియోజకవర్గ కన్వీనర్ చల్లా రామచంద్రారెడ్డితో దేశం నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,తదితరులు

# 'కరుణ'అధ్యక్షతన నేడు టిటిడి బోర్డు తొలి సమావేశం

## సామాన్యభక్తుల సౌకర్యాలపై చర్చ

## బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం 53వ ధర్మకర్తల మండలి తొలి సమావేశం మంగళవారం ఉదయం అన్నమయ్యభవనంలో జరుగుతోంది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నాయకత్వంలో ఆయన అధ్యక్షతన జరిగే తొలిసమావేశంలోనే సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు, సులభదర్శనం, సదుపాయాలు తదితర అంశాలపై చర్చించనున్నారు. టిటిడి ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ళస్థలాలకు సంబంధించి పట్టాల పంపిణీ,ల్యాండ్ మార్కు, నిర్మాణం వంటి పనులు చేపట్టేందుకు ఈ బోర్డులో చర్చించనున్నారు. నూతన బోర్డుఆధ్వర్యంలో జరగనున్న రెండుబ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లు, భక్తులకు సదుపాయాలపై సమీక్షించి తగిన నిర్ణయాలు తీసుకోనున్నారు. గతంలో టిటిడి కల్యాణమండపాలు కేటాయింపుపై కూడా నిర్ణయాలను సమీక్షించే అవకాశం ఉందని తెలుస్తోంది.సనాతన హిందూ ధర్మప్రచారానికి మరింత పెద్దపీట వేయ డంతోబాటు కల్యాణమస్తు కార్యక్రమంపై కూడా చర్చించే సూచనలున్నాయి. 29మంది సభ్యులున్న బోర్డు లొలిసారిగా మంగళవారం కొలువుదీరి సమావేశం కానుంది.



పుంగనూరులో మీడియాతో మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

# జగనన్నరాజ్యం కాదు..అరాచకరాజ్యం: సోమిరెడ్డి

**పుంగనూరు,సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** జగన్‌ప్రభుత్వంలో అరాచకం రాజ్యమేలుతొందని, ఆంధ్రప్రదేశ్ అరాచకప్రదేశ్‌గా మారిపోయిందరి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం పుంగనూరు పోలీస్‌స్టేషన్‌లో ఆగస్టు 4 అల్లర్ల కేసుకు సంబంధించి చల్లా రామచంద్రారెడ్డి పోలీసుస్టేషన్‌లో లొంగిపోయిన అనంతరం, సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం అగమ్యగోచరమైపోయిందని,వైకాపా నాయకుల అరాచకాలకు అడ్డులేకుండా పోతోందని,దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా అల్లర్లఘటనలో ఇంతవరకు పోలీసులు ఒక్క వైకాపాకు చెందిన వారిని కూడా అరెస్టుచేయలేదన్నారు. తమ పరిపాలనా కాలంలో 2014 నుంచి 2019వరకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎటువంటి కేసులలో ఇరికికించలేదని,పైపెచ్చు కుప్పంలో కాంట్రాక్టు పనులు చేసి పెద్దిరెడ్డి బిల్లులు తీసుకున్నారన్నారు. తమ పార్టీ నిర్మాణాత్మకమైన పద్ధతిలో పనిచేస్తుందన్నారు. వైకాపాలా కాంట్రాక్టులు,పర్సంటేజిలు,దౌర్జన్యాలకు ఏనాడూ తావివ్వలేదన్నారు. రాష్ట్రంలో పద్దతి ప్రకారం ప్రభుత్వ దోపిడీ సాగుతోందనా ్నరు. లిక్కర్,ఇసుక, మైనింగ్ రంగాలలో జరుగుతున్న వేల కోట్ల దోపిడీ చరిత్రరికార్డు సృష్టిస్తోందన్నారు. ఇన్నివేల కోట్ల దోపిడీ ఒకరాష్ట్రంలో జరుగుతుంటే,కేంద్రానికి కనబడడం లేదన్నారు. చల్లాబాబుకు మద్దతుగా మాజీ మంత్రి పల్లె రఘనాథరెడ్డి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,తుడా మాజీ ఛైర్మన్ నర్సింహయాదవ్,రాజంపేట పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,రాయచోటి ఇన్‌చార్జి రమేష్‌కుమార్,నగరి ఇన్‌చార్జి భానుప్రకాష్, పంటగాని నర్సింహప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో జగనన్న విద్యుత్ కోతల పథకం అమలు

## ఇక పరిశ్రమలకు కూడా కష్టకాలం

## ట్విట్టర్ వేదికగా గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** విద్యుత్ సరఫరాలో భారీ కోతలు విధిస్తూ పరిశ్రమలకు వినియోగ గడవు నిర్ణయించడంతో పాటు వారానికోరోజు పవర్ హాలిడే ప్రకటించి పరిశ్రమల నడ్డి విరుస్తున్నారు. ఏపీలో పరిశ్రమలపై నాలుగున్నారేళ్లగా పిడుగులు పడుతూనే ఉన్నాయి. పరిశ్రమలు అంటే వైకాపా ప్రభుత్వానికి డబ్బులు కట్టే సంస్థలుగానే చూస్తున్నారు కానీ అవి కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని వాటిని కాపాడుకుందామనే ఆలోచన ఎప్పుడూ చేయలేదు. కరెంట్ చార్జీలను ఇష్టం వచ్చినట్లుగా పెంచడంతో ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు దాదాపుగా మూతపడ్డాయి. ఇప్పుడు ఇతర పరిశ్రమలకూ కరెంట్ కోతలతో అదే పరిస్థితిని తీసుకొస్తున్నారు. కష్టకాలంలో సహజంగా పరిశ్రమలకు ఏప్రిల్ మే నెలల్లో పవర్ హాలిడే ప్రకటిస్తారు. కానీ సెప్టె ంబర్ తొలివారంలోనే ఈ విధానాన్ని అమలు చేయడం వైకాపా ప్రభుత్వ చేతకాని అసమర్ధ పాలనకు ఇది ఒక మచ్చుతునక ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే భవిష్యత్తులో ఇంకాఎలాంటి దారుణమైన పరిస్థితులు ఎదుర్కొవలసి వస్తోంది. జగన్మోహన్‌రెడ్డి .. మీరు అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై వేల కోట్ల భారం వేశారు. రైతులకు పంట చేతికి వచ్చే సమయానికి విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు కనీసం ఇస్తానన్న 9గంటల కరెంటు కూడా సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రాష్ట్ర విభజన తరువాత 22మిలియన్ యూనిట్లు లోటు ఉన్న రా ష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు తన అనుభవంతో సర్ప్లస్ చేసి ప్రతి ఇంటికి 24గంటలు, పరిశ్రమలకు 24/7 కరెంటు అందించిన ఘనత చంద్రబాబునాయుడు ది అని...రాష్ట్ర విభజన తరువాత 9529 మోగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం నుంచి 19,080 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది... మీరు అధికారంలోకి రాకముందు సర్ ప్లస్ లో ఉన్న రాష్ట్ర విద్యుత్ ఇప్పుడు ఎందుకు అస్తవ్యస్తంగా మారిందో ..2019 నుంచి విద్యుత్ రంగంలో చోటు చేసుకున్న పరిణామాలపై ఆర్థిక సంస్థల నుంచి రాష్ట్ర ఇంధన సంస్థలు తీసుకున్న రుణాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్మార్ట్ మీటర్ల కోసం చేసిన అప్పులు వివరాలను శ్వేతపత్రాన్ని విడుదల చేసి ప్రజలకు వివరించే ధైర్యం మీకు ఉందా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి..?ఈ అసమర్థపాలన వలన ఒక్క విద్యుత్ వ్యవస్థనే కాకుండా రాష్ట్రాన్ని అన్ని విభాగాల్లో భ్రష్టు పట్టించారు. మీరు తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

# భక్తులకు సేవచేసే అవకాశం అదృష్టం

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి చెంతకు వచ్చేభక్తులకు సేవలందించే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని ఇద్దరు బోర్డుసభ్యులు రామిరెడ్డి, అశ్వర్థనాయక్ తెలిపారు. సోమవారం ఉదయం వీరిద్దరూ చేత టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనాంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనంచేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, గోవిందరాజన్ పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పార్వతి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన ఉపాధ్యాయురాలు పార్వతికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు దక్కింది.మహిళా ఉపాధ్యాయురాలకు ప్రభుత్వాలు అందించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల్లో మొట్టమొదటి అవార్డు శ్రీకాళహస్తి టీచర్‌కు దక్కింది. ప్రస్తుతం మరో అవార్డును శ్రీకాళహస్తి ఉపాధ్యాయురాలికి దక్కింది. తన స్వయంకృషితో పార్వతి ఉపాధ్యాయురాలు వృత్తిలోకి ప్రవేశించింది. నెల్లూరుజిల్లాకు చెందిన పార్వతి శ్రీకాళహస్తికి చెందిన పసుపులేటి జనార్ధన్‌తో వివాహామాడారు. వివాహం తరువాత ఎంతో పట్టుదలతో చదివి ఉపాధ్యాయురాలిగా అవకాశం దక్కించుకున్నారు.1998 ఆగస్టు 14న ఆమె పెళ్ళకూరు మండలం పునబాక కండ్రిగ పాఠశాలలో ఎస్‌జిటిగా చేరారు.దీర్ఘకాలం పని చేసిన ఆమె మున్సిపల్ టీచర్‌గా బదిలి అయ్యారు.2011లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. శ్రీకాళహస్తిలోని మున్సిపల్ బాబూ అగ్రహారం ఉన్నత పాఠశాలలో పని చేస్తూ విద్యాప్రమాణాలను పెంపొం దించుకుంటూ విధి నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఆమె ఎంతో జవాబుదారి తనంతో పని చేస్తున్నారు. విద్యార్థులను ఆంగ్లంలో తీర్చిదిద్దుటకు ఆమె కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో శ్రీకాళహస్తికి చెందిన పార్వతికి అవకాశం దక్కింది, ఈ నెల 5న ఆమె అవార్డు అందుకోనున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన పార్వతిని పలువురు అభినందించారు.





# శ్రీవారి ఆశీస్సులందుకున్నాం

## సినీనటులు నిరోషా, కృతిశెట్టి

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం సినీనటులు నిరోష,కృతిశెట్టి దర్శించుకున్నారు. ఆలయంలోనికి చేరుకున్న వీరు ధ్వజస్తంభానికి మొక్కారు.సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు.టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

మనసులో మాలిన్యం ఉన్నప్పుడు మెదడు ఎంత బాగా పనిచేస్తున్నా ఏమి ప్రయోజనం?

-యూంగ్

# ప్రకృతి దోషంకాదు.. మనిషి ద్రోహమే!


జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడూ ఎడతెగకపారుయేరు..' ఉన్న చోటునే ఎంపిక చేసుకొని నివాసం ఉండమన్నారు సుమతీశతకకారుడు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా దేశ ప్రజలందరికీ సురక్షితమైన మంచినీరు నేటికీ అందించలేకపోతున్నారు. ఇక సాగునీటి సంగతి చెప్పాల్సిన పనిలేదు. వర్షాల కోసం రైతులు ఆకాశం వైపు చూస్తుంటే ఆ వర్షాలు కుంభవృష్టిలుగా మారి తమ ఆస్తిపాస్తులకు నష్టం కలిగించడమేకాక ప్రాణాలు కూడా తీస్తాయని మరొకపక్క నగరాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత నెలరోజులుగా వరుణదేవుడు ముఖం చాటేశాడు. దీంతో సాగుచేసిన పంటలకు చాలావరకు నష్టం జరిగింది. అయితే నిన్న, మొన్నటి నుంచి వర్షాలు ఆరంభం కావడంతో రైతుల్లో కొంత ఉత్సాహం వెల్లివిరుస్తున్నది. అదే సమయంలో నగరాల్లో ఉన్న ప్రజలు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కాలనీవాసులు తమ బతుకులు నీటిపాలవుతాయేమోనని భయాందోళనలో ఉన్నారు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల పరిస్థితే పరిశీలించినా కృష్ణా, గోదావరి లాంటి జీవనదులతోపాటు ఉపనదులు, చిన్నచితక నదులు దాదాపు నలభైకిపైగా ఉన్నాయి. ప్రాణప్రదమైన నీటిని కాపాడుకొని వాటిని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. వర్షాకాలంలో ముఖ్యంగా నగరాల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ముంపులకు గురిచేసి ప్రాణంమీదకు తెస్తున్నది. చిన్ననీటి వనరులు, వాగులు వంకలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడడంలోనూ నిర్వహణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఆనీరు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నది. గతంలో చిన్ననీటి వనరులకు మన పెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల చరిత్రను పరిశీలించినా కాకతీయులు కానీ, విజయనగరాధీశులు కృష్ణదేవరాయుల కాలం నుండి సాగునీటికి, ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రపీఠంవేశారు. వాననీటిని వృధాగా పోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమపద్ధతి ద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న చిన్న కుంటలు ఏర్పాటు చేయడం, అవి నిండితే మత్తడిల ద్వారా నీటిని మరో కుంటలోకి ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని ముందుగానే అంచనా వేసి చిన్న, పెద్ద చెరువులు నిర్మించారు. తెలంగాణ వరంగల్‌జిల్లాలోని రామప్ప, పాకాల, లక్నవరం, ఖమ్మంలోని పాలేరు, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లా, కంభం తదితర చెరువులను ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లు పడినా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయిస్తూ అందులోనూ ఆ చెరువు కింద భూములు ఉన్న రైతులను నిర్వహణలో భాగస్వాములను చేస్తూ ఆ నీటివనరులను కాపాడుకునేవారు. మొత్తంమీద నాటి ప్రభుత్వాలు సాగునీటికి అత్యంతప్రాధాన్యత ఇచ్చాయనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవ సాక్ష్యాలుగా మిగిలి ఉన్న చిన్ననీటి వనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్ర్యంవచ్చిన తర్వాత కొంత మేరకు ప్రాముఖ్యత ఇచ్చినా 1980తర్వాత తగ్గిపోయిందనే చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో రికార్డుల్లో ఉన్నట్లు చూపిస్తున్న అనేక వందలాది చెరువులు అదృశ్యమైపోయాయి. ముఖ్యంగా పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న చిన్ననీటి వనరులు ఆక్రమణకు గురైపోయాయి. ఈ చిన్ననీటి కుంటల వల్ల సాగయ్యే భూమి తక్కువే అయినా భూగర్భజలాలను రీచార్జ్‌చేసి ఊటచెరువులుగా ఎంతగానో ఉపయోగపడేవి. రానురాను ఇవి తగ్గిపోయి భూగర్భజలాలు కూడా అడుగంటిపోయాయి. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణమనేది నిర్వివాదం. కుంటలు, చెరువుల లోతట్టు ప్రాంతంలో నీరులేని కాలంలో సాగుచేసేందుకు అనుమతి ఇవ్వడంతో వీటి క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. వేసవి కాలంలో నిరుపయోగంగా ఉన్న చిన్ననీటివనరుల లోతట్టు భూములను నిరుపేదలకు సాగుకు అనుమతి ఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి, ఇటు ఉత్పత్తులు పెరుగుతాయని ఆలోచనా విధానానికి అనుకూలంగా శిఖం భూములకు ఎక్సాల్ పట్టాలిచ్చే అధికారవర్గాలు సమర్థించుకున్నా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనావాసాలు విస్తరించే కొద్దీ కుంటల స్థానంలో ప్లాట్ల నిర్మాణాలు ఆరంభమయ్యాయి. వర్షాకాలంలో ఇవన్నీ నిండిపోతున్నాయి. వాటికి నీరు వచ్చే కాలువలు కూడా ఆక్రమణలకు గురయ్యాయి. నగరాల్లో అయితే పెద్దపెద్ద భవనాలే వెలిసిపోయాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఏర్పడింది. చెరువులను, కుంటలను ఆక్రమించుకొని ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ప్రజలు కూడా అంతగా పట్టించుకోకపోవడంతో ఈ సంస్కృతి పెరిగిపోతున్నది. వర్షపునీరు వచ్చి తమకు ఇబ్బందులు కలిగినప్పుడు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారే తప్ప ఆక్రమణలు జరుగుతున్నప్పుడు కానీ, నిర్మాణాలు చేస్తున్నప్పుడు కానీ మౌనసాక్ష్యులుగా మిగిలిపోతున్నారు. ఈ ఆక్రమణల విషయంలో పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలి. కమిటీలు, ప్రకటనలు, హెచ్చరికలతో సరిపెట్ట కుండా ఆచరణలో చూపించాలి. తరతమ బేధం లేకుండా ఎంతటి పెద్దవారికి చెందిన ఆక్రమణలైనా నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. అలాగే చిన్ననీటి వనరుల పరిరక్షణలో ఆయా ఆయకట్టు పరిధిలోని రైతులను భాగస్వాములను చేయాలి.

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్ని మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు ఆర్నాల్డ్

సంపన్నమైన హృదయం లేనప్పుడు, ఎంత సంపద ఉన్నప్పటికీ అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### తూకాలలో మోసాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకంబాట్లు కిలో ఉండడం లేదు. ఎలక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసం చేయడంజరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడివారి మీద చర్యలు తీసుకోవడం లేదు. పండ్ల మార్కెట్‌లో కూడా మోసాలు జరుగుతున్నాయి. ఇకనైనా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘా వేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### సిబ్బంది కొరతను అధిగమించాలి

చాలా కార్యాలయాలలో సిబ్బంది కొరత బాగావేధిస్తున్నది. సిబ్బంది కొరతకారణంగా ఉన్నసిబ్బందిపై పని ఒత్తిడితోపాటు మానసిక వేదనకు గురవుతున్నారు. ఎక్కువ పని ఒత్తిడి వల్ల అనారోగ్యం బారీన పడుతున్నారు. కొన్ని కార్యాలయాల్లో అవసరం లేకపోయినా అధిక సిబ్బంది పనిచేస్తున్నారు. అవసరం ఉన్న చోట మాత్రం చాలా తక్కువ సంఖ్యలో సిబ్బంది ఉన్నారు. కార్యాలయాలలో సిబ్బంది ఎంత సంఖ్యలో పనిచేస్తున్నారు. ఇంకా ఎంత మంది అవసరమో సంబంధిత అధికారుల నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలి. కార్యాలయాలలో సిబ్బంది కొరతను అధిగమించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రమాణాలు పాటించని డయాగ్నోస్టిక్ సెంటర్లు

శ్రీకాకుళంలో నాణ్యతప్రమాణాలను గాలికొదిలేసి అనేక డయాగ్నోస్టిక్ సెంటర్ ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి. కనీస నిబంధనలు, పూర్తిస్థాయి అనుమతిపత్రాలు, అర్హతా ప్రమాణాలు పాటించకుండానే చాలామంది ల్యాబ్‌లు నిర్వహిస్తూ రోగులను పీల్చి పిప్పి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్కానింగ్ సెంటర్లు, మెడికల్ ల్యాబ్‌ల్లో స్కానింగ్, రక్త ఇతర పరీక్షలకు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు ఎక్కడా అమలు చేయడంలేదు. కొన్ని యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా రేట్లు వసూలు చేస్తుండడంతోపాటు ఏ పరీక్షకు ఎంత ధర చెల్లించాలో కనీసం బోర్డునూ కూడా ప్రదర్శించడం లేదు. ఇక డయాగ్నోస్టిక్ సెంటర్లు గ్రామ ప్రాంతాలలో కొందరు నకిలీలు లాబ్ టెక్నీషియన్లు చెలామణి అవుతూ పేద ప్రజలను మోసం చేస్తున్నారు.

- సి.నవీన్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా

### సంక్షేమ తాయిలాలు

ఎన్నికలు వచ్చిన ప్రతీసారి అన్నిపార్టీలు పోటాపోటీగా గృహిణులకు ఫ్రీగా డబ్బులు ఇస్తాం, గ్యాస్ సిలిండర్ ఇస్తాం లాంటి అనేక సంక్షేమ తాయిలాలను ప్రకటిస్తుంటాయి. ఈ సంక్షేమ పథకాలపై పెట్టే ఖర్చు, మౌలిక సదుపాయాలపై పెట్టి ఉంటే మనదేశం ఎప్పుడో అభివృద్ధి చెందేది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశాయి. కానీ మౌలిక సదుపాయాల గురించి ప్రచారం చేయలేదు. సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక అభివృద్ధి మాత్రమే జరుగుతుంది. మౌలిక సదుపాయాల వల్ల దీర్ఘకాలిక అభివృద్ధి జరుగుతుంది. ప్రభుత్వం సంక్షేమం పైన చేసే ప్రతి రూపాయిని కూడా పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తుంది అని ఓటర్లు గమనించాలి.

-పి. శ్రీరాములనాయుడు, కర్నూలు

### ప్రమాదాల నివారణకు చర్యలేవి?

తరుచుగా జరుగుతున్న రోడ్డు, రైలు ప్రమాదాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అత్యవసర పనులపై సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు ప్రాణాలకు తెగించి జనరల్ బోగీల్లో రైలు ప్రయాణం చేస్తున్నారు. భద్రతా ప్రమాణాలు అంతంత మాత్రంగా ఉన్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు భద్రతా ప్రమాణాలు పాటించబడుతున్నాయో లేదో గట్టిగా పర్యవేక్షించడం లేదన్న ఫిర్యాదులు వచ్చాయి. ప్రమాదాల నివారణకు రైల్వే శాఖ గతంలో వేసిన నిపుణుల కమిటీల సిఫార్సులేవీ అమలు జరగడం లేదు అని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా చర్యలు చేపట్టాలి. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన నిబంధనలు విధించాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి కొన్ని నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. అధిక వర్షాలకు ముందుగానే మరమ్మతు, నిర్వహణ పనులు మొదలు పెట్టాలి.

-కె.రామకృష్ణ, కృష్ణాజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేది గురువులే!

**ఉత్తమ గురువు మన ఆలోచనలకు నడకలు నేర్పుతాడు. మన ఊహలకు రెక్కలనిచ్చి మనం అద్భుత ప్రపంచంలో విహరించే శక్తినిస్తాడు. ఉత్తమ గురువు మనలోని సృజనాత్మకతను మనం గుర్తించేటట్టు చేస్తాడు. ఉత్తమ గురువు చేసే చేయగలిగే మహత్తర కార్యమిదే. దీనివల్ల మనకు ప్రశ్నించే అలవాటు, శోధించే తత్వం అలవడుతుంది. అందుకే ఈ గురుశిష్యుల పాత్రను జాతిని సమృద్ధ రింపచేసే అత్యంత కీలకమైన అంశాలలో ఒకటిగా భావిస్తారు. వారి పాత్ర ఎంతో అమూల్యమైనది. అపురూపమైనది. మనిషి నైతిక వర్తనానికి అవసరమయ్యే ఎన్నో సుగుణాలకు ఆలవాలం గురువు అనే ఆర్యోక్తి నిజమయ్యేందుకు పునరంకితం కావాలి. అందుకు సమాజం సహకరించాలి.**

ఎన్.సీతారామయ్య

మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ ప్రతి మనిషికి చదువు చాలా అవసరం. మనిషి జీవించడానికి గాలి, నీరు, ఆహారం ఎంత అవసరమో విద్య కూడా అంతే ముఖ్యం. దేశం ప్రగతి బాటలో నడవడానికి, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడ్డానికి విద్యే మూలం. అందుకే ఆ విద్యను అందించే గురువును ఎంత ప్రశంసించినా తక్కువే. విజ్ఞానాన్ని అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులను నింపేది ఉపాధ్యాయులే. డాక్టర్, లాయర్, ఇంజినీర్, రైటర్, సైంటిస్టు ఇలా ప్రతి రంగంలో ఉన్న ప్రముఖులందరూ ఒకప్పుడు ఓ గురువు అడుగుజాడల్లో నడిచినవాళ్లే. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యపుస్తకాలలోని విషయాలనే కాదు క్రమశిక్షణ, విలువలు, నైతికత, మానవత్వం, ఆత్మవిశ్వాసాలను ఓనమాలతోపాటే నేర్పిస్తారు. అందుకే సమాజానికి అవసరమైన వృత్తులో ఉపాధ్యాయవృత్తి కూడా ఒకటిగా నిలిచింది. రేపటి తరాన్ని దేశ భవిష్యత్తును రూపొందించేది ఉపాధ్యాయులే. అటువంటి వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణ. అతని జయంతి నాడు దేశంలో ప్రతి యేటా సెప్టెంబరు ఐదవ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం. అతను ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా రాజ్యాంగ పదవుల నిర్వహణకు ముందు సుదీర్ఘకాలం అధ్యాపక వృత్తిలో కొనసాగారు. దేశంలోని అనేక ప్రతిష్టాత్మక కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పాఠాలు చెప్పారు. వివిధ విశ్వవిద్యాలయాలకు ఉపకులపతిగా సేవలు అందించారు. ప్రతిచోట విద్యార్థుల మనసులపై చెరగని ముద్రవేశారు. అతని మాటల్లో 'ఒక రోజు నేను దేశ పూర్వాధ్యక్షుడిని అవుతాను. కానీ ఎప్పటికీ మాజీ విద్యావేత్తను కాను' అన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడు. చదవడమన్నా, చదువు చెప్పడమన్నా అంత ఇష్టం. విద్యార్థుల మనసులో గూడుకట్టుకొని, వారితో బ్రహ్మరథం పట్టించుకున్న ఆధునిక గురువులలో అరుదైనవారు. మైసూరు నుంచి కోల్‌కతా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా వెళుతున్నప్పుడు పూలతో అలంకరించిన గుర్రపుబగ్గీని మైసూర్ రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే లాక్కెళ్లారంటే ఆయన విద్యార్థులకు ఎంత చేరువయ్యారో, గురుస్థానానికి ఆయన ఇచ్చిన విలువ ఎంతో అవగతమవుతుంది. రాష్ట్రపతి బాధ్యతలు చేపట్టిన తరువాత కలిసిన పలువురు అభిమానులు, విద్యార్థులు ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేసిన అభ్యర్థనను మృదువుగా తిరస్కరించారు. తన జన్మదినం కంటే ఉపాధ్యాయదినోత్సవంగా జరుపుకోవడం తనకు సంతోషదాయకమని చెప్పారు. అతనిని నవభారత విద్యానిర్మాతగా చెబుతారు. విశ్వవిద్యాలయాలు జ్ఞాన నిలయాలుగా భాసిల్లుతూ నూతన ఆవిష్కరణలు చేయాలి. కళాశాలల సంఖ్య పెరగాలి. విద్యావ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించాలి. విద్యపై వ్యయాన్ని ప్రజల, ప్రజాస్వామ్య భవిష్యత్ పెట్టుబడిగా భావించాలి అని ఆయన సూచించారు. సంపదను పెంచేందుకు ఉజ్వల భారతదేశ నిర్మాణానికి విద్య ముఖ్యసాధనంగా, చోదకశక్తిగా పనిచేయాలని, ఉపాధ్యాయలోకం ఇంధనంగా పనిచేయాలని ఉద్బోధించారు. దేశం పారిశ్రామిక ప్రగతి సాధించా




లంటే విద్యారంగం పటిష్టంగా ఉండాలని భావించిన ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ, అందుకు తగు సలహాలు కోరుతూ రాధాకృష్ణన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయ మొదటి కమిషన్ నివేదికలో ఆయన ఈసూచనలు చేశారు. విద్యా సంస్థలలో వాణిజ్య దృక్పథం అసమానతల సమాజానికి, అనేక దుష్ఫలితాలకు దారితీస్తుందని ఆనాడే సూత్రీకరించారు. గురుస్థానం శిష్యులలో జ్ఞానాన్ని సృష్టించి, ప్రతిభా పాటవాలను పెంచి అజ్ఞానాన్ని అంతమొందిస్తాడు. కనుక గురువును త్రిమూర్తుల స్వరూపుడిగా వర్ణించారు. ఆయన ఆశీస్సులు లేని పుస్తక జ్ఞానం వృధా అని, ఎంత మంచి పుస్తకమైనా ఉపాధ్యాయునికి దీటు రాదని అంటారు. 'పుస్తకాంప్రత్య యాధీతం-నాధీతం గురుసన్నిధౌ' (గురువు వద్ద నేర్చుకొనక స్వయంగా పుస్తకాలు వల్లించడం వల్ల కలిగే జ్ఞానం అసంపూర్ణమని' గురువు విశిష్టతను 'చాణక్యనీతి' చెబుతోంది. ఒకప్పుడు పాఠశాలలు దైవమందిరాలు. అధ్యాపకులు ఆరాధ్యదైవాలు. నేడు వ్యాపార సంస్థలు, విద్యాలయాలకు విలువ లేదు. గురువులకు పరువు లేదు. ఒక విద్యార్థిని దండిస్తే ప్రజలు నిలదీస్తారు. ప్రజానాయకులు దుమ్మెత్తిపోస్తారు. గురుశిష్యుల బంధం ఎలా ఉంది? గురువులకు దక్కుతున్న విలువ ఏపాటిదో? అక్షరాస్యత, సాంకేతికాభివృద్ధి స్థాయిలో గురువుకు గౌరవం దక్కుతుందా? 'బతకలేక బడిపంతులు' అనే సామెతను దాటి 'బతకాలంటే బడిపంతులు' అనేంత వరకు ప్రయాణించినా, నాటి వీధి బడుల అయ్యవార్లలోని అంకితభావం, చిత్తశుద్ధి కనిపిస్తోందా? వారికి దొరికిన గౌరవం దొరుకుతోందా? ఆలోచించుకోవాలి. ముఖ్యంగా సినిమాలలో తల్లిదండ్రులతోపాటు గురువును చిన్నబుచ్చే పాత్రలు ఎన్నెన్నో. విద్యా సంస్థల్లో లైంగిక వేధింపుల గురించి తరచూ మాధ్యమాలలో చదువుతున్నాం. వింటూనే ఉన్నాం. ఏ కొందరి వల్లనో ఎందరో ఉపాధ్యాయులు అపవాదులు ఎదుర్కోవలసి వస్తోందని ఆవేదన వ్యక్తమవుతోంది. నేటి విద్యావ్యవస్థలో ఆనాటి ప్రమాణాలు, అంతటి ఉత్తమ గురుశిష్యులు, విలువలు లేవని కొందరి గట్టి నమ్మకం. ఆరోపణ.కొంత వాస్తవం లేకపోలేదు. నేటి కాలంలోనూ బోధనావృత్తిని ఎంతో పవిత్రంగా భావించి దానిని చేపట్టి ఎంతో సమర్థంగా నిర్వహించేవారు ఉన్నారు. దానికి మరిన్ని సొబగులద్ది, మరింత గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచిన వారు, పెంచుతున్నవారు ఉన్నారు. పొందవలసిన గౌరవాన్ని పొందుతూనేఉన్నారు. సాంకేతికాభివృద్ధి విశేషంగా పెరిగి మనకు ఎంతగానో చేరువైంది. నేటి గురువులు ఈ సాంకేతికతని అందిపుచ్చుకుని మరీ పాఠాలు చెప్పేటందుకు సంసిద్ధులవుతున్నారు. వీరి లాగానే ఉత్తమ శిష్యులు కూడా గురువుల మాదిరిగానే తయారవుతున్నారు. కనుక నేటి అధ్యాపకులు చాలా అప్రమత్తత ఉండాలి. తమ జ్ఞానాన్ని, బోధనానైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలి. అప్రమత్తులుగా ఉంటేనే కదా ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుని, నాలుగు కాలాలపాటు నిలువగలిగేది. ఉత్తమ గురువు మన ఆలోచనలకు నడకలు నేర్పుతాడు. మన ఊహలకు రెక్కలనిచ్చి మనం అద్భుత ప్రపంచంలో విహరించే శక్తినిస్తాడు. ఉత్తమ గురువు మనలోని సృజనాత్మకతను మనం గుర్తించేటట్టు చేస్తాడు. ఉత్తమ గురువు చేసే చేయగలిగే మహత్తరకార్యమిదే. దీనివల్ల మనకు ప్రశ్నించే అలవాటు, శోధించే తత్వం అలవడుతుంది. అందుకే ఈ గురుశిష్యుల పాత్రను జాతిని సమృద్ధ రింపచేసే అత్యంత కీలకమైన అంశాలలో ఒకటిగా భావిస్తారు. వారి పాత్ర ఎంతో అమూల్యమైనది. అపురూపమైనది. మనిషి నైతిక వర్తనానికి అవసరమయ్యే ఎన్నో సుగుణాలకు ఆలవాలం గురువు అనే ఆర్యోక్తి నిజమయ్యేందుకు పునరంకితం కావాలి. అందుకు సమాజం సహకరించాలి. ●

# కౌలు రైతులకు ఏదీ ప్రభుత్వ సాయం!

కె.బాపురావు

భారతదేశంలో అన్ని రాజకీయ పార్టీలు రైతుల పక్షాన మాట్లాడుతాయి. వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి తమ ప్రభుత్వం ఉన్నదని చెప్తాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని 'డబుల్' చేస్తామని ప్రకటిస్తే, రైతుల కోసమే తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. కానీ రాష్ట్రంలో కౌలు రైతులను కనీసం రైతులుగా సర్కార్ ప్రకటించకపోవడం. వారికి రావలసిన ప్రయోజనాలను అందించకపోవడం అమానవీయమే. 2018 నుంచి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన రైతులకు రైతుబంధు కార్యక్రమం పెట్టుబడి సాయంగా పంటలు పండించే రైతులకు అందిస్తామని సర్కార్ ప్రకటించింది. కానీ కౌలు రైతులను మాత్రం గుర్తించడం లేదు. రాష్ట్ర రైతాంగంలో 40 శాతంగా ఉన్న కౌలు రైతులకు ఎలాంటి ప్రభుత్వ సాయం అందని కారణంగా అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భాలు కనబడుతున్నాయి. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వాళ్లలో కౌలు రైతులే ఎక్కువగా ఉండడాన్ని ఇప్పటికీ ప్రభుత్వం అంగీకరించకపోతే ఇక ఆ ప్రభుత్వాన్ని రైతులు ఎప్పుడూ గుర్తించరు. అనేక సందర్భాల్లో కౌలు రైతులు తమకు ప్రభుత్వం నుండి పెట్టుబడి సాయం అందాలని ఆశిస్తుంటే రైతు స్వరాజ్య వేదిక వంటి అనేక స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నాయి. అయినప్పటికీ కౌలు రైతులను అర్థం చేసుకోకపోవడం, ఆలోచించకపోవడం, మొండిగా వ్యవహరించడం తాత్కాలికంగా ప్రభుత్వానికి ప్రయోజనం కావచ్చు. కానీ శాశ్వతంగా రైతు వ్యతిరేకి ప్రభుత్వమని ముద్రపడక తప్పదు. ప్రభుత్వ నిబంధనల మేరకు కౌలు రైతులకు ప్రభుత్వం తప్పనిసరిగా గుర్తింపు కార్డు ఇవ్వాల్సి ఉన్న అమలులో లేదు. భూ యజమానులు కౌలునామా పత్రాలు రాసిచ్చి అంగీకారం తెలిపినట్లయితే కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వవచ్చునని అనేక మందిచెప్పన్నారు. అయితే ఈ రకమైన ఆలోచన ప్రభుత్వం చేయకపోవడం కొంతమంది రైతులు నిరాకరించడంతో కౌలునామా పత్రాలు కనుమరుగైనట్లుగా కొందరు రైతులు అనుభవం ద్వారా తెలుస్తున్నది. భూములు లేకపోయి




నప్పటికీ కష్టించి పంట పండించి భారతదేశ ఉత్పత్తిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ దేశానికి తిండిపెడుతున్న రైతులను కూడా నిబంధనల ప్రకారం గుర్తించి వారికి రుణ అర్హత కార్డులు అందచేసి బ్యాంకు రుణాలు కూడా అందించే ఏర్పాటు ప్రభుత్వం చేయవలసి ఉన్నది. వీరిని అసలు రైతులుగానే గుర్తించనటువంటి ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం వల్ల ఎంతోమంది పేద వర్గాలకు చెందిన రైతులు 'రైతుబంధు' రైతుబీమా, రుణమాఫీ వంటి సౌకర్యాలకు దూరమవుతున్నారు. పూర్తిగా భూమి లేని వారు అరకొర సౌకర్యాలతో అత్యల్పస్థాయిలో చిన్నకమతాలు కలిగిన వాళ్ల బతుకుతెరువు కోసం ఇతరుల భూములను కౌలుకు తీసుకొని పెట్టుబడి పెట్టి పంటలు పండించుకుంటారు. అలాంటి రైతులకు రాష్ట్రంలో ఎలాంటి పథకాలు వర్తించడం లేదు. కార్యక్షేత్రంలో పనిచేస్తూ వారు అనేక ప్రమాదాలు, ఇబ్బందులు పడుతున్న సంగతి మనం గమనించొచ్చు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అంగీకరించిన ప్రకారంగా యజమానికి అతను కౌలు చెల్లించవలసిందే. పెరుగుతున్న ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు, పెట్టుబడి గణనీయంగా పెరుగుతూ ఉంటే పండించిన పంట ఏమూలకు సరిపోకపోవడంతో చివరికి కౌలు చేసిన రైతు తనకు తానే బలవుతున్నాడు. మానసిక వేదనకు గురవుతూ అక్కడక్కడ ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి సౌకర్యాలు ఈ రైతులకు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. చివరికి పంటలుపండించిన కౌలు రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలంటే కూడా పట్టాదారు పేరు పైననే అమ్మాల్సిన పరిస్థితులు ఎదుర్కోవడం చాలా దయనీయమైన విషయం. విక్రయ కేంద్రాల ద్వారా రావలసినటువంటి డబ్బు పట్టాదారు ఖాతాలోనే జమ కావడంతో కూడా ఆరుగాలం కష్టించి పనిచేసిన కౌలు రైతులు పరాన్న జీవులుగానే బతకాల్సినటువంటి పరిస్థితులను ప్రభుత్వం గుర్తిస్తే మంచిది. రైతులకు కల్పించే అన్ని పథకాలు, సౌకర్యాలు కూడా కౌలు రైతులకు వర్తించేవిధంగా పథకాల్లో మార్పులు చేయాలి. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు కైలు రైతులకు కూడా వర్తించేలా ఏర్పాట్లు చేయాలి. కౌలు రైతులకు రుణాలు అందించాలి. పంటలు అమ్మినప్పుడు వచ్చే డబ్బు నేరుగా కౌలురైతుల ఖాతాలో జమ అయ్యేలా చూడాలి. కష్టపడి పంట పండించే కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించాలి. ●

# మహిళా బిల్లుకు మోక్షమెప్పుడు?



ఫిరోజ్‌ఖాన్

భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఇటీవల విడుదల చేసింది. 115 మందితో కూడిన ఫస్ట్‌లిస్ట్‌లో ఏడుగురు మహిళలకు మాత్రమే చోటు కల్పించింది. ఈ అంశం అధికార పార్టీని విమర్శించడానికి విపక్షాలకు ఒక అస్త్రంలా మారింది. కాగా మహిళలకు అధిక స్థానాలను కేటాయించిన చరిత్ర గులాబీ పార్టీకి గతంలోనూ లేదు. అయితే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ సిఎం కేసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్లకవిత ఢిల్లీ వేదికగా ధర్నాలు చేయడంతో 'కారు' పార్టీపై అంచనా పెరిగింది. ఈసారి మహిళలకు అత్యధిక టికెట్లు ఇస్తారనే ప్రచారం జరిగింది. అయితే ఏడుగురు మహిళలకు మాత్రమే టికెట్లు కేటాయించడంతో మహిళా రిజర్వేషన్ల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. బిఆర్ఎస్ ఫస్ట్ లిస్టును ప్రకటించాక కవితను బిజెపి స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డి, ఎంపి ధర్మపురి అర్వింద్, బిజెపి నేత డికే అరుణతోపాటు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శించారు. మహిళా రిజర్వేషన్లపై ఇదేనా చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. మహిళలకు ఇంకా ఎక్కువ టికెట్లు ఇవ్వాలని తండ్రి కెసిఆర్‌ను ఎందుకు అడగడం లేదని నిలదీశారు. ఈ విమర్శలపై కవిత సైతం ఘాటుగానే రిప్లయ్ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బిజెపి నేతలు అనవసరంగా తనపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు ఏ పార్టీలు ఎన్ని సీట్లు కేటాయించాయనేది ముఖ్యంకాదని, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే వారికి న్యాయం జరుగుతుందని చెప్పారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే వారి ప్రాతినిధ్యం పెరిగిందని గుర్తు చేశారు. అయితే 2010లో రాజ్యసభలో ఆమోదం పొందిన చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 వచ్చినా ఎందుకు ఆమోదం పొందడం లేదని ప్రశ్నించారు. తాను ఈ అంశాన్ని ఎత్తుకున్న తర్వాతే రాజకీయ పార్టీల్లో కదలిక వచ్చిందని చెప్పారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సమయంలో డిసెంబర్‌లో మరోసారి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపడతామని సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, స్మృతిఇరానీ వంటి మహిళా నేతలను సైతం ఆహ్వానిస్తానని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో అయినా మహిళా రిజర్వేషన్ బిల్లును సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో




2008మేలో మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. స్టాండింగ్ కమిటీ సిఫార్సులకు పంపించారు. ఆ తర్వాత 2010లో రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించారు. లోక్‌సభకు పంపినా ఆమోదం పొందలేదు. 15వ లోక్‌సభలోనే ఇది వీగిపోయింది. పలుమార్లు ఈ బిల్లు మీద రాజకీయ పార్టీల మధ్య చర్చ జరిగినా ఇందుకు పార్టీలు ఏకాభిప్రాయానికి రాకపోవడంతో ఈ బిల్లు అక్కడితో ఆగిపోయింది. దీంతో మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా ఒక రాజకీయ అంశంగా ఉపయోగపడుతున్నది. కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు రాజకీయంగా సెంటిమెంట్‌ను రగిలించేందుకు ఈ బిల్లును నేతలు తరచూ ఉపయోగించుకుంటున్నారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ వద్ద మహిళా రిజర్వేషన్‌పై ధర్నా చేసే సమయంపైనా విమర్శలు వచ్చాయి. ఢిల్లీ లిక్కర్‌స్కాంలో ఆమె పేరు బయటకు రావడం, ఆ వేళలోనే ఆమె ఈ అంశాన్ని తెరమీదకి తీసుకురావడంపై విమర్శలు వచ్చాయి. 2014లో ఎంపిగా ఉన్న కవిత అప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి పార్లమెంటులో ఎందుకు మాట్లాడలేదని విపక్షాలు ప్రశ్నించాయి. మహిళా రిజర్వేషన్ల కోసం చేసే పోరాటానికి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే కవిత బిఆర్ఎస్ టికెట్ల విషయంలోనూ తండ్రిని ప్రశ్నించాల్సింది. అలా కాకపోయినా పొగడకుండా మౌనంగా ఉన్నా సరిపోయేది. అయితే 'దందార్ లీడర్ ధమాకే దార్ డెసిషన్' అంటూ కవిత ట్వీట్ చేయడం కూడా అనేక విమర్శలకు తావిచ్చింది. చట్టం చేసేవరకు చూడకుండా పార్టీలు స్వతహాగా మహిళలకు 33 శాతం టికెట్లు కేటాయించే స్వాతంత్ర్యం వారికున్నది. ఈ అంశంపై పోరాటం చేస్తున్నామని చెప్పేవాళ్లయితే కచ్చితంగా 33శాతం టికెట్లు కేటాయించి మహిళలు, ప్రజల విశ్వాసం గెలుపొందే అవకాశమున్నది. అయితే గుర్తింపు పొందిన ప్రతి రాజకీయ పార్టీ చట్టసభలకుపోటీ చేసే వారిలో నిర్ణీత శాతంలో మహిళలు ఉండేటట్లు చూడాలన్న ప్రతిపాదనకూ ఆమోదం లభించడం లేదు. దీనివలన ఓడిపోయే చోట్ల వారిని పోటీకి దింపుతారనే విమర్శలు సైతం ఉన్నాయి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే అన్ని పార్టీలు మహిళా రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్నట్లు స్పష్టమవుతున్నది. ప్రస్తుతం పార్లమెంటులో సభ్యుల సంఖ్య543. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 181 మంది మహిళలు లోక్‌సభలో అడుగుపెడతారు. అయితే ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న మహిళా ఎంపిలసంఖ్య 78 మంది మాత్రమే అంటే 14.3 శాతం. చాలా రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ అడుగుపెడుతున్న మహిళల శాతం తొమ్మిది లోపే ఉంటున్నది. అన్ని రాష్ట్రాలను కలుపుకొని దేశం మొత్తం మీద 4235 అసెంబ్లీ స్థానాలుంటే అందులో మహిళా ఎమ్మెల్యేల సంఖ్య 476 మాత్రమే. అంటే ఇది 11 శాతం మాత్రమే. తెలంగాణలో 2014లో తొమ్మిదిగా ఉన్న మహిళా ఎమ్మెల్యేల సంఖ్య 2018 ఎన్నికల తర్వాత ఐదుకు పడిపోయింది. అయితే మహిళలకు 33 శాతం టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత తండ్రి కెసిఆర్‌పై ఒత్తిడి తీసుకువస్తే బిఆర్ఎస్ నుంచి కనీసం 39 నుంచి 40 స్థానాలకు మహిళలకు కేటాయించాల్సి వచ్చేంది. వీరిలో సగం మంది మహిళలు గెలిచినా అసెంబ్లీలో అడుగుపెట్టే ఎమ్మెల్యేల సంఖ్య 20 వరకు ఉండే అవకాశముండేది. ●

# ఆహ్వానం ఉన్నా హాజరు కాలేను


## జన్‌ఆశీర్వాద్ యాత్రపై ఫైర్‌బ్రాండ్‌నేత ఉమాభారతి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** మధ్యప్రదేశ్‌లో జరిగే మెగా యాత్ర జన్‌ఆశీర్వాద్ యాత్రకు తనను ఆహ్వానించకపోవడంపై సీనియర్ బిజెపి నాయకురాలు ఉమా భారతి మాట్లాడుతూ తనకు ఆహ్వానం వచ్చినా కూడా ఈ యాత్రలో పాల్గొనక పోవచ్చని పేర్కొన్నారు. మాజీ సీఎం కూడా అయిన ఉమాభారతి ముందురోజే తన వ్యాఖ్యలతో మధ్యప్రదేశ్ బిజెపిలో అంతర్యుద్ధానికి తెరతీసారు. యాత్రలో తాను పాల్గొనడం పట్ల బిజెపి నాయ కులకు భయం పట్టుకుందని అందువల్లనే తనకు ఆహ్వానం పంపించలేదని, యాత్రలో తాను పాల్గొంటే అందరిదృష్టి తనపైనే ఉంటుందని ఇతర నేతలకు ఇది ఎంతమాత్రం నచ్చనందువల్లనే తనకు ఆహ్వానంరాలేదన్నారు. 64 ఏళ్ల ఉమాభారతి మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి నాయకత్వంపై సోషల్‌మీడియాలో తనదైన శైలిలో ధ్వజమెత్తారు. తనకు జన్ ఆశీర్వాద్ యాత్రకు ఆహ్వానం రాలేదన్నది వాస్తవమని, అయితే తనకు వచ్చిందా లేదా అని కూడా తాను పట్టించుకోనని, అది ముఖ్యం కాదని, తనను ఆహ్వానించినా తానువెళ్లేదాన్ని కాదని అన్నారు. ఈనెల 25వ తేదీజరిగే ముగింపు యాత్రకు కూడా తనను ఆహ్వానించినా, ఆహ్వానించకపోయినా వెళ్లే పరిస్థితి లేదని ఆమె సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఆదివారం ఈ యాత్రను ఎన్నికలకు వస్తున్న మధ్యప్రదేశ్‌లో ప్రారంభించారు. రాష్ట్రంలోని వింధ్య ప్రాంతంనుంచి ఈ యాత్ర ప్రారంభంఅయింది. ఈప్రాంతం లోనే గత 2018 ఎన్నికల్లో బిజెపి 30 స్థానాలకుగాను 24 స్థానాలు గెలుచుకుంది. 2003లో ఉమాభారతి ఆధ్వర్యంలోనే బిజెపి వెల్లువలాంటి విజయం నమోదుచేసింది. కాంగ్రెస్‌పార్టీ పదేళ్ల పాలనకు స్వస్తిచెప్పి బిజెపికి పట్టం కట్టారు. దిగ్విజయ్‌సింగ్ ఆధ్వర్యంలోనే ఎంపిలో పదేళ్లపాటు కాంగ్రెస్‌పాలన కొనసాగింది. ఉమాభారతి అధ్వర్యంలో గెలిచినా 2005లో క్రమశిక్షణ వేటు వేసి పార్టీనుంచి ఉమాభారతిని సస్పెండ్ చేసారు. తిరిగి 2011లో మళ్లీ పార్టీలోనికి ఆహ్వానించారు. రాష్ట్రబిజెపి యూనిట్‌పై ఆమె విమర్శలుచేయడమే కాకుండా ఈ బిజెపి ఫైర్‌బ్రాండ్‌కు ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో మంచి సంబంధాలున్నాయి. పార్టీ కోరితే ఎప్పుడయినా ప్రచారంచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఎంపి రాజకీయ నాయకుల్లో ఇపుడు ఫైవ్‌స్టార్ హోటల్ సంస్కృతి పెరిగిపోయిందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపి, మంత్రులు, ముఖ్యమంత్రులు, అందరు అధికారులను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స అందించాలని, మన పిల్లల్ని కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువులకు పంపించాలని అప్పుడే వ్యవస్థలు మెరుగుపడతాయని అన్నారు. తాను ఎప్పుడూ అట్టహాసంగా పెళ్లిళ్లకు వృధా వ్యయం, నాయకులు ఫైవ్‌స్టార్ హోటళ్లలో బసచేయడాన్ని తప్పుగానే భావిస్తానన్నారు. ప్రధాని మోడీకి సైతం ఇలాంటి జీవనశైలి నచ్చదన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే తాను చెపుతానన్నారు. మహాత్మాగాంధీ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ్, ప్రధానిమోడీ చెపుతున్న హితబోధలను విస్మరించకూడదన్నారు. 230 మంది సభ్యులున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలోనే జరగనున్నాయి. ఈనెల 25వ తేదీ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ భోపాల్‌లో బిజెపి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తారు.

# నడిచి నరకం నుంచి బయటపడాలని

## బురద ఎడారిలో వేల మంది అవస్థలు




**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** అమెరికాలోని నెవాడలో బురద మయంగా మారిన బ్లాక్‌రాక్ ఎడారి నుంచి బయటపడేందుకు వేల మంది నరకయాతన పడుతూ నడుస్తున్నారు. బర్నింగ్ మ్యాన్ ఫెస్టివల్‌కు వచ్చి ఇక్కడ చిక్కుకుపోయి ఇబ్బందిపడిన వారిలో హాలీవుడ్ కమేడియన్ క్రిస్‌రాక్, డిజె డిప్లో వంటి ప్రముఖులు కూడా ఉన్నారు. వీరు దాదాపు నాలుగు గంటల పాటు బురదలో నడిచారు. చివరికి ఓ అభిమాని వీరిని తన పికప్ ట్రక్‌లో ఎక్కించుకునేందుకు ముందుకు రావడంతో బయటపడ్డారు. ఈ విషయాన్ని డిజె డిప్లో తన ఇన్‌స్టాలో పంచుకొన్నారు. ప్రస్తుతం బ్లాక్‌రాక్ ఎడారిలోని బురదపై ప్రయాణించేందుకు వాహనాలను అనుమతించడం లేదు. దీంతో కొందరు మాత్రం సుమారు 6 మైళ్లు బురదలోనే నడుచుకుంటూ ప్రయాణించేందుకు సిద్ధపడ్డారు. బ్లాక్ రాక్ ఎడారి బురదలో వేల మంది చిక్కుకుపోయిన విషయాన్ని ఆదివారం అధికారులు దేశాధ్యక్షుడు జోబైడెన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని శ్వేతసౌధం కూడా ధ్రువీకరించింది. ఆయన కార్యవర్గం స్థానిక అధికారులతో కలిసి పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. బర్నింగ్ మ్యాన్ నిర్వాహకుల సూచనలను అనుసరించి అక్కడే ఉండిపోయిన వారికి సెల్‌ఫోన్, వైఫై సౌకర్యాలను అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నడుచుకుంటూ బయటపడేందుకు ప్రయత్నిస్తున్న వారిని ఎక్కించుకోవడానికి కొన్ని బస్సులను నెవాడ సమీపంలోని గెర్లాచ్ వద్ద సిద్ధంగా ఉంచారు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు నెలకొంటే స్పందించేందుకు వీలుగా వీలైనన్ని ఫోర్-వీల్ డ్రైవ్ వాహనాలను, ఆల్ టెర్రైన్ ట్రైలర్లను సిద్ధంగా ఉంచాలని నిర్వాహకులు కోరారు. బర్నింగ్ మ్యాన్ ఫెస్టివల్ ప్రతియేటా బ్లాక్‌రాక్ ఎడారిలో జరుగుతుంది. ఈ ఫెస్టివల్ చివరి రోజున భారీ మనిషిబొమ్మను దహనం చేస్తారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారు. ఈ యేడాది ఇన్ని ఇబ్బందులున్నా, సోమవారం రాత్రి వాతావరణం అనుకూలిస్తే, మనిషి బొమ్మను దహనం చేసే అవకాశం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఆమె వాయిస్ ఓవర్ ఇక వినిపించదు


## షార్‌లో కౌంట్‌డౌన్ చెప్పే వలర్మతి ఆకస్మిక మృతి

### శాస్త్రవేత్తలు, షార్ అధికారుల సంతాపం



**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** ఆమె వాయిస్ ఓవర్ ఇక వినిపించదు. ప్రతి రాకెట్ ప్రయోగ సమయంలో ఖంగుమని మైకు ద్వారా కౌంట్‌డౌన్ చెప్పే వలర్మతి (55) ఆకస్మికంగా మృతిచెందారు. గుండెపోటుతో చెన్నైలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మరణించారు. వలర్మతి మృతితో పలువురు షార్ శాస్త్రవేత్తలు, అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. గత ఏడేళ్లుగా ఆమె శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పనిచేస్తున్నారు. మంచి వాయిస్‌తో పాటు మంచితనం ఆమెకు బాగా గుర్తింపు తెచ్చింది. ఎక్కువగా మిషన్ కంట్రోల్ సెంటర్‌లో మైక్‌తోనే గడపాల్సి ఉంది. రాకెట్ ప్రయోగ సమయాన మైనస్ 5, మైనస్ 4, మైనస్ 3, మైనస్ 2, మైనస్ వన్, జీరో, ప్లస్ వన్, ప్లస్ టూ.. అంటూ ఆమె మాటలు వినిపిస్తేనే మీడియా వారు సైతం తమ కెమెరాలకు, సెల్‌ఫోన్లకు పనిచెప్పడానికి సిద్ధంగా ఉంటారు. కేవలం మీడియా సెంటరే కాకుండా షార్‌లోని వివిధ విభాగాలలో రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి సిద్ధంగా ఉన్న వారు సైతం వలర్మతి వాయిస్ ఓవర్‌ను ఆలకించి రాకెట్ ప్రయోగాన్ని చూసేవారు. కేవలం ప్రయోగ సమయంలో మాత్రమే కాకుండా రాకెట్ ప్రయోగ వేదికకు చేరిన తర్వాత జరిగే వివిధ తనిఖీలు, లాంచ్ రిహార్సల్స్, కౌంట్‌డౌన్ ప్రక్రియలోనూ ఆమె వాయిస్ ఓవర్ వినిపించేదని శాస్త్రవేత్తలు తెలిపారు. ఎప్పటికప్పుడు టైమ్ మెయింటెన్ చేయడంలో మైకుల ద్వారా అప్రమత్తం చేయడం కూడా ఆమె విధి నిర్వహణలో ఒక భాగం. ఫలహారాలు, భోజనం వంటివి సకాలంలో అందించడానికి ఏఏ ప్రాంతాలకు ఎంత పంపిస్తున్నామన్నది కూడా ఆమె ద్వారా తెలుసుకునేవారు. సూళ్లూరుపేటలోని షార్ ఉద్యోగులు నివాసం ఉండే కెఆర్ పాలెం కాలనీలో నివసిస్తున్న వలర్మతి ఇటీవల చంద్రయాన్-3 ప్రయోగానికి కూడా తన వాయిస్ ఓవర్ వినిపించారు. ఆ తర్వాత చివరిసారి జూలై 30న జరిగిన పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్ ప్రయోగ సమయంలో ఆమె మాటలు వినిపించాయి. ఆదిత్య ఎల్1 ప్రయోగానికి ఆమె అనారోగ్యం కారణంగా అందుబాటులో లేరు. ఆదివారం సాయంత్రం వలర్మతి మృతిచెందిన సమాచారం తెలుసుకొని షార్ అధికారులు కొందరు చెన్నైకి వెళ్లి నివాళి అర్పించినట్లు తెలిసింది. తమిళనాడులోని అరియలూరులో జన్మించిన వలర్మతి 30 ఏళ్లకు పైగా ఇస్రోలో పనిచేస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహం రీశాట్1 ప్రాజెక్టులో కీలకపాత్ర పోషించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ పేరిట ఏర్పాటు చేసిన పురస్కారాన్ని 2015లో ఆమె అందుకున్నారు.

## ఉక్రెయిన్ రక్షణ మంత్రిపై వేటు..ప్రకటించిన జెలెన్‌స్కీ



**కీవ్, సెప్టెంబరు 4:** రష్యాతో జరుగుతున్న యుద్ధం కీలకమైన ఎదురుదాడి దశలో ఉండగా, ఉక్రెయిన్ రక్షణ మంత్రి ఒలెక్సీ రెజ్నికోవ్‌ని పదవి నుంచి తొలగించారు. ఈ విషయాన్ని ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వయంగా ప్రకటించారు. రష్యా యుద్ధం మొదలుపెట్టడానికి ముందు 2022లో రెజ్నికోవ్ బాధ్యతలు చేపట్టారు. తాజాగా రెజ్నికోవ్ స్థానంలో ఉక్రెయిన్ స్టేట్ ఫండ్‌ను నిర్వహిస్తున్న రెస్టెమ్ ఉమెరోవ్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీ మాట్లాడుతూ, 'రక్షణ మంత్రిత్వ శాఖ సరికొత్త విధానాన్ని అనుసరిస్తుందని, సమాజం, సైన్యం ఒక్కటిగా కలిసి పనిచేస్తాయని నును నమ్ముతున్నాను' అని పేర్కొన్నారు. తాజాగా రెజ్నికోవ్ యూకేలో ఉక్రెయిన్ దౌత్యాధికారిగా బాధ్యతలు స్వీకరించవచ్చని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయనకు అక్కడ రాజకీయ నాయకత్వంతో బలమైన సంబంధాలున్నాయి. వాస్తవానికి తనను పదవి నుంచి తప్పిస్తారని రెజ్నికోవ్‌కు ముందే సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన గత వారం ఓ సమావేశంలో మాట్లాడుతూ జెలెన్‌స్కీ ఏదైనా సరికొత్త బాధ్యతలు అప్పగిస్తే చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తాజాగా జెలెన్‌స్కీ నిర్ణయం ఉక్రెయిన్ ఎదురుదాడిపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. తాజాగా ఉక్రెయిన్‌లో భారీ స్థాయిలో అవినీతి వ్యతిరేక చర్యలు చేపడుతున్న సమయంలో రక్షణ మంత్రిపై వేటు పడడం విశేషం. ఉక్రెయిన్ నాటో, ఐరోపా సమాఖ్య వంటి వాటాల్లో చేరేందుకు అవినీతి నిర్మూలన చర్యలు తప్పనిసరి. ప్రస్తుతం ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన సూచీలో ఉక్రెయిన్ మొత్తం 180 దేశాల్లో 116వ స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో తన స్థానం మెరుగుపర్చుకోవడానికి చర్యలు చేపట్టింది. రక్షణ మంత్రి రెజ్నికోవ్‌పై నేరుగా అవినీతి ఆరోపణలు లేకపోయినా, ఆయన శాఖలో పలు కుంభకోణాలు బయటపడ్డాయి. చాలా వరకు ఆయుధ కొనుగోళ్లకు సంబం ధించినవే వీటిల్లో ఉన్నాయి.

## పేకమేడలా కూలిన మూడంతస్తుల భవనం శిథిలాల కింద చిక్కుకుపోయిన పలువురు



**లక్నో, సెప్టెంబరు 4:** ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. మూడంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటన జరిగినప్పుడు భవనంలోని వాంతా గఢ నిద్రలో ఉన్నారు. సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంతో శిథిలాల కింద పడి ఇద్దరు మృతి చెందినట్లు తెలిసింది. ఇంకా చాలా మంది భవనం శిథిలాల కిందే చిక్కుకుపోయినట్లుగా తెలుస్తోంది. కాగా శిథిలాల్లో చిక్కుకుపోయిన మరో 12 మందిని రక్షించారు. ప్రమాద స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోంది. బిల్డింగ్ కూలిన ప్రమాదం తర్వాత, ఎస్పీ దినేష్ కుమార్ సింగ్, సిడిఒ ఏక్తా సింగ్, ఎడిఎం అరుణ్ కుమార్ సింగ్ సమక్షంలో పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్ స్థానిక ప్రజలు సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద చిక్కుకుని రక్షించిన సహాయక సిబ్బంది హుటాహుటినా వారిని ఆసుపత్రికి తరలించారు. కాగా వారిలో ఇద్దరు చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. ఎనిమిది మందిని లక్నోకు రిఫర్ చేశారు. శిథిలాలలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ప్రయత్నిస్తున్నాయి. ఫతేపూర్ పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న మొహల్లా కాజీపూర్ వార్డు 2లో హాషీమ్ అనే వ్యక్తికి చెందిన మూడంతస్తుల ఇల్లు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో పూర్తిగా కూలిపోయింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో పూర్తిగా కుప్పకూలింది. ఆకస్మిక ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసు బలగాలతో అధికారులందరూ. పలు పోలీస్ స్టేషన్‌ల ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. సుమారు రెండు గంటల పాటు శ్రమించి శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో హాషీం కుమార్తె రోష్నీ (22), హాకీముద్దీన్ (25) కుమారుడు ఇస్లాముద్దీన్ మృతి చెందారు. కాగా హాషీం భార్య షకీలా (55), కుమార్తెలు జైనాబ్ (10), మెహక్ (12), కుమారులు సమార్ (18), సల్మాన్ (25), సుల్తాన్ (28), జఫరుల్ హసన్ (35), కుమారుడు ఇస్లాముద్దీన్, అతని తల్లి ఉమ్ కుల్సుమ్ (60) లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారందరినీ జిల్లా ఆసుపత్రి నుంచి లక్నోకు తరలించారను. వారిలో ఇస్లాముద్దీన్ హాషీం పొరుగువారు కూడా ఉన్నారు. అతని కుటుంబం ఇంటి ఆరుబయట నిద్రిస్తున్నట్లుగా తెలిసింది. భవనం కూలిపోవడంతో శిథిలాల వల్ల గాయపడ్డారు. శిథిలాల కింద మరో ఇద్దరు చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందనీ ఎస్పీ బారాబంకి దినేష్ సింగ్ తెలిపారు.

## విమానాన్ని ఢీకొన్న పక్షి..అత్యవసర ల్యాండింగ్!



**భువనేశ్వర్, సెప్టెంబరు 4:** ఇండిగో సంస్థకు చెందిన ఒక విమానాన్ని టేకాఫ్ అయిన కాసేపటికే పక్షి ఢీకొట్టడంతో అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘటన భువనేశ్వర్ నుంచి ఢిల్లీ వెళుతున్న విమానంలో సోమవారం చోటు చేసుకుంది. ఇండిగో సంస్థకు చెందిన 6ఇ2065 విమానం 180 మంది ప్రయాణికులతో భువనేశ్వర్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. టేకాఫ్ అయిన 20 నిమిషాలకు ఒక పక్షి విమానాన్ని ఢీకొట్టింది. దీంతో విమానం ఎడమ రెక్కలో తలెత్తిన సాంకేతిక లోపాన్ని పైలట్ గుర్తించారు. విమానాన్ని అత్యవసరంగా భువనేశ్వర్‌లోని బిజూ పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించారు. సురక్షితంగా విమానాన్ని ల్యాండ్ చేశారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా, ఇటీవల ఇండిగో విమానంలో ఒక ప్రయాణికుడు రక్తపు వాంతులు చేసుకోవడంతో అత్యవసరంగా ల్యాండ్ చేసిన విషయం విదితమే.

## జిన్‌పింగ్ భారత్ రావట్లేదు: వెల్లడించిన చైనా విదేశాంగ శాఖ

**బీజింగ్, సెప్టెంబరు 4:** భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న జి20 సదస్సుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కావడం లేదు. ఈ విషయాన్ని సోమవారం చైనా విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. ఆయన స్థానంలో ప్రధాని లీ చియాంగ్ భారత్ వస్తున్నారు. 'భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకు సెప్టెంబరు 9, 10 తేదీల్లో ఢిల్లీలో జరిగే జి20 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని లీ చియాంగ్ పాల్గొంటారు. చైనా బృందానికి ఆయన నాయకత్వం వహిస్తారు' అని చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ మీడియాకు వెల్లడించారు. 2020 జూన్‌లో తూర్పు లదఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికులు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో 20 మంది భారత జవాన్లు అమరులయ్యారు. ఈ ఘటనతో చైనా, భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. తాజాగా భారత్ ఒకవైపు జీ20 సదస్సుకు ఏర్పాట్లు చేస్తుంటే, చైనా సరికొత్త మ్యాప్‌తో వివాదం మొదలుపెట్టింది. సరిహద్దుల్లోని వివాదాస్పదప్రాంతాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్, తైవాన్, దక్షిణ చైనా సముద్రాలను తమ దేశంలోని భూభాగాలుగా అందులో పేర్కొంది. దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పరిణామాల మధ్య ఆయన భారత్ రావడం లేదు. ఇదిలా ఉండగా, ప్రపంచ నేతలు నిత్యం బిజీ షెడ్యూల్‌లో ఉంటారని, ప్రతి సంవత్సరం జరిగే ప్రతి సదస్సుకు హాజరుకావడం సాధ్యం కాదని సంబంధిత అధికారులు అభిప్రాయ పడ్డారు. అలాగే ఈ పరిణామాలు ఆతిథ్య దేశంపై ఎలాంటి ప్రభావం చూపవని పేర్కొన్నాయి.

## పోలీస్ లాఠిఛార్జిపై వెల్లువెత్తిన మరాఠాల నిరసన

### జల్నా, బారామతి, పుణేల్లో భారీ ర్యాలీలు




**పూణె, సెప్టెంబరు 4:** మరాఠా రిజర్వేషన్ ఆందోళనకారులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జి చేయడంపై పూణెజిల్లాలోకూడా నిరసనలు వ్యక్తం అయ్యాయి. పలు మరాఠా సంఘాలు సోమవారం బారామతి నగరంలో లాఠిఛార్జిని నిరసిస్తూ భారీ నిరసన ప్రదర్శనలు చేసాయి. జల్నాలో జరిగిన ప్రదర్శనలో ఆందోళనకారులు డిప్యూటి సిఎం అజిత్ పవార్ శివసేన బిజెపి ప్రభుత్వంనుంచి బయటికి రావాలని డిమాండ్ చేసారు. పూణెనగరంలో శివసేన యుబిటి, ఎన్సీపి శరద్‌పవార్‌గ్రూప్, కాంగ్రెస్ పార్టీలు కొత్రూడ్‌ప్రాంతంలో ర్యాలీలునిర్వహించాయి. మరాఠా వాసుల సహనాన్ని పరీక్షించవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. బారామతిలోకూడా మరాఠా సంఘాలు స్థానిక ఎన్సీపీ ఎమ్మెల్యే డిప్యూటిసిఎం అజిత్‌పవార్ ప్రభుత్వంనుంచి బయటికి రావాలని డిమాండ్‌చేసాయి. బిజెపి నాయకుడు, మరో డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు నిరసనగా కూడా నినాదాలుచేసారు. ఫడ్నవిస్ రాష్ట్రంలో హోంశాఖను పర్యవేక్షిస్తున్నారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో ఫడ్నవిస్ మరాఠా రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించడంలో విఫలం అయ్యారని, మరాఠాల సహనాన్ని పరీక్షింవద్దని శరద్‌పవార్ వర్గం ఎన్సీపీ నాయకుడు అంకుష్ కాకడే హెచ్చరించారు. జల్నాజిల్లాలో మరాఠాల ఆందోళనను అణిచి వేయాలని పోలీసులకు ఆదేశాలు అందాయని అన్నారు. పూణెనగరంలో ఉన్న స్థానిక కాంగ్రెస్, శివసేన థాకరే వర్గం నాయకులు కూడా ఆందోళనల్లో పాల్గొన్నారు. జల్నాజిల్లాలోని అంతర్వాలి సారథి గ్రామంలో రెండురోజులక్రితం పోలీసులు మరాఠా రిజర్వేషన్లపై ఆందోళన చేస్తున్న నిరసనకారులపై లాఠీఛార్జి నిర్వహించారు.


నిరసనకారులు మరాఠాకోటాకోసం నిరసనదీక్షచేస్తున్న నాయకుడిని ఆసుపత్రికి తరలించేందుకు నిరాకరించడంపై పోలీసులు లాఠీఛార్జిచేసి వారిని చెదరగొట్టారు. అనేకమంది నిరసనకారులు 40 మంది పోలీసు సిబ్బందికిసైతం గాయాలయ్యాయి. 15 ఆర్టీసీ బస్సులు కూడా ఈ హింసలో దగ్ధంచేసారు. ఫడ్నవిస్ ప్రభుత్వంలో మరాఠాలకు కల్పించిన రిజర్వేషన్ల కోటాను సుప్రీంకోర్టు 2021 మేనెలలో కొట్టివేసింది. మొత్తం రిజర్వేషన్లు పదిశాతానికి మించి ఉండకూడదని నిర్దేశించింది. దీనితో మరాఠాల్లో ఆందోళనలు మిన్నంటాయి.

## కేంద్ర మంత్రి అమిత్‌షాతో అసోం సిఎం హిమంత భేటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షాతో సోమవారం అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ భేటీ అయ్యారు. రాష్ట్రం నుంచి పూర్తిస్థాయిలో ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (స్పెషల్ పవర్స్) యాక్ట్ (ఎఎఫ్‌ఎస్‌పిఎ)ను ఉపసంహరించే సాధ్యాసాధ్యాలపై అమిత్‌షాతో హిమంత బిస్వాశర్మ చర్చించారు. తమ ప్రభుత్వం కేంద్రమంత్రి అమిత్‌షా ఇచ్చే సూచనల ఆధారంగా ఈ విషయంలో ముందడుగు వేస్తుందని అసోం సిఎం శర్మ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విటర్)లో పోస్టు చేశారు. 1958లో సాయుధ దళాల సిబ్బందికి ఈ వివాదాస్పద ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (స్పెషల్ పవర్స్) యాక్ట్ దఖలు పడింది. ఈ చట్టం ప్రకారం ప్రజల సౌకర్యార్థం కల్లోలిత ప్రాంతాల్లో అవసరమైతే కాల్పులు జరపడంసహా గాలింపు చేపట్టడం, అరెస్టు చేయడం వంటివి సాయుధ దళాలు నిర్వహిస్తాయి. ఒక ప్రాంతాన్ని లేదా జిల్లాను కల్లోలిత ప్రాంతంగా గుర్తిస్తే ఎఎఫ్‌ఎస్‌పిఎ ప్రకారం సాయుధ దళాలు తమ కార్యకలాపాలు సాగించేందుకు వీలు కలుగుతుంది. సాయుధ దళాలకు ఈ చట్టం ద్వారా సర్వాధికారాలు దఖలు పడడాన్ని చాలా సంస్థలు ఈ చట్టాన్ని క్రూరమైనదిగా అభివర్ణిస్తూ దాన్ని రద్దు చేయాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. అయితే 1990 నుంచి అసోం అంతటా అమలులో ఉన్న ఈ వివాదాస్పద చట్టం చాలాకాలం కేంద్ర ప్రభుత్వం పొడిగిస్తూ వస్తున్నది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా అదేబాటలో పయనిస్తున్నది. ఎఎఫ్‌ఎస్‌పిఎ చట్టం ప్రకారం కల్లోలిత ప్రాంతం అనే టాగ్‌ను గతేడాది ఏప్రిల్ 1 నుంచి తొమ్మిది జిల్లాలు, ఒక జిల్లాలోని ఒక సబ్ డివిజన్ మినహా అసోం రాష్ట్రమంతటా తొలగించారు. ప్రస్తుతం ఇది కేవలం 8 జిల్లాలకు మాత్రమే పరిమితయ్యారు.

## ఉదయనిధి స్టాలిన్‌పై బీహార్‌లో కేసు



**ముజఫరాపూర్,సెప్టెంబరు 2:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ కుమారుడు ఉదయనిధిస్టాలిన్‌పై బీహార్‌లోని ఒక కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. సనాతన ధర్మంపై ఉదయనిధి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ న్యాయవాది సుధీర్‌కుమార్ ఓఝా ఈ పిటిషన్ దాఖలుచేసారు. హిందూత్వ వాదుల సెంటిమెంట్లను దెబ్బతీసేలా స్టాలిన్ వివాదాస్పద వ్యాఖ్యలుచేసారని, ఆయనపై చర్యలకు ఆదేశించాలని కోరుతూ న్యాయవాది చీఫ్ జ్యుడిషియల్‌మేజిస్ట్రేట్‌పంకజ్‌కుమార్‌లాల్ ఎదుట పిటిషన్ అందచేసారు. అదేవిధంగా న్యాయవాదిపైనా విస్తృత ప్రచారం జరుగుతోంది. తరచూ రాజకీయ ప్రముఖులు, ఇతర సెలబ్రిటీలపై పిటిషన్లు వేస్తుంటారని ఆయనపై ఒక ప్రచారం నడుస్తోంది. తమిళనాడు ముఖ్యమంత్రి, ఆయన కుమారుడు కేబినెట్‌మంత్రి ఉదయనిధి స్టాలిన్‌లను ఐపిసికింద విచారణచేయాలనికోరారు. కాగా న్యాయమూర్తి ఈనెల 14వ తేదీకి ఈ కేసును వాయిదావేసారు. డిఎంకె యువజన విభాగం కార్యదర్శి తమిళనాడు యువజన సంక్షేమం క్రీడలశాఖమంత్రి ఉదయనిధి స్టాలిన్ శనివారం మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా సనాతనధర్మం ఉందని, ఇదొక కరోనా వైరస్, మలేరియా, డెంగ్యూ వైరస్‌ల వంటిదని వ్యాఖ్యలుచేసారు.

## జాబిలమ్మపై కిక్‌స్టార్ట్ ప్రయోగం

**– చంద్రునిపై మనిషిని పంపిస్తే క్షేమంగా తిరిగి రావడానికి**

**– నిద్రలోకి జారుకోకముందు కూడా చంద్రయాన్-3 పరిశోధనలు**

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలో సరికొత్త చరిత్ర సృష్టించిన చంద్రయాన్-3 చివరి క్షణాల్లోనూ సరికొత్త ప్రయోగం చేసింది. ప్రస్తుతం జాబిల్లిపై చంద్రయాన్3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు నిద్రావస్థ స్థితిలో ఉన్నాయి. అయితే అవి నిద్రలోకి జారుకోకముందు ఇస్రో శాస్త్రవేత్తలు ఒక కీలక ప్రయోగాన్ని చేపట్టారు. చంద్రుడిపై విక్రమ్‌ను మరోసారి ల్యాండింగ్ చేయించారు. ప్రస్తుతానికి విక్రమ్ ల్యాండర్‌లో ఉన్న ఇంధనం దీనికి ఉపయోగపడింది. శాస్త్రవేత్తలు ఇంజన్లను మండించి దాదాపు 40 సెంటీమీటర్ల వరకు పైకి లేపి మళ్లీ సురక్షితంగా జాబిల్లిపై దించారు. భవిష్యత్‌లో మనుషులను చంద్రమండలం పైకి పంపిస్తే వారిని భద్రంగా తిరిగి తీసుకురావడానికి ఇటువంటి ప్రయోగాలు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ప్రస్తుతానికి విక్రమ్ ల్యాండర్‌లోని అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయంటూ ఇస్రో ట్విట్టర్ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. ఇది మానవ సహిత ప్రయోగాల్లో క్షేమంగా మనుషులను తీసుకురావడానికి కిక్‌స్టార్ట్ వంటిదని ఇస్రో పేర్కొంది.

# భోళాశంకరుని దర్శనం:భక్తుల సంబరం కడలి తరంగాల్లా కదలి వచ్చిన జనం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబరపడ్డారు. ఆలయంలో భాళాశంకరుని దర్శనానికి భక్తులు తహ తహ లాడారు. సోమవారం ఆలయం భక్తులతో కళ కళ లాడింది. ఉదయం అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సోమవారం ఓ వైపు మృత్యుంజయునికి అభిషేకాలు, మరో వైపు స్వామి అమ్మవార్ల కళ్యాణం కార్యక్రమాలతో ఆలయంలో సందడి చోటు చేసుకుంది. రోజు రోజుకు స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణానికి ప్రాధాన్యత పెరుగుతుంది. గతంలో ఆలయమే నిత్యకళ్యాణం నిర్వహించేది. కానీ నేడు దానిని కూడా ఆర్జిత సేవగా మార్చారు. దాంతో వచ్చిన భక్తులు అభిషేకాలకు అవకాశం లేకుంటే కళ్యాణోత్సవానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

అభిషేకాలకు విశేష స్పందన:

ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ



నిర్మాణమో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

మృత్యుంజయినికి ప్రత్యేకాలంకారాలు:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఉపాధ్యాయులకు నీరాజనం అర్పించే సుదినం గురుపూజోత్సవం



**తొట్టంబేడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** నేడు సమాజనిర్మాణానికి తోడ్పడుతున్న ఉపాధ్యాయులకు నీరాజనం అర్పించే సుదినం గురుపూజోత్సవం. టీచర్స్‌డే. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న గురుపూజా దినోత్సవాన్ని విద్యార్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. మౌనంగానే ఎదగమని మొక్కనీకు చెబుతుంది.. ఎదిగిన కొద్దీ ఒదగమనీ అర్థమందులో ఉంది. అన్నాడో కవి.. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలనే అర్థం చెబుతోంది ఆవాఖ్యం. తల్లి, తండ్రి, తర్వాత గురువుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అందుకే గురుబ్రహ్మ, గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరా, గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైశ్రీగురవేనమః' అన్నారు. విద్యాబుద్దులు నేర్పించిన గురువును మరిచిపోతే కన్నతల్లిదండ్రులను మరిచిపోయినట్లే. అలాంటి గురువును ఎల్లవేళలా గుర్తించుకుని ఆయనకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నారు. ఆయనే డాక్టర్ సర్వేపల్లి.రాధాకృష్ణన్. ఈయన భారత మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా పదవులు అలంకరించారు. సర్వేపల్లిరాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888తో మద్రాసు రాష్ట్రంలోని తిరుత్తణిలో సర్వేపల్లి.వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. ఆయన విద్యాభ్యాసం అంతా తిరుత్తణి, తిరుపతిలోని లూథరన్‌మిషన్‌లో సాగింది. మద్రాసుక్రిష్టియన్ కళాశాలలో పట్టభద్రుడయ్యాడు. పట్టభద్రుడవగానే ప్రొపెసర్‌గా ఉద్యోగం సాధించారు. అనంతరం వేలూరుకు చెందిన శివకావమ్మను వివాహం చేసుకున్నారు. మద్రాసులోని ప్రెసిడెన్సీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొపెసర్‌గా 1909లో చేరారు. విద్యతో మాత్రమే ఒకసమాజం దృడంగా నిర్మించబడుతుందని త్రికరణశుద్ధిగా నమ్మినవారు రాధాకృష్ణన్. భారతీయ దౌత్యవేత్త, స్కాలర్‌గా, దేశాధ్యక్షుడిగా అన్నింటికంటే మంచి బోధకుడిగా జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించిన మహనీయులు రాధాకృష్ణన్. గురువులకు గురువుగా పేరుపొందిన ఆయన ఏప్రిల్ 17, 1975లో మృతిచెందారు. రాధాకృష్ణన్ 1962లో భారత రాష్ట్రపతిగా పదవీప్రమాణం చేసిన సందర్భంగా కొంత మంది విద్యార్థులు, స్నేహితులు కలసి ఆయన పుట్టినరోజును ఘనంగా జరిపేందుకు అనుమతిని కోరగా, తన పుట్టిన రోజును ప్రత్యేకంగా జరిపేందుకు బదులుగా ఆరోజును 'ఉపాధ్యాయులరోజు'గా జరుపుకుంటే తనకు చాలా సంతోషంగా ఉంటుందని ఆయన సూచించారు. ఉపాధ్యాయ వృత్తికి డాక్టర్ రాధాకృష్ణన్ ఎంత ప్రాధాన్యత ఇచ్చారో దీన్ని బట్టి అర్థమవుతోంది. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 5ను గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నాం. తాము ప్రభావితం చేసే విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దగల శక్తి ఉపాధ్యాయుల్లో ఉంది. ఎందుకంటే గురువు వద్ద నేర్చుకున్న పాఠాలు, విలువలు, విద్యార్థుల జీవిత పర్యంతం నిలచి ఉంటాయి. అందుకే మన ఉపాధ్యాయులను ఎప్పుడూ గౌరవించాలి. అలాగే విద్యార్థుల ఉన్నతిపట్ల గురువులు చూపుతున్న శ్రద్ధాసక్తులను సమాజం కూడా ప్రోత్సహించాలి. తమకు విద్యనేర్పే గురువులను చూసినపుడు కలిగే భావోద్వేగాలు అనిర్వచనీయాలు. ఏది ఏమైనా సమసమాజ నిర్మాణానికి పౌరులను తయారుచేస్తున్న గురువులకు శిరస్సువంచి నమస్కరిస్తూ ప్రభాతవార్త' ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

## జగనన్న సంస్కరణలు:విద్యార్థులకు పౌష్టికాహారం
## గురుకులాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్



రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రిన్సిపల్, అద్యాపకులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్కరణల్లో భాగంగా నేడు గురుకులాల్లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని రాష్ట్ర ఆహార కమిషన్ విజయప్రతాప్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన శ్రీకాళహస్తిలోని గురుకులాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత విద్యారంగంపై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయటానికి నాడు నేడు పథకంతో రూపు రేఖలు దిద్దారన్నారు. అంతేకాక కార్పొరేట్ పాఠశాల నిర్వాహకుల నుంచి ఎన్ని వత్తిడులు వచ్చినా నిరుపేదల పిల్లలకు ఆంగ్లం బోధనే లక్ష్యంగా ఆంగ్ల మీడయంను ప్రవేశ పెట్టిన విద్యాసంస్కర్త జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి విద్యాశాఖపై ఇంతగా దృష్టి సారించలేదన్నారు. విద్య విలువ తెలిసిన ముఖ్యమంత్రి కాబట్టి విద్యారంగంపై దృష్టి సారించి సంస్కరిస్తున్నారన్నారు. ఏ పథకం అయినా చేపట్టిన వెంటనే ఫలితాలు రావని కొంత కాలం సాగిన తరువాత కాని మంచి తెలియదన్నారు. నేడు చేపట్టిన సంస్కరణలు రాబోవు రోజుల్లో విద్యాప్రమాణాల పెంపుకు పునాదులౌతాయని విజయప్రతాప్‌రెడ్డి అన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం:

గురుకులాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. గురుకులాల్లో కాంట్రాక్టర్లు అందిస్తున్న ఆహారానికి సంబంధించి స్పష్టమైన మెను ప్రతిపాదించి ఆ మేరకు సరఫరా చేయని కాంట్రాక్టర్లపైచర్యలు తీసుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. జగనన్న తీసుకొస్తున్న సంస్కరణలతో విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెరగటమే కాకుండా ఆరోగ్యం కూడా పెరుగుతుందన్నారు. మంచి ఆహారం అందించటంతో విద్యార్థుల్లో శక్తి సామర్థ్యాలు పెరిగి ఒక విద్యాపరంగానే కాకుండా ఆరోగ్యపరంగా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. గతంలో మెనుకు సంబంధించి విద్యార్థులు ఆందోళనలు చేసే వారు. కానీ నేడే ఆ పరిస్థితి లేదన్నారు. ఫలితాల్లో కూడా గురుకులాలు కార్పొరేట్ విద్యార్థులతో పోటీ పడుతున్నారని వివరించారు. సోమవారం ఆయన గురుకుల గిరిజన బాలికల పాఠశాల, ఎస్‌సి బాలికల గురుకులాలను తనిఖీ చేసారు. రాష్ట్రంలో కేంద్రం నుంచి వస్తున్న ఆహారం ఉత్పత్తులు ప్రజలందరికి చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా గురుకులాల్లో ఉపాధ్యాయులు శ్రద్ధ ఉంచితే మంచి పేరు వస్తుందన్నారు. రేషన్ బియ్యం పంపిణి, హాస్టల్స్‌లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించటం అంగన్‌వాడి కేంద్రాల్లో విద్యార్థులకు చక్కటి భోజనం అందే విధంగా పర్యవేక్షిస్తున్నామన్నారు.

కొన్నిచోట్ల లోపాలు కనిపిస్తున్నాయని ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

తిరుపతి జిల్లాలో తాను విస్తృతంగా ఆకస్మిక తనికీలు నిర్వహించామని సంతృప్తిగా ఉందన్నారు. ఆయనతో పాటు సభ్యురాలు గజమాల దేవి, ఎంఇఓ బాలయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ సి.ప్రభావతమ్మ, తదితరులున్నారు.

## ట్రాక్టర్ కింద పడి రెండేళ్ల బాలుడు మృతి

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్త_ప్రతినిధి:** ఒక ట్రాక్టరు డ్రైవరు నిర్లక్ష్యం నిండా రెండేళ్ళు లేని బాలుని ప్రాణాలను నిలువునా తీసింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం-కొండపల్లి మున్సిపాలిటి పరిధిలో ఈ ఘరో ఘటన చోటు చేసుకుంటుంది. పట్టణంలోని ఐడిఏ ప్రాంతంలో కొందరు చిన్నారు ఆడుకుంటున్నారు. వేగవంగా వస్తున్న ట్రాక్టరు డ్రైవరు ఇది గమనించకుండా దూసూకుని వెళ్తుండా ట్రాక్టరు నుంచి భారీ టైరు ఊడిపడి ఆడుకుంటున్న బుజ్జి అనే రెండేళ్ళుని బాలునిపై పడి అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కళాశాల బస్ డ్రైవర్ గుండెనొప్పితో మృతి
### సమయస్ఫూర్తితో వ్యవహారించడంతో తప్పిన ప్రమాదం




**రాయచోటి సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ శిరిడిసాయి మహిళా డిగ్రీ కళాశాలలో అన్వర్ (72) బస్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు లాగే సోమవారం గొల్లపల్లి నుంచి విద్యార్థులను బస్సులో కళాశాలకు తీసుకెళ్తున్నాడు. మార్గమధ్యంలో అకస్మికంగా గుండెపోటుకు గురయ్యాడు. ఆ సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి బస్సును రోడ్డుకు పక్కగా ఉన్న పంట పొలాల్లోకి తీసుకెళ్లి ఆపేశాడు. అక్కడే స్టీరింగ్‌పై తలవాల్చి మృతి చెందాడు. తన ప్రాణాలు ఫణంగా పెట్టి విద్యార్థులను సురక్షితంగా కాపాడిన అన్వర్ సమయస్ఫూర్తిని పలువురు కొనియాడారు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ రఫీ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేశారు.

# రాఘవేంద్రస్వామి సన్నిధిలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ
## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సిఎస్ సిఎస్‌ను ఆశీర్వదించిన పీఠాధిపతి

**మంత్రాలయం,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై రాష్ట్ర సిఎస్(చీఫ్ సెక్రటరీ) జవహర్‌రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



సిఎస్‌కు మొమెంటో అందజేస్తున్న పీఠాధిపతి

శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట ఎస్‌పి కృష్ణకాంత్, నసబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తహాశిల్దార్ చంద్రశేఖర్, శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి, విఆర్ఓ భీమన్నగౌడ్ తదితరులు ఉన్నారు.

## తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సదుపాయాలు కల్పిస్తాం
### - టిటిడి డైరెక్టర్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానపాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను



అన్నప్రసాద నిర్వహణ తీరుతెన్నులను పరిశీలిస్తున్న సామినేని ఉదయభాను.

వెనువెంటనే భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలు, భక్తులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకునేందుకు సోమవారం శ్రీకారం చుట్టారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని పరిశీలించారు. భక్తులను కలుసుకుని అన్నప్రసాద నిర్వహణ, ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్నప్రసాదం వృధాకానివ్వకుండా స్వీకరించాలని సూచించారు. అవసరమైన సౌకర్యాల గురించి తెలుసుకుని అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలం ఇందుగపల్లి గ్రామంలో కొండముచ్చులు స్వైర విహారం చేస్తూ గ్రామాలపై దాడులు చేస్తున్న సంఘటనలపై ప్రభుత్వవిప్ ఉదయభాను స్పందించారు. ఇటీవల కొండముచ్చులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి మరణించటంతో సమస్యను పరిష్కరింపజేసేందుకు ఉదయభాను కృషిచేశారు. ఈక్రమంలో సోమవారం ప్రత్యేక బృందాలను తన సొంత ఖర్చుతో ఏర్పాటుచేసి కొండముచ్చుల పట్టివేత కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం 20 కొండముచ్చులను పట్టింటి వాటిని సురక్షితంగా అడవులకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకుని ఉదయభానుకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా జగ్గయ్యపేట పట్టణంలో సోమవారం 34వ రోజు రాజన్న ఉచిత భోజన వితరణ కార్యక్రమాన్ని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. 634 మంది భోజనంచేసి క్షుద్భాధను తీర్చుకున్నారు.

## ఏసిఏ మీడియా మేనేజర్‌గా డి.రాజగోపాల్



**అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ (ఏసిఏ) మీడియా మేనేజర్‌గా డి. రాజ గోపాల్ నియమితులయ్యారు. ఆయన గతంలో వార్త, సాక్షి, తదితర దిన పత్రికల్లో అనంతపురం, కర్నూలు, రాజమహేంద్ర వరం, మహబూబ్‌నగర్; నిజామాబాద్ జిల్లాల్లో పని చేశారు. విశాఖపట్నంలో ఈ రోజు ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

## జగనన్నరాజ్యం కాదు.. అరాచకరాజ్యం
### - టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహాన్‌రెడ్డి



**పుంగనూరు,సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** జగన్‌ప్రభుత్వంలో అరాచకం రాజ్యమేలుతొందని, ఆంధ్రప్రదేశ్ అరాచకప్రదేశ్‌గా మారిపోయిందరి తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహాన్‌రెడ్డి అన్నారు. సోమవారం పుంగనూరు పోలీస్‌స్టేషన్‌లో ఆగస్టు 4 అల్లర్ల కేసుకు సంబంధించి చల్లారామచంద్రారెడ్డి పోలీసుస్టేషన్‌లో లొంగిపోయిన అనంతరం, సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం అగమ్యగోచరమైపోయిందని, వైకాపా నాయకుల అరాచకాలకు అడ్డులేకుండా పోతోందని, దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా అల్లర్లఘటనలో ఇంతవరకు పోలీసులు ఒక్క వైకాపాకు చెందిన వారిని కూడా అరెస్టుచేయలేదన్నారు. తమ పరిపాలనా కాలంలో 2014 నుంచి 2019వరకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎటువంటి కేసులలో ఇరికించలేదని, పైపెచ్చు కుప్పంలో కాంట్రాక్టు పనులు చేసి పెద్దిరెడ్డి బిల్లులు తీసుకున్నారన్నారు. తమ పార్టీ నిర్మాణాత్మకమైన పద్ధతిలో పనిచేస్తుందన్నారు. వైకాపాలా కాంట్రాక్టులు, పర్సంటేజిలు, దౌర్జన్యాలకు ఏనాడూ తావివ్వలేదన్నారు. రాష్ట్రంలో పద్ధతి ప్రకారం ప్రభుత్వ దోపిడీ సాగుతోందనాన్నరు. లిక్కర్, ఇసుక, మైనింగ్ రంగాలలో జరుగుతున్న వేల కోట్ల దోపిడీ చరిత్రరికార్డు సృష్టిస్తోందన్నారు. ఇన్నివేల కోట్ల దోపిడీ ఒకరాష్ట్రంలో జరుగుతుంటే, కేంద్రానికి కనబడడం లేదన్నారు. చల్లాబాబుకు మద్దతుగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా మాజీ ఛైర్మన్ నర్సింహయాదవ్, రాజంపేట పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాయచోటి ఇన్‌చార్జి రమేష్‌కుమార్, నగరి ఇన్‌చార్జి భానుప్రకాష్, పంటగాని నర్సింహప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఇద్దరు రైతుల బలవన్మరణం

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** వ్యవసాయం కలసి రాక, అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఇద్దరు రైతులు వాటిని తీర్చే అవకాశం కనిపించక బలవన్మరణానికి పాల్పడ్డారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు వెలుమల కుమార్ (34) తనకు ఉన్న రెండు ఎకరాల భూమితో పాటు, మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో పొలాల్లో వరి, పత్తి సాగు చేస్తున్నారు. రెండేళ్ల క్రితం వివిధ పనులకై చేసిన అప్పు 7 లక్షల రూపాయలకు చేరింది. అయితే వ్యవసాయం కలిసిరాక అప్పుల భారం భరించ లేక తన వ్యవసాయ భూమిని అమ్మకానికి పెట్టారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

**_దేవరపల్లి_, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మండలంలోని యర్నగూడెం జాతీయ రహదారిపై పెట్రోల్ బంక్ ఫ్లైఓవర్ వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుండి వేగంగా మోటార్ బైక్‌పై వచ్చి ఢీకొన్న సంఘటనలో ముగ్గురు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. తలకు తగిలిన గాయాలతో సంఘటనా స్థలంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఒకరిని వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతులు చిన్నాయగూడెం గ్రామానికి చెందిన వారుగా గుర్తించడం జరిగింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి అనంతపురం జిల్లాలో చంద్రబాబు పర్యటన
## - మూడు రోజులు జిల్లాలోనే చంద్రబాబు
## - బాబు సభలు సక్సెస్‌కు టిడిపి తమ్ముళ్లు భారీ ఏర్పాట్లు

**అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం నుంచి మూడు రోజులపాటు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు తెలుగు తమ్ముళ్లు భారీ ఏర్పట్లలో తలమునకలయ్యారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు శాసనసభ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. 5వ తేదిన ఉదయం 10:45 గంటలకు హైదరాబాద్‌లోని జూబ్లి హిల్స్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. బేగం పేట ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో కర్ణాటకలోని బళ్లారి జిల్లా జిందాల్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. తోర్ణగల్లులోని జిందాల్ ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డు మార్గాన 5వ తేది మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో



బళ్లారిలోని బాలాజీ నగర్‌లో ఉన్న శివ టెంపుల్‌లో దర్శనం చేసుకుంటారు. ఆ తర్వాత బళ్లారిలోని కోర్టు రోడ్డులో కమ్మ మహా జన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరిస్తారు. ఆ కార్యక్రమం తర్వాత అనంతపురం జిల్లా రాయదుర్గం నియోకజవర్గంలో పర్యటిస్తారు. దివంగత నేత మాజీ ఎమ్మెల్యే పాటిల్ వేణుగోపాల్‌రెడ్డి స్వగ్రామమైన రాయదుర్గం మండలం పల్లె పల్లెకి సాయంత్రం 4 గంటలకు చేరుకుంటారు. పల్లెపల్లెలో వేరుశనగ రైతులతో ముచ్చటించి అక్కడ ఏర్పాటు చేసిన సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తర్వాత రాయదుర్గం పట్టణానికి వచ్చి రాయదుర్గంలోని రాయల్ పిజి కాలేజీలో బస చేస్తారు. 6వ తేది కణేకల్ మండలం కణేకల్ క్రాస్‌లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన ముఖాముః కార్యక్రమంలో చంద్రబాబునాయుడు పాల్గొంటారు. అనంతరం ఉరవకొండ మండలం పెద్దకౌకుంట్ల గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుమారుడు వివాహ రిసెప్షన్‌లో పాల్గొంటారని సమాచారం. 6వ తేది సాయంత్రం 4 గంటలకు కళ్యాణదుర్గంలో రోడ్‌షో నిర్వహించి కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్ నుంచి రోడ్ షో నిర్వహించి టి సర్కిల్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభలో చంద్రబాబు ప్రసందిస్తారు.

7వ తేది గుంతకల్లు నియోజకవర్గంలో పామిడిలో గార్మెంట్ పరిశ్రమ కార్మికులు, యజమానులతో ముఖాముః నిర్వహించి, గుత్తి లేదా గుంతకల్లు పట్టణాల్లో రోడ్ షో నిర్వహిస్తారని సమాచారం. ఇదిలా ఉండగా 5వ తేదిన జరగబోయే చంద్రబాబు కార్యక్రమానికి సంబంధించి అధికారికంగా ప్రకటించారు. 6, 7వ తేదీల్లో చంద్రబాబు పర్యటనకు సంబంధించి పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## గోరా పార్క్ హత్య కేసులో వీడిన మిస్టరీ
### ఇద్దరు మైనర్ల అరెస్ట్ - జువైల్ కోర్టులో హాజరుపర్చిన పోలీసులు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 4,ప్రభాతవార్త** గత నెల 31 విజయవాడ, గాంధీనగర్, ప్రెస్ క్లబ్ పక్కన ఉన్న గోరా పార్క్‌లో ఓ వ్యక్తి హత్యకు గురైన ఘటనలో మిస్టరీని గవర్నర్‌పేట పోలీసులు ఛేధించారు. కేసు దర్యాప్తులో భాగంగా సమాచారం మేరకు విజయవాడ, గాంధీనగర్, పండ్లమార్కెట్, నున్న పరిసర ప్రాంతాల్లో యాచక వృత్తి చేసుకుంటూ ఫుట్‌పాత్‌లపై పార్క్‌లలో నివసించే ఇద్దరు మైనరు బాలురను గవర్నర్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని జువైల్ జస్టిస్ కోర్టులో హాజరుపర్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పైన తెల్పిన ఇద్దరు బాలురు గత నెల 30వ తేదీన రాత్రి సమయంలో గోరా పార్క్‌లో పడుకోవడానికి వెళ్లారు. వారు అక్కడ మద్యం సేవిస్తున్న సమయంలో పక్కనే మద్యం సేవిస్తున్న గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో యాచక వృత్తి చేసుకుంటూ జీవించే హతునితో మాటమాట పెరిగింది. మద్యం మత్తులో ఉన్న ఇద్దరు మైనరు బాలురు పక్కనే ఉన్న కర్ర, చేతులతో కొట్టి అక్కడ నుండి పరారయ్యారు. వారు కొట్టిన దెబ్బలకు సదరు యాచకుడు మృతి చెందాడు.

# వానకాలం సాగు 1.16 కోట్ల ఎకరాలు

- అంచనాలో తగ్గిన 23.60 లక్షల ఎకరాలు
- లక్ష్యం 1.40 కోట్ల ఎకరాలు
- గతేడాది కంటే తగ్గిన ప్రధాన పంటలు
- సాగులో వెనుకబడిన 19 జిల్లాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణలో వివిధ పంటల అన్నీ కలిపి మొత్తం 1,16,34,925 ఎకరాల్లో సాగయ్యాయి. వ్యవసాయ శాఖ సాగుపై వేసిన అంచనాల లక్ష్యం కంటే 23.60 లక్షల ఎకరాలు తగ్గింది. ప్రధాన పంటల విషయానికి వస్తే గత ఏడాది కంటే ఈ సారి తక్కువ విస్తీర్ణంలో సాగయ్యాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ శాఖ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. పత్తి, మొక్కజొన్న, వరి, కంది తదితర పంటల సాగు విస్తీర్ణం వ్యవసాయ శాఖ ప్రణాళికలో వేసిన అంచనాల కంటే తక్కువగా నమోదైంది. సీజనులో రాష్ట్రం మొత్తం మీద 1,40,00,000 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాలని వ్యవసాయశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో అత్యధికంగా 60 లక్షల ఎకరాల్లో వరి పటను సాగు చేయాలనే లక్ష్యం కాగా, 4 లక్షల ఎకరాలు తగ్గి 55,90,978 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అలాగే రెండో అతి పెద్ద పంటగా 55 లక్షల ఎకరాల్లో పత్తిని పండించాలని నిర్ణయించగా, భారీగా 10 లక్షల ఎకరాలు తగ్గి 44,70,360 లక్షల ఎకరాలకే పరిమితమైంది. ఇంకా మొక్కజొన్న 8 లక్షల ఎకరాలకు గాను 5,21,337 ఎకరాల్లో, కంది 8 లక్షల ఎకరాలకు 4,58,608 ఎకరాల్లోను, సోయాబీన్ 5 లక్షల ఎకరాలకు 4,43,775 ఎకరాల్లోను, పెసర లక్ష ఎకరాలకు భారీగా 53,474 ఎకరాల్లోను, మినుములు 50 వేల ఎకరాల్లో సాగు చేయాలని ప్రతిపాదించగా 19,427 ఎకరాల్లో సాగు చేశారు. కాగా గత ఏడాది కంటే ప్రస్తుత వానాకాలం సాగులో 19 జిల్లాలు వెనుకబడ్డాయి. వానాకాలం సాగు విస్తీర్ణం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నా కనీసం గత ఏడాది ఇదే సమయంలో సాగైన విస్తీర్ణం కంటే తక్కువ కావడం గమనార్హం. రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో గత ఏడాది ఇదే సమయానికి 3,53,130 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఈసారి 3,17,112 ఎకరాల్లో, పెద్దపల్లిలో 3,03,246 ఎకరాలకు గాను 2,65,408 ఎకరాల్లో, సిరిసిల్లాలలో 2,40,423 ఎకరాలకు 2,27,884 ఎకరాల్లోను, మెదక్‌లో 4,18,608 ఎకరాలకు 3,43,524 ఎకరాల్లో, వరంగల్‌లో 2,53,220 ఎకరాలకు 2,49,087 ఎకరాలు, హన్మకొండలో 2.28.499 ఎకరాలకు 2.12.367 ఎకరాల్లోను, మహబూబాబాద్‌లో 3,83,687 ఎకరాలకు 3,42,300 ఎకరాల్లోను, ములుగులో 1,88,839 ఎకరాలకు 68,182 ఎకరాల్లోను, భూపాలపల్లిలో 2,18,246 ఎకరాలకు 1,76,145 ఎకరాలు, జనగాంలో 3,55,537 ఎకరాలకు 3,48,491 ఎకరాల్లో, ఖమ్మంలో 4,72,803 ఎకరాలకు 4,12,365 ఎకరాల్లోను, మల్కాజిగిరిలో 24,842 ఎకరాలకు 17,422 ఎకరాల్లో, మహబూబ్‌నగర్‌లో 3,53,271 ఎకరాలకు 2,94,511 ఎకరాలు, నారాయణ్‌పేట్‌లో 4,48,842 ఎకరాలకు 3,86,848 ఎకరాలు, గద్వాల్‌లో 3,12,958 ఎకరాలకు 2,13,692 ఎకరాల్లో, నల్లగొండలో 9,98,090 ఎకరాలకు 9,68,557 ఎకరాల్లో, సూర్యాపేట్‌లో 5,23,096 ఎకరాలకు 4,26,630 ఎకరాల్లో, భువనగిరి జిల్లాలో గత ఏడాది ఇదే సమయానికి 4,53,617 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఈ సీజనులో ఇప్పటి వరకూ 4,06,823 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వ్యవసాయ శాఖ వేసిన ప్రణాళికకు, వాస్తవంగా సాగైన విస్తీర్ణానికీ ఎక్కడా పొంతన లేకుండా పోయింది.

# కనకదుర్గ ఆలయ హుండీ లెక్కింపులు



హుండీ కౌంటింగ్ పరిశీలిస్తున్న ఆలయ ఈవో, చైర్మన్, పాలక మండలి సభ్యులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో సోమవారం ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీకృష్ణ, దేవదాయ శాఖ అధికారులు గ్రేడ్-1 ఈవో లోకేశ్వరి, గ్రేడ్-2 ఈవో ఘంటసాల శ్రీనివాస్, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది సమక్షములో నిర్వహించిన హుండీ లెక్కింపుల్లో 19 రోజులకు గాను రూ.3,12,45,632/-లు ఆదాయం సమకూరినది. బంగారు రూపకముగా 800 గ్రాములు, వెండి 6 కేజీల 600 గ్రాములు, విదేశీ కరెన్సీ రూపకముగా యుఎస్ఏ - 715 డాలర్లు, కెనడా - 210 డాలర్లు, ఆస్ట్రేలియా - 225 డాలర్లు, సింగపూర్ - 120 డాలర్లు, చైనా - 1000 యువాన్లు, ఇంగ్లాంగ్ - 10పౌండ్లు, మలేషియా - 23 రింగెట్లు, ఒమాన్-2.5 రియాల్, ఖతార్-142 రియాల్, స్వీడన్ - 120 క్రొనార్, యుఏఈ - 285 దిర్హమ్స్, కువైట్ - 1.75 దినార్లు, సౌదీ - 1 రియాల్ ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకమునకు విజయవాడ శ్రీరామచంద్రనగర్ వినాయక గుడి వీధికి చెందిన డా॥ఎన్ గోపిచంద్ దంపతులు కుటుంబ సభ్యులతో సహా రూ.1,11,116/-లు విరాళాన్ని ఆలయ అధికారి మధు'కు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ఉమాకాంత్ శర్మ అమ్మవారి చిత్రపటం, ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు మహారాష్ట్ర ఉప లోకాయుక్త సంజయ్ భాటియా ఐఏఎస్ దంపతులు రాగా, ఆలయ మర్యాదలతో ఆలయాధికారులు స్వాగతించి, శ్రీ స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితులు వేదాశీర్వచనం చేసి, ప్రసాదము, అమ్మవారి శేషవస్త్రము అందచేశారు.



చైర్మన్ రఘుమారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి దేవాలయ చైర్మన్‌గా నల్ల రఘుమారెడ్డి

**హైదరాబాద్ (సైదాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** చారిత్రక నేపథ్యం కలిగిన శ్రీ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్‌గా నల్ల రఘుమారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ టి.శేఖర్, ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్‌లు రఘుమారెడ్డిచే ప్రమాణ స్వీకారం చేయించి ధర్మకర్తల సమక్షంలో చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. అనంతరం రఘుమారెడ్డి మాట్లాడుతూ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి అత్యంత మహిమాన్వితుడని అన్నారు. చైర్మన్‌గా అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తానని, స్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కలిగిందన్నారు. దేవాలయ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. పాలక మండలి చైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, దేవాలయ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, ఛాతిరి మధుసాగర్, నారగోని శ్రీనివాస్ యాదవ్, గూడూరు మధుసూదన్‌రెడ్డి, చీర తిరుమలేష్, చేగోని సురేష్‌గౌడ్, బిల్లకంటి కిరణ్ కుమార్, బీసుకుంట్ల సతీష్‌గౌడ్, మేకల యాదగిరి, ముద్ద కళ్యాణ్ చక్రవర్తి, బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్, సంబరాజు శైలజ పాల్గొన్నారు.

## మారిన ధాన్యం టెండర్ల మార్గదర్శకాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ధాన్యం నిల్వలను వేలం వేసే ప్రక్రియలో మార్పులు చోటు చేసుకున్నాయి. టెండర్ల నిబంధనలకు సంబంధించిన మార్గదర్శకాలపై విమర్శలు రావడంతో వాటిలో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ధాన్యం పరిమాణం, బిడ్డర్ల వార్షిక లావాదేవీలు, నికర విలువను గణనీయంగా తగ్గింది. రాష్ట్రంలో నిల్వ ఉన్న ధాన్యంలో 25 లక్షల టన్నులను ఈ టెండర్ పద్ధతిన అమ్మకం చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం వాటిని ఆరు లాట్లుగా టెండర్లు పిలిచింది. అయితే ప్రస్తుతం మారిన నిబంధనలతో వాటిని 25 లాట్లుగా విభజించింది. అలాగే ఈ టెండర్ల ప్రక్రియలో పాల్గొనే సంస్థలకు 1,000 కోట్ల రూపాయల టర్నోవర్, నెట్ వర్త్ 100 కోట్ల రూపాయల ఉండాలనే నిబంధనలను సవరించింది. దీని ప్రకారం టెండర్లలో పాల్గొనే కంపెనీల వార్షిక లావాదేవీలు 200 కోట్ల రూపాయలు, బిడ్డర్ నెట్ వర్త్ 20 కోట్ల రూపాయలు ఉంటే సరిపోతుందని మార్పులు చేసింది. మారిన నిబంధనల నేపథ్యంలో ఈ నెల 14వ తేదీ వరకూ బిడ్డింగ్ దాఖలు చేసేందుకు గడువు విధించింది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు టెక్నికల్ బిడ్ తెరుస్తుంది. 16వ తేదీ ఉదయం 11 గంటలకు ఫైనాన్షియల్ బిడ్‌ను తెరుస్తుంది. వీటిల్లో ఎక్కువ బిడ్‌ను కోట్ చేసిన సంస్థకు టెండర్‌ను అప్పగించనుంది.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

## 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

### నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో ధర్నా

**హైదరాబాద్(ధర్నాచౌక్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తక్షణమే 25 వేల టీచర్ పోస్టు భర్తీకై నోటిఫికేషన్ విడుదల చేయాలని బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం ఐదు వేల పోస్టులు భర్తీ చేస్తామని విద్యాశాఖా మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రకటించటం అన్యాయమని, పీఆర్‌సీ కమిటీ రిపోర్ట్‌లో ఉన్న ప్రకారం తక్షణమే 25వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీచర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలలో ప్రతి సంవత్సరం టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నప్పటికీ మన రాష్ట్రంలో మాత్రం నామమాత్రంగా కొన్ని పోస్టులు భర్తీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి పాఠశాలకు కంప్యూటర్‌లు పంపించారు కానీ కంప్యూటర్ టీచర్‌లను మాత్రం నియమించలేదని, తక్షణమే నాలుగు వేల మంది కంప్యూటర్ టీచర్లను, ప్రతి పాఠశాలకు ఒక అసిస్టెంట్‌ను, ఒక స్వీపర్‌ను నియమించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మీద నిరుద్యోగులు ఆగ్రహంతో ఉన్నారని, తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని, లేనిపక్షం ఉద్యమం తీవ్రరూపం దాలుస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు వేముల రామకృష్ణ, అనంతయ్య, నందగోపాల్, రాజ్‌కుమార్, మోడి రాందేవ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీకి రూ.2 వేల కోట్లు

- బ్యాంకులకు నిధులు విడుదల చేసిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** లక్ష రూపాయల వరకూ పంట రుణాలు ఉన్న వారికి మాఫీ చేసే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా రుణ మాఫీ నిమిత్తం రాష్ట్ర ఆర్థిక శాఖ తాజాగా 2 వేల కోట్ల రూపాయలను బ్యాంకులకు విడుదల చేసింది. దీంతో సోమవారం నుండి రాష్ట్రంలోని బ్యాంకుల నుండి నేరుగా రైతుల ఖాతాల్లోకి రుణానికి సంబంధించిన మాఫీ సొమ్ము జమ అయినట్లు మొబైల్ ఫోన్లకు సమాచారం వస్తోంది. ఇప్పటికే పలువురు రైతుల ఖాతాల్లో జమ అయినట్లు సమాచారం రావడంతో వారంతా బ్యాంకులకు క్యూకడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు ఈ నెల 15వ తేదీ నాటికి లక్ష రూపాయల వరకూ ఉన్న పంట రుణాలను మొత్తంగా మాఫీ చేసే ప్రక్రియను పూర్తి చేసేందుకు ఆర్థిక శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్ష రూపాయల వరకూ పంట రుణాలు ఉన్న వారిలో దాదాపు 20 లక్షల మంది ఉన్నట్లు అంచనా. వీరికి పంట రుణాల మాఫీ నిమిత్తం సుమారు 11 వేల కోట్ల రూపాయల మేర విడుదల చేయాల్సి ఉంటుంది.

# జమిలి ఎన్నికలంటే విపక్షాలకు భయమెందుకు?

- ఒబిసి జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్



మహిళలకు కుట్టుమిషన్‌ల అందజేస్తున్న ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (సికిందరాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** జమిలి ఎన్నికలంటే ప్రతిపక్షాలు ఉలిక్కి పడుతున్నాయని ఒబిసి జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. సీతాఫల్‌మండిలోని మధురానగర్‌లో మేకల కీర్తి హర్షకిరణ్ ఆధ్వర్యంలో మహిళలకు కంప్యూటర్ శిక్షణ సెంటర్ ప్రారంభంతో పాటు కుట్టుశిక్షణ అనంతరం ఉచిత కుట్టుమిషన్‌ల పంపిణీ కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పలు బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని, ప్రత్యేక సమావేశాలు పెడితే ప్రతిపక్షాలు ఎందుకు బయపడుతున్నాయని ప్రశ్నించారు. జమిలి ఎన్నకల మీద విమర్శలు చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తమిళనాడు సీఎం కొడుకు తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని వ్యాఖ్యలు చేస్తే నోరు విప్పకపోవడం శోచనీయమని అన్నారు. ప్రతిపక్షాలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అన్ని ప్రశ్నించారు. ప్రధాని మోడీ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించారని, మహిళలకు ఆత్మగౌరవ నిలయాలుగా స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలబడే బీజేపీకి వచ్చే ఎన్నికల్లో తప్పకుండ పట్టం కడతారని అన్నారు. కార్యాకర్తలు అందరూ బీజేపీ విజయం కోసం కృషి చేయాలన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అధికారం రావడం ఖాయమన్నారు. మహిళలకు కంప్యూటర్ కోర్సు, కుట్టుశిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్న మేకల కీర్తిహర్షకిరణ్‌లను అభినందించారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, ప్రధానకార్యాదర్శి మేకల సారంగ పాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, విజయ్, హరి, నాగేశ్వర్‌రెడ్డి, కన్నాభిరామ్, శ్యాంసుందర్, భిక్షపతి యాదవ్, ఆకుల శ్రీనివాస్, రమేష్ ముదిరాజ్, పర్మ, దత్తు ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఎసిబికి పట్టుబడిన మహిళాఎస్ఐ, మరో కానిస్టేబుల్

## రూ.5వేలు లంచం తీసుకుంటూ దొరికిన వైనం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఓ మహిళ ఏఎస్ఐ మరో కానిస్టేబుల్ ఏసీబీకి చిక్కారు. ఈ సంఘటన సరూర్‌నగర్ మహిళ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐపిసి 498(ఏ) ప్రకారం నమోదైన కేసులో ఫిర్యాదుదారుడైన కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఈ కేసులో తన పేరును తొలగించాలని సరూర్‌నగర్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సరళ, హెడ్‌కానిస్టేబుల్ నరసింహాలను సంప్రదించాడు. నమోదైన కేసులో ఫిర్యాదుదారు పేరును ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని వారు రాముతో చెప్పారు. ఈ విషయంలో చాలా ఇబ్బందులు అవుతాయని ఇరువురి మధ్య చర్చ జరిగింది. అయితే ఈ కేసు విషయంలో హోంగార్డు రాము పేరును తొలగించేందుకు ఫిర్యాదుదారుడైన రామును రూ.5వేలు లంచం కావాలని ఏఎస్ఐ సరళ, హెడ్‌కానిస్టేబుల్ నరసింహ డిమాండ్ చేశారు. దీంతో తాను కూడా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తానని తననే నేరుగా డబ్బులు డిమాండ్ చేయడంతో హోంగార్డు రాము ఏసీబీ అధికారులను సంప్రదించి జరిగిన విషయాన్ని వెల్లడించారు. వెంటనే అప్రమత్తమైన ఏసీబీ అధికారులు ప్రణాళిక బద్ధంగా ఒక కవర్లో రూ.5వేల నగదును పెట్టి రాముకు అప్పగించగా అతడు సోమవారం మధ్యాహ్నం ఏఎస్ఐ సరళ, హెడ్‌కానిస్టేబుల్ నరసింహాకు ఆ కవర్‌ను ముట్టచెప్పాడు. ఏఎస్ఐ, కానిస్టేబుల్ కవర్ తీసుకున్న వెంటనే సిటీ రేంజ్ 1 ఏసీబీ బీఎస్పీ కే.శ్రీనివాస్‌రెడ్డి ఇతర బృందం వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గ్గా పట్టుబడ్డ ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు ఎసిబి అధికారులు తెలిపారు. ఏ ప్రభుత్వ శాఖ ఉద్యోగైన తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసి లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ 1064 కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

### నిందితుల్లో రాజస్థాన్ హోంగార్డు

### రూ.10 లక్షల విలువైన ఎండిఎంఎ జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల దందా ఆగడం లేదు. ఓవైపు గంజాయి, మరోవైపు ఇతర మాదకద్రవ్యాలు నిత్యం ఏదో ఒక చోట పట్టుబడుతూనే వుంది. ఈ క్రమంలో పశ్చిమ మండల పరిధిలో ఇద్దరు అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పది లక్షల రూపాయల విలువచేసే ఎండిఎంఎ మాదకద్రవ్యాన్ని, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. కాగా పట్టుబడ్డ ఇద్దరు స్మగ్లర్లలో ఒకతను రాజస్తాన్‌లో హోంగార్డుగా ఉద్యోగం చేస్తున్నాడని తేలింది. దీనికి సంబంధించిన వివరాలను పశ్చిమ మండల డిసిపి జోయల్ డేవిస్ సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తా న్‌లోని ప్రతాప్‌ఘర్‌కు చెందిన ప్రదీప్ శర్మ అలియాస్ కమల్ రానా (37) ప్రతాప్‌ఘర్ పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్నాడు. అయితే ఇతనికి ఏం పోయేకాలం దాపురించిందో తెలియదు కానీ కొంతకాలంగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో దిగి డబ్బులు సంపాదించసాగాడు.




అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న పశ్చిమ మండల డిసిపి జోయల్ డేవిస్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు తదితరులున్నారు

రాజస్తాన్‌లో కొందరు స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు లభించే ఎండిఎంఎ డ్రగ్స్‌ను ఖరీదు చేసి దానిని తెలంగాణలో తనకు నమ్మకంగా వుండే వారికి ఎక్కువ ధరకు అమ్మసాగాడు. ఈ క్రమంలో ఇతను రాజస్తాన్ నుంచి హైదరాబాద్‌కు పలుమార్లు వచ్చి ఎండిఎంఎ డ్రగ్స్ అ మ్మి దండిగానే సంపాదించాడు. కాగా ఇతని మిత్రుడు, అనుచరుడు కూడా అయిన కామారెడ్డిలోని బిచుకుందకు చెందిన మాతంవీర్ వీరేందర్ అలియాస్ వీరు (43)తో కలిసి పలుమార్లు తెలంగాణలో డ్రగ్స్ దందా నడిపాడు. ఈ క్రమంలో వీరు కూడా ఈ దందాలో మంచిగానే సంపాదించాడు. వీరు ఇటీవలే మాదాపూర్ పోలీసులకు డ్రగ్స్ కేసులో దొరికిపోగా ఇదే కేసులో ప్రదీప్ శర్మ పరారీలో వున్నాడు. కాగా కొన్ని నెలలుగా రాజస్తాన్‌లోనే వున్న ప్రదీప్ శర్మకు ఇటీవలే బెయిలుపై బయటకు వచ్చిన వీరు కొన్ని రోజుల క్రితం ఫోన్ చేసి తనకు అర్జంటుగా ఎండిఎంఎ డ్రగ్స్ కావాలని కోరాడు. దీంతో దీనిని తీసుకు ని సోమవారం నాడు హైదరాబాద్ వచ్చిన ప్రదీప్ శర్మ జూబ్లీహిల్స్‌లో తన మిత్రుడి కోసం కాపుకాశాడు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీ సులు, స్థానిక పోలీసులు మొదట ప్రదీప్ శర్మను పట్టుకున్నారు. అనంతరం అతన్ని విచారించగా వీరు కూడా దొరికిపోయాడు. వీరి వద్ద నుంచి 215 గ్రాముల ఎండిఎ ంఎ డ్రగ్స్‌తో పాటు ఎనిమిదిన్నర వేల రూపాయల నగదు, రెండు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ పది లక్షల రూపాయలుగా తేలింది. ఇద్దరు నిందితు లను తదుపరి విచారణ నిమిత్తం జూబ్లీహిల్స్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావుతో పాటు జూబ్లీహిల్స్ ఎసిపి హరిప్రసా ద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా 18 నుంచి 'హాలో మాల-చలో ఢిల్లీ'

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

**హైదరాబాద్(సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో 'హాలో మాల-చలో ఢిల్లీ' ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామని మాల మహానాడు జాతీయ కమిటీ తెలిపింది. 18 తేదీ నుంచి 22వ తేదీ వరకు పార్లమెంట్ ఎదుట మాల ఉద్యోగులు, మాల మేధావులు, మాల జర్నలిస్టులు, మాల కళామండలి, మాల న్యాయవాదుల ఫోరం, తదితర అనుబంధ సంఘాలు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపడతాయని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తెలిపారు. సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై రాజకీయ పార్టీలు తమ వైఖరిని మార్చుకోవాలని, ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడరాదని హెచ్చరించారు.

## కొందుర్గులో పృథ్వీగౌడ్ అంత్యక్రియలు

### తరలివచ్చిన బంధుమిత్రులు.. పాల్గొన్న గ్రామస్థులు

**కొందుర్గు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** హైదరరాబాద్‌లో అక్కను రక్షించబోయి ఉన్మాది చేతిలో కత్తిపోట్లకు గురై మృతి చెందిన గుండుమళ్ల పృథ్వీగౌడ్ (24) అంత్యక్రియలు సోమవారం సాయంత్రం కొందుర్గు అశ్రునాయనాల మధ్య కుటుంబ సభ్యులు నిర్వ హించారు. పృథ్వీగౌడ్ మరణ వార్త తెలుసుకొన్న గ్రామస్థులు, బంధుమిత్రులు సోమవారం ఉదయం నుంచే అతని ఇంటి వద్దకు చేరుకున్నారు. సోమవారం సాయంత్రం పృథ్వీగౌడ్ మృతదేహం కొందుర్గు రాగానే సైకో శివకుమార్‌ను వెంటనే ఉరితీయాలని లేదా ఎన్‌కౌంటర్ చేయాలని స్థానిక చౌరస్తాలో యువజన సంఘాలు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, యువకులు గ్రామస్తులు రాస్తారోకోచేసి బైఠాయించారు.

## రెండు రోజులు గడుస్తున్నా తెలియని మహిళ ఆచూకీ

### నాలాలో పడి ఉండవచ్చునని కుటుంబసభ్యుల అనుమానం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దామోదరం సంజీవయ్యనగర్‌లో నివసించే జి.లక్ష్మి (55) అనే మహిళ హఠాత్తుగా అదృశ్యం అయ్యింది. ఆదివారం ఆమె కూతురు సుజాత తల్లి వద్దకు వచ్చింది. తల్లి కనిపిం చక పోవటంతో ఖంగారు పడిన ఆమె పరిసరాలు వెతికినా ఫలితం లేకపోయింది. వంట ఇంట్లో స్టవ్‌పై అన్నం వుడుకుతూ ఉండటం, ఫోన్ చార్జింగ్ పెట్టి ఉండటం, తల్లి ఎంత సేపటికీ కనిపించకపోవటంతో కంగారు పడిన ఆమె సోదరి సునీతతో కలసి గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు లక్ష్మి నివసించే ఇంటి వెనుకాల గోడ కూలి ఉండటం, నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవటం, ఆమె కాలకృత్యాలకు అక్కడకే వెళ్తూ ఉండేదని తెలియటంతో ప్రమాదవశాత్తూ నాలాలో పడి పోయి ఉండవచ్చునని కుటుంబసభ్యులు, పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ లక్ష్మి కోసం ముమ్మరంగా గాలింపు ప్రారంభించారు. ప్రత్యేక డీఆర్ఎఫ్ సిబ్బందితో సోమవారం గాలించినప్పటికీ లక్ష్మి ఆచూకీ తెలియలేదు. స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పోరేటర్ రచనశ్రీ తదితరులు సంఘటనా స్థలిని పర్యవేక్షించి, ఆమె కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

## లారీ ఢీకొని విద్యార్థిని దుర్మరణం

### మరొకరికి తీవ్రగాయాలు



శివాని(ఫైల్)

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త** :ద్విచక్రవాహనంపై వెళుతున్న ఇద్దరు విద్యార్థినులను గుర్తుతెలియని లారీ ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ గణేశనగర్‌లో నివసించే తాండ శ్రీనివాస్ కుమార్తె శివాని (19), ఆమె స్నేహితురాలు సారిక(19) హబ్సిగూడలోని శ్రీమేధ డిగ్రీ కళాశాలలో బికాం చదువుకుంటున్నారు. సోమవారం కళాశాలకు వెళ్లి హబ్సిగూడ నుంచి ఉప్పల్‌లోని తిరిగి ఇంటికి ఇస్తుండగా ఉప్పల్ స్టేడియం మెట్రో స్టేషన్ వద్దకు రాగానే వెనుకనుంచి వచ్చిన గుర్తు తెలియని లారీ ఢీకొట్టి వెళ్లినట్లు తెలిపారు. దీంతో వాహనంపై కిందపడిన శివాని అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువతికి తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గాయపడిన సారికను యశోద ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ కోసం గాలిస్తున్నామని ఎస్ఐ శంకర్ తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

# పోర్ట్‌సిటీ పాఠశాలలో అంగరంగ వైభవంగా జరిగిన కృష్ణాష్టమి వేడుకలు

విజయనగరం రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

పోర్ట్‌సిటీ పాఠశాలలో కృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రీ ప్రైమరీ నుంచి రెండో తరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక, మీరాబాయి వేషాధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా మిగిలిన తరగతి విద్యార్థులకు సంగీత,ం నృత్యం, వక్తృత్వం, వ్యాసరచన తదితర విషయాలపై పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కృష్ణాష్టమిని ఎందుకు జరుపుకుంటారో, దాని ప్రత్యేకతపై విద్యార్థులు చక్కగా వివరించారు. కొంతమంది విద్యార్థులు ఉట్టి సంబరంలో పాల్గొని అందరినీ ఆకర్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ కె.ఎ.పి రాజు (శివ) మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో కృష్ణుని ప్రత్యేకత వేరని, తల్లులకు బాలకృష్ణుఇగా, చిన్నవారికి చిలిపి కృష్ణునిగా, స్త్రీలకు గోపిగా వల్లభునిగా, పెద్దలకు గీతాకారునిగా ఇలా ప్రతి ఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువ ఉండాటని, అందుకే కృష్ణుని జన్మదినం అంటే మన ఇంట్లో మనిషి పుట్టిన రోజు అన్నంత ఘనంగా నిర్వహించుకుంటామని శ్రీకృష్ణునిపై చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ రోయినాఖాన్, డైరెక్టరు మదు, అశోక్, నీలిమ వేషధారణలో పాల్గొన్న చిన్నారులను, వివిధ పోటీలలో బహుమతులు పొందిన చినానరులను ప్రశంసించారు.



# బిగ్ కన్ఫ్యూజన్- బిగ్ డిబేట్

విజయనగరం, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త ప్రతినిధి)

విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో క్యాడర్ బిగ్ కన్ఫ్యూజన్‌తో సతమతమవుతోంది. పార్టీ హై కమాండ్‌తో పాటు స్థానిక అగ్ర నేతల తీరులో క్లారిటీ లేకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల మైండ్ బ్లాంక్ అయిపోతోంది. అధికారికంగా అదితి గజపతి రాజు ఇప్పటికీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా కొనసాగుతూనే ఉన్నారు. కానీ పార్టీ కార్యక్రమాల్లో మాత్రం ఆమె ధోరణి 'అతిథి' లాగానే ఉంది గానీ ఫుల్ టైమర్ లాగా లేదనేది తెలుగు తమ్ముళ్ళ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్న టాక్. ఇదే నిజం కూడా. ఆమె వ్యవహార శైలి కూడా దీనికి బలం చేకూరుస్తున్నట్లుగానే ఉంది. అడపా దడపా క్యాడర్ మధ్యకు రావడం, పార్టీ కార్యక్రమాల్లో కొన్నింటిలో పార్టిసిపేట్ చేస్తూ మరి కొన్నింటికి డుమ్మా కొడుతున్నారు. ఆమె క్యాడర్ మధ్య ఉన్నంత కాలం అశోక్ గజపతి రాజు బంగ్లాకే పరిమితమయ్యారు. అప్పుడప్పుడూ తప్పించి నియోజకవర్గంలో ఆయన కనిపించలేదు..తన వాయిస్ వినిపించలేదు. ఈ నేపథ్యంలో కారణాలేమైనా కావచ్చు. అదితి గజపతి రాజు ఉన్నట్టుండి మళ్ళీ సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిపోయారు..అశోక్ గజపతి సడన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఇటీవల ఆయన విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న కార్య క్రమాలన్నింటిలోనూ దర్శనమిస్తున్నారు. తన గళం వినిపిస్తూనే ఉన్నారు.ఇదే క్యాడర్‌ను కన్ఫ్యూజన్ లోకి నెట్టేస్తోంది. నియోజకవర్గ పార్టీ యాక్టివిటీస్‌లో కాసేపు అతిది గజపతి రాజు, మరి కాసేపు అశోక్ గజపతి రాజు ఏంటో అర్థం గాక తెలుగు తమ్ముళ్ళు మల్లగుల్లాలు పడుతున్నారు. తండ్రీ కూతుళ్ళలో ఎవరిది గెస్ట్ ఎప్పియరెన్సో తెలియక, తెలుసుకోలేక,ఎవర్నీ అడగలేక, ఈ మ్యూజికల్ చైర్ ఆటేంటో అర్థం గాక తెలుగు తమ్ముళ్ళతో పాటు తెలుగు అన్నయ్యలు కూడా జుత్తు పీక్కుంటున్నారు. జిల్లా కేంద్రంలో, అందులోనూ అశోక్ గజపతి రాజు స్వంత నియోజకవర్గంలోనే ఇన్ని లుకలుకలున్నాయని, వీటినే సరిదిద్దుకోలేని వాళ్ళు మనల్నేం ఉద్ధరిస్తారని కాస్తో, కూస్తో రాజకీయం తెలిసిన వాళ్ళంతా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. రాజకీయం బాగా అవపోసన పట్టిన ఉద్దండులైతే మాత్రం ఇంట గెలిచి రచ్చ గెలవాలని ముక్తాయింపునిస్తున్నారు. నియోజకవర్గ పార్టీలో ఇలా ఎందుకు జరుగుతోందీ అని అనడిగిన ప్రశ్నకు ఆ పార్టీ నాయకులు చెబుతున్న ఆన్సర్..జిల్లా నాయకుడిగా, పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడిగా అశోక్ గజపతి రాజు విజయనగరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని. అదే హోదాలో ఆయన ఇతర నియోజకవర్గాల్లో ఎందుకు కనిపించడం లేదూ అనడిగిన ప్రశ్నకు మాత్రం ఆ పార్టీ నేతలు సరైన సమాధానం చెప్పలేకపోతున్నారు.

## రోజుకో ప్రచారం-క్యాడర్‌లో విచారం

అసలే క్యాడర్ సతమతమవుతుంటే ఇది చాలదన్నట్లు బంగ్లాలోని ఒకరిద్దరు భట్రాజులు రోజుకో లీక్ వదులుతున్నారు. అదితి గజపతి రాజే పోటీ చేస్తారని కాసేపు, కాదు కాదు..అశోక్ గజపతి రాజు పోటీ చేస్తారని మరి కాసేపు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. వచ్చే ఎన్నికలు రాజకీయంగా వైసీపీకి, తెలుగుదేశం పార్టీకి లైఫ్ అండ్ డెత్ ఇష్యూ కాబట్టి ఈసారి మాత్రం ఖచ్చితంగా అశోక్ గజపతి రాజే అసెంబ్లీకి పోటీ చేస్తారని ఇటీవల జరుగుతున్న ప్రచారం. అదితి గజపతి రాజైతే మాత్రం ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామికి సరైన పోటీ ఇవ్వలేరని సర్వత్రా బహిరంగంగానే వెల్లడవుతున్న అభిప్రాయం. ఈ నేపథ్యంలోనే పార్టీ హై కమాండ్ కూడా అశోక్ గజపతి రాజు అభ్యర్థిత్వం వైపే మొగ్గు చూపుతున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. నిత్యం కార్యకర్తలు, నాయకులతో మమేకమవుతున్న వాళ్ళకే దిక్కులేని రోజులివి. మంచైనా, చెడైనా పరామర్శిస్తూ, కనిపించినప్పుడల్లా పలకరిస్తూ పదో పరకో చేతిలో పెడితే తప్ప పట్టించుకోని కలికాలమిది. ఇలాంటి పరిస్థితుల్లో ఇష్టం వచ్చినప్పుడు ఉన్నానని, కష్టంగా ఉన్నప్పుడు రాలేనన్నట్టు వ్యవహరించే అదితి లాంటి వాళ్ళని ఓటర్లు గానీ క్యాడర్ గానీ ఎందుకు ఆదరిస్తుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. అలాగే, తనకు అసెంబ్లీకి పోటీ చెయ్యాలనే ఆసక్తి లేదని, ఎంపీగా పోటీ చేస్తానని అశోక్ గజపతి రాజు అంటున్నారని కూడా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం. 2019 ఎన్నికల తర్వాత విజయనగరం తప్పించి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని ఏ ఇతర నియోజకవర్గంలో కూడా అశోక్ గజపతి రాజు పెద్దగా కనిపించలేదు. అలాంటిది ఆయన మళ్ళీ ఎంపీగా పోటీ చేస్తే గెలుపు అవకాశాలు ఎంత వరకూ ఉంటాయనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. అంతే కాకుండా, అదితి గజపతి రాజు, అశోక్ గజపతి రాజు కాపు సామాజిక వర్గానికి చెందిన సువ్వాడ వనజాక్షి, కిమిడి కళా వెంకట రావుల పట్ల వ్యవహరించిన తీరుని ఆ సామాజిక వర్గానికి చెందిన వాళ్ళు ఇంకా మర్చిపోలేదు. ఈ పరిస్థితుల్లో అశోక్ గజపతి రాజు ఎంపీ అభ్యర్థిత్వాన్ని కాపు సామాజిక వర్గం బలంగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ప్రజలు గానీ పార్టీ నాయకులు గానీ పట్టించుకునే పరిస్థితే లేదనేది తెలుగుదేశం పార్టీలోనే బలంగా వ్యక్తమవుతున్న టాక్.

## స్టిక్కర్ల గోల

నియోజకవర్గ పార్టీలో ఏం జరుగుతోందో, తండ్రీ కూతుళ్ళిద్దరిలో ఎవరు అసెంబ్లీకి పోటీ చేస్తారో తెలియక తెలుగు తమ్ముళ్ళు సతమతమవుతుంటే, ఇది చాలదన్నట్లు మరో తంతుని తెరమీదకి తీసుకొచ్చారు కొంత మంది ఔత్సాహికులు. ఆ మధ్య బంగ్లా నుంచి అశోక్ గజపతి రాజు, అదితి గజపతి రాజు కలిసి ఉన్న స్టిక్కర్లను బయటకు వదిలారు. తమ్ముళ్ళు, అన్నయ్యలు వీటిని తమ సెల్ ఫోన్లకి, ద్విచక్ర వాహనాలకు అంటించాలని కూడా ఉచిత సలహా ఇచ్చారు.గడప గడపకీ కార్యక్రమంలో భాగంగా వైసీపీ నాయకులు జగన్ ఫొటో ఉన్న స్టిక్కర్‌ని ఇంటింటికీ అతికించినప్పుడు అవహేళన చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు తమ దాకా వచ్చేసరికి సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిపోయారు. ఈ స్టిక్కర్ల గోల ఏంటో అర్థం గాక తెలుగు తమ్ముళ్ళు తమలో తాము నసిగారు.సన్నాయి నొక్కులు నొక్కారు.

## హై కమాండ్‌పై తమ్ముళ్ళ అసహనం

తమ పార్టీ హై కమాండ్ పరిస్థితి గజ ఈతగాడు గెడ్డలో పడి కొట్టుకుపోయిన చందంగా ఉందని తెలుగు తమ్ముళ్ళు బాహాటంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ పార్టీలో ఇంత జరుగుతుంటే బాబు త్రయం (చంద్రబాబు, లోకేష్, అశోక్ గజపతి ) నోరు విప్పి ఏదీ స్పష్టంగా చెప్పరేంటని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఛత్రపతి సినిమాలో ప్రభాస్ డైలాగ్‌లా ' వాడు పోతే వీడు-వీడు పోతే వాడు ' అనే చందంగా రాజకీయం చేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అదితి గజపతి క్యాండెట్ అయితే ఇంత మెజార్టీతో గెలుస్తామని, అశోక్ గజపతి అయితే కాస్త తక్కువ మెజార్టీతో గెలుస్తామని వైసీపీ నేతలు హేళనగా మాట్లాడుతున్నా పార్టీ హై కమాండ్ విజయనగరం నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితుల్ని చక్కదిద్దకపోవడం, పట్టించుకోనట్టు మౌనంగా ఉండడం పట్ల తెలుగు తమ్ముళ్ళతో పాటు అన్నయ్యలు కూడా గుర్రుగా ఉన్నారు.కనీసం ఇప్పటికైనా స్పందించి ఈ డబుల్ గేమ్‌కి తెర దించాలని హై కమాండ్‌ని కోరడంతో పాటు పరిస్థితిని చక్కదిద్దకపోతే గత ఎన్నికల ఫలితాలే రిపీట్ అవడం ఖాయమని కూడా హెచ్చరిస్తున్నారు.

# సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రీయ పోషణ మహ్




పార్వతీపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రీయ పోషణ్ మహ్ సెప్టెంబర్ 30వరకు నిర్వహించడం జరుగుతుందని జిల ఆల కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. రాష్ట్రీయ పోషణమహ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యవాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు, గర్భిణీస్త్రీలు, శిశువులు, బాలలు, కిశోర్ బాలికలు తదితర వర్గాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. సుపోషిత్ భారత్, సాక్షరభారత్, సశక్త భారత్' శీర్షికన రాష్ట్రీయ పోషణ మహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. శిశువులకు తల్లి పాలు, అదనపు ఆహారం అందించడం, పౌష్టికాహారం పెంపొందించడం, రక్తహీనత వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. పౌష్టికాహారంపై అవగాహన కార్య్కమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. పౌష్టికాహారం తయారీ విధానం, చిరు ధాన్యాలు వినియోగం ఉపయోగాలు తెలియజేయడం జరుగుతుందని ఆయన అనానరు. రక్తహీనత పరిస్థితులు తెలుసుకొనుటకు చినానరులకు, గర్భిణీలకు, పునరుత్పత్తి దశలో ఉన్న మహిళలు వివరాలు తెలుసుకొనుటకు మురికివాడలు, ఇతర ప్రాంతాలలో శిబిరాలను అవశ్యకత తెలియజేయడం వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు.

## వినతుల పరిష్కారమే లక్ష్యం

జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని జిలా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సోమవారం జరిగే జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. శాఖలవారీగా వచ్చిన వినతులను సత్వర పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, ఐటిడె ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావులతో కలిసి ్రజలు ఆర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పలు సామాజిక వ్యక్తిగత అంశాలపై 90 ఆర్జీలు అందజేశారు. ఈ కార ్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.జగన్నాథరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయగౌరి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఎస్.కోట మండల ఒక్కటే పోలీస్ సర్కిల్

శృంగవరపుకోట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త




త్వరలో ఎస్.కోట మండల ఒక్కటే పోలీస్ సర్కిల్ (అర్బన్)గా ఏర్పడనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎస్.కోట సర్కిల్ పరిధిలో ఎస్.కోట, జామి, వేపాడ ఎల్.కోట మండలాలున్నాయి. గతంలో కొత్తవలస మండలం కూడా ఎస్.కోట సర్కిల్ పరిధిలో ఉండేది తరువాత కొత్తవలస మండలంను ఒక్కటే పోలీస్ సర్కిల్ (అర్బన్)గా ఏర్పాటు చేశారు. దీంతో ఎస్.కోట సర్కిల్ పరిధిలో కొత్తవలసను మినహాయిస్తూ ఇక మిగతా నాలుగు మండలాలను కూడా యధావిధిగా ఎస్.కోట పోలీస్ సర్కిల్‌లోనే ఉంఆరు. ఇక కొత్తవలస లాగా ఎస్.కోట మండలంను కూడా ఒక్కటే ప్రత్యేక సర్కిల్ (అర్బన్)గా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అలాగే మిగతా లక్కవరపుకోట, జామి, వేపాడ మండలాలకు కలిపి మరోక సర్కిల్‌గా ఏర్పాటు చేయనున్నారు. ఎస్.కోట సర్కిల్‌కు సంబంధించి ఒక సిఐ (అర్బన్) ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నారు. అలాగే మిగతా మూడు మండలాలకు సంబంధించి ఏర్పాటు చేయనున్న రూరల్ సర్కిల్ పరిధిలో అంటే రూరల్ సిఐను ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఎస్.కోట సర్కిల్ పరిధిలో ప్రతి ఏటా 300 పైగా కేసులు నమ ఒదు కావడం దీంతో ఒకపక్క కేసుల దర్యాప్తులలో అంతరాయాలు, ఆలస్యం కేసులు ఎక్కడికక్కడ ఏళ్ళ తరబడి పెండింగ్‌లలో ఉండిపోవడం అలాగే మరోపక్క భారీ స్థాయిలో గంజాయి కేసులు నమోదు కావడం ఇలా పలు విధాలుగా ఎస్.కోట సర్కిల్ పరిధిలో భారీగా కేసులు నమోద పెండింగ్‌లో పడిపోతున్నట్లు తెలుస్తోంది. అదే ఎస్.కోటను ప్రత్యేక సర్కిల్‌గా అలాగే మిగతా మూడు మండలాలు కలిపి మరోక రూరల్ సర్కిల్‌గా ఏర్పాటు చేస్తే నమ ఒద్దైన కేసులలో దర్యాప్తు వేగవంతంగా జరగడం పురోగతి పెండింగ్ కేసులు తగ్గుతాయనే ఉద్దేశ్యంతో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక సర్కిల్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తుంది. అయితే ఒక్క ఎస్.కోటను ప్రత్యేక సర్కిల్‌గా ఏర్పాట చేయడమే కాకుండా జిల్లాలో ఉన్న వివిధ హెవీ పోలీసు సర్కిల్‌ను కూడా విభజించి మరోక ప్రత్యేక అర్బన్, రూరల్, సర్కిల్‌గా ఏర్పాటు చేయనున్నారని సమాచాంర. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు కూడా పోలీసు ఉన్నతాధికారులు దృష్టికి వెళిళనట్లు తెలిసింది. మరి త్వరలో ఎస్.కోట ప్రత్యేక పోలీస్ సర్కిల్ (అర్బన్)గా ఏర్పడనున్నట్లు సమాచారం.

# ఒంటరి వృద్దులకు 12 రకలా నిత్యావసర సరుకులు పంపిణీ




కొత్తవలస, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలో స్థానిక తుమ్మికాపల్లి గ్రామంలో ఫర్ ద ఫీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విశ్వనాథ్ హరికుమార్ ఆద్వర్యంలో 39 మంది ఒంటరి వృద్దులకు 12 రకాల నిత్యావసర సరుకులు పంపణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తవలస మండల డిప్యూటీ తహశీల్దార్ రమేష్, తమ్మికాపల్లి సర్పంచ్ కొండలరావు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ హరి చేస్తున్న సేవ కార్యక్రమాలు ఎప్పటినుంచో చూస్తున్నారని చిన్న వయస్సులో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని ట్రస్టు బిల్డింగ్ కట్టుకోవడానికి స్థలం గతంలోనే అడిగారని ఈ విషయమై మా పై అలధికారి తహశీల్దార్‌కి వినయపూర్వకంగా తెలియజేసి వచ్చే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. అదేవిధంగా డిసెంబర్‌లో నా కొడుకు పుట్టిన రోజు సందర్భంగా 40 మంది వృద్దులకి కూడా నిత్యావసర సరుకులు అందిస్తానని అన్నారు. తుమ్మికాపల్లి సర్పంచ్ విరోతి కొండలరావు మాట్లాడుతూ హరి చేస్తున్న సేవలు మరువలేనివని ఎన్నో మందికి సేవా కార్యక్రమాలు చేశారని అనాధ వృద్దులకు దహన సంస్కారాలు, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, వృద్దులకు నిత్యావసర సరుకులు చేయడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ మా తుమ్మికాపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకొస్తున్నారని మాటలతో కొనియాడారు. చైర్మన్ హరికుమార్ మాట్లాడుతూ ఈ రోజు ట్రస్టు సభ్యురాలు విశ్వనాథ అనురాధ పుట్టినరోజు సందర్భంగా 20 మంది ఒంటరి వృద్దులకు సహాయం అందించారని అదేవిధంగా మిగతా 19 మందికి కూడా ట్రస్టు సభ్యులు సహకారంతో అందించామని అన్నారు. ట్రస్టులో వృద్దులు సంఖ్య పెరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా వచ్చి ట్రస్టులో సభ్యులుగా చేరి సహాయ సహకారాలు అందిస్తారని కోరారు. ఈ కార ్యక్రమంలో ట్రస్టు ట్రెజరర్ శ్రావణ్‌కుమార, వైస్ చైర్మన్ సంతోష్‌కుమార్, సభ్యులు, దర్మ గణేష్, బుజ్జి, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశం నేత మీసాలను పరామర్శించిన నాగార్జున



గరివిడి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని కోనూరు మాజీ ప్రాదేశిక సభ్యులు, దేశంనాయుకుడు మీసాల సూర్యనారాయణను జిలా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున పరామర్శించారు. సూర్యనారాయణ ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు ఈ నేపథ్యంలో సోమవారం నాగార్జున, క్షతగాత్రుడు సూర్యనారాయణను పరామర్శించి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సూచనలు చేశారు. నాగార్జునతో పాటు దేశం నాయకులు పైలబలరాం, వెంపడాపు రమణమూర్తి, మహంతి రమణమూర్తి, సారేపాక సురేష్‌కుమార్ ఎజ్జిపురపు సత్యం, తదితరులు మీసాలను పరామర్శించారు.

# ఆదివాసి గిరిజన సంస్థ సమస్యలు పరిష్కరించాలి

పాచిపెంట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త




ఆదివాసి గిరిజన సమస్యలు పరిష్కరిం చడానికి ఈ అవగాహన సదస్సు ఎంతో దోహద పడుతుందని ఎంపిడివో పార్వతి అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఆదివాసీ గిరిజనులు సమావేశం ఆదివాసి గిరిజన రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఆమె అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు గిరిజన సర్పంచ్ సింహచలం, మండల తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధరలు నియంత్రించాలి



పార్వతీపురం రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం పార్టీ విమర్శించింది. సీపీఎం పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం నాడు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా పెరిగే ధరలకు హద్దే లేదా ఏలిన వారికి బుద్దే లేదా ధరలు తగ్గించలేని ప్రభుత్వం ఒక ప్రభుత్వమా సిగ్గు సిగ్గు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వంట గ్యాస్ బండ ధర 400 రూపాయలకే ఇవ్వాలని, నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించాలని రేషన్ బండ్ల ద్వారా వంట నూనె, పంచదార, కందిపప్పు ఇవ్వాలని, ఇఎల్ఆర్ రద్దు చేసి కరెంటు కోతలు నిలిపివేయాలని ఇవి తమ సీపీఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అనంతరం మండల తహశీల్దార్ శివన్నారాయాణకి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గొర్లె వెంకటరమణ, మండల బాద్యులు బంటు దాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు వాకాడ ఇందిరా, పట్టణ కమిటీ రెడ్డి శ్రీదేవి, పాకల సన్యాసిరావు, బి.సూరిబాబు, సంబాన ఉమా, పడాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






























## ఒలింపియాడ్ పరీక్షలో విద్యార్థినుల ప్రతిభ

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



సిమ్స్ ఒలింపియాడ్ జాతీయ పోటీ పరీక్షలో సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. 4వ తరగతి చదువుతున్న కొన్న కళ్యాణి జాతీయ, రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు కైవసం చేసుకుంది. అలాగే ఇదే పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న రేఖల చందన జాతీయ, రాష్ట్రస్థాయిలో ఏడో ర్యాంకు దక్కించుకుంది. వీరిద్దరికి ముందురోజు ఆదివారం విజయనగరం గురజాడ పబ్లిక్ పాఠశాలలో ఒలింపియాడ్ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా నగదు బహుమతి, అవార్డులు ప్రధానం చేశారు. ఈమేరకు ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు, వారి తల్లిదండ్రులకు సోమవారం స్థానిక పాఠశాలలో సన్మానం చేశారు. అలాగే విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావుకు కూడా ఘనంగా సన్మానించి గురబ్రహ్మ అవార్డు ప్రదానం చేశారు. ఒలింపియాడ్ పోటీ పరీక్షలో చక్కని ప్రతిభ కనబర్చిన పై విద్యార్థినిలకు మండల విద్యాశాఖ అధికారులు జె.చిన్నవాడు, డి.అర్జునుడు, పాఠశాల ఒలింపియాడ్ కోఆర్డినేటర్ ఎల్.వెంకటరమణ, ఉపాధ్యాయులు కె.ఆనందరావు, నరసింహమూర్తి, హరిప్రసాద్, ఎల్.వి.రమణ, మయూరి, రోజారమణి, భవాని, సిమ్మన్న రజని, సుధాకృష్ణ, పావని అభినందనలు తెలిపారు.

## లబ్బ పొలంబడిలో నీమాస్త్రం తయారీ, ఉపయోగాలపై రైతులకు అవగాహన

కొత్తూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన లబ్బలో ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో41వ వారం వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. ఈవారం పొలంబడి జరుగుతున్న పొలంలో ఎటువంటి తెగుళ్లు లేవని అలాగే వాతావరణం అనుకూలంగా ఉండడంతో ప్రతి ఒక్కరైతు తమ వ్యవసాయ క్షేత్రాల్లో వీడింగ్ చేసుకోవాలని రైతులకు మాస్టర్ శిక్షకులు సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఇచ్చిన సలహాలు, సూచనలు మేరకు రైతులు పొలాల్లో లైన్ సోయింగ్ చేయడం పట్ల ఎంటి సూర్యనారాయణ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్షేత్రాల్లో వీడింగ్ చేయడం వలన పిలకలు పెరుగుతాయన్న సమాచారాన్ని రైతులకు వివరించారు. అదే విధంగా ప్రతి ఒక్క రైతు నీమాస్త్రం పిచికారి చేయాలని సూచిస్తూ నీమాస్త్రం తయారీ, ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. వీటితో పాటు ప్రతి ఒక్కరైతు రాజీలేని సూత్రాలు ఒక ఎకరానికి పక్షి స్థావరాలు 10నుంచి 12, జిగురు పూసిన పసుపు పల్లాలు 10, లింగాకర్షక బుట్టలు4, జీవమృతం కవర్లు 2, అలానే గట్ల పైన కూరగాయలు, ఆకుకూరలు, తీగజాతి, రక్షకపంటలు ఎర పంటలు వంటివి వేసుకోవాలని తద్వారా గట్లపైన వేసిన పంటలు ద్వారా అదనపు ఆదాయం వస్తుందని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఎంసిఆర్‌పిలు జనార్ధన, రాములమ్మ, జగన్, ఈసిఆర్‌పి సంజీవరావు, ఐసిఆర్‌పిలు ఎస్.వెంకటరావు, మోహిని ఆనందరావు, ధనలక్ష్మి, రవణమ్మలతో పాటు పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు తప్పుడు మస్టర్లు

ఆమదాలవలస, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



దూసిపేట గ్రామంలో ఉపాధిహామీ పథకం కూలీల్లో మస్టర్లు తప్పుడు లెక్కలు వేస్తున్నారని గతంలో గుంటూరులో ఉన్న సామాజిక తనిఖీ బృందానికి ఫిర్యాదు చేసినట్లు ఉపాధిహామీ కూలీలు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఆరు రోజులు పని చేస్తే 5 రోజులు, ఐదు రోజులు పని చేసిన కూలీలకు 4 రోజులు, 4 రోజులు పని చేసిన వారికి3 రోజులు, 3 రోజులు పని చేసిన వారికి 2 రోజులు ఇలా తప్పుడు మస్టర్లు నమోదు చేసి అవినీతికి పాల్పడినట్లు గ్రామస్తులు సోమవారం జరిగిన సామిజిక తనిఖీ బృందం ఎదుట కూలీలు తమ గోడు వెలిబుచ్చారు. అలాగే మస్టర్లు కూడా దిద్దుబాటు చేసి పేఆర్డర్లపై తక్కువ డబ్బులు వేయడంవల్ల ఉపాధి కూలీలు కొన్ని దినములు వేతనం కోల్పోవడం జరిగిందన్నారు. ఈ తనిఖీ బృందంతో తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు కూలీలు విమర్శిస్తున్నారు.

## ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు కృషి

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామానికి కనీస మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలంలో సోమవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కలివరం పంచాయతీ పరిధిలోని ఫీర్ సాహెబ్‌పేట గ్రామంలో సుమారు 30 లక్షల నిధులతో మరియు ముద్దాడపేట గ్రామంలో సుమారు 32 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. సుమారు 68.71 లక్షల నిధులతో తమ్మయ్యపేట గ్రామంలో సుమారు 61.75 లక్షల నిధులతో కలివరం గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ ద్వారా పనులు యుద్ధప్రతిపాదికన అధికారులు పూర్తి చేస్తున్నారని ఆయన అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం పూర్తి చేసిన గ్రామాలకు కనీస వసతులు కల్పనకు 20లక్షలు చొప్పున కేటాయించామన్నారు. ఆ గ్రామ పరిధిలో చేపట్టిన పనులకు నిధులను వినియోగించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మానుకొండ వెంకటరమణ, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, స్థానిక సర్పంచ్ టొంపల ఉమా, స్థానిక నాయకులు తమ్మినేని వేణు, గురుగుబెల్లి గిరి, పైడి మురళి, కంచరాపు రమేష్ తదితర వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతుల మీదుగా సచివాలయ భవనం ప్రారంభోత్సవం

కొత్తూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



గ్రామ సచివాలయాల ద్వారానే ప్రజల సమస్యలు సత్వర పరిష్కారం సాధ్య పడతాయన్నదే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ముఖ్య లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం మండలంలోని ప్రధాన కూడళ్లలో ఒకటైన మెట్టూరు బిట్ 2 పరిధిలో ఇటీవల నూతనంగా నిర్మాణమైన సచివాలయ సముదాయ భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పంచాయతీ స్థాయిలోనే ప్రజలకు అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసారన్నారు. ప్రజలకు సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం లేకుండా పక్కా భవనాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సంగతి అందరికీ తెల్సిందేనన్నారు. ఇందులో భాగంగా మండలంలోని మెట్టూరు బిట్ 2 గ్రామం నందు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 40లక్షల రూపాయల నిధులతో నూతనంగా భవనాన్ని నిర్మించినట్లు ఆమె తెలిపారు. ప్రజల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన సచివాలయ భవనాన్ని సేవలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. అంతకుముందు మెట్టూరు బిట్2 గ్రామస్తులు సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యే రెడ్డి శాంతికి గజమాలతో స్వాగతం పలకడం విశేషం. కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ మండల వైకాపా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, గండివలస ఆనందరావు, ముక్కా రాంబాబు, ఎద్దు హరిదాసు, తిర్లంగి కృష్ణమోహన్‌తో సహా వైకాపా ముఖ్య నేతలు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయ సిబ్బంది పెద్దఎత్తున హాజరయ్యారు.

## విధ్యుత్ సమస్యలు పరిష్కరించండి

### జిల్లాపరిషత్ ఛైర్మన్ విజయసాయిరాజు

కవిటి, సెప్టెంబరు4ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ముఖ్యముగా ఉద్దానంలో ప్రాంతంలో నిత్యం ఉన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలంటూ జిల్లాపరిషత్ ఛైర్మన్ విజయసాయిరాజు సోమవారంనాడు విశాఖపట్నంలోగల ఏపి ఈపిడిసిఎల్ కేంద్ర కార్యాలయంలోగల ఛైర్మన్ పృథ్వితేజ్-ఐఎఎస్ అధికారిని అలానే ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యప్రతాప్‌ను కలిసి వినతిపత్రం అందిస్తూ సమస్యలు వివరించారు.ప్రకృతి విపత్తులతో నిత్యం విద్యుత్ సమస్యలతో అల్లాడుతూ సుదీర్ఘం ఎన్నో విద్యుత్ సమస్యలు పేరుకు పోయి ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలని కోరారు.కవిటిలో కొత్తగా మంజూరు అయిన విద్యుత్ సబ్‌స్టేషన్ తక్షణమే నిర్మాణం చేపట్టాలని కోరారు.అలానే ఈదుపురంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయాలని కోరారు.ఉద్దానంలో నిత్యం గుబురుగా పెరిగిన చెట్లవల్ల విద్యుత్ సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని వాటి నివారణకు కన్సిల్ట్ కండక్టర్లు మరియు వైర్లను ఏర్పాటు చేయాలంటూ కోరారు.అలానే ఇచ్ఛాపురం నియోజకవర్గంలో అనేక విద్యుత్ సమస్యలను వివరించి వాటిని తక్షణమే పరిష్కరించాలంటూ

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు మంత్రి వెంకటరాజు ఎంపిక

పాతపట్నం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షలో శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మోడల్ స్కూల్‌లో ఇంగ్లీష్ పి.జి.టిగా విధులు నిర్వహిస్తున్న మంత్రి వెంకటరాజు జిల్లాస్థాయిలో ఆంగ్ల ప్రావీణ్య పరీక్షలో మొదటి స్థానంలో నిలిచి, ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె.వి.రత్న కుమారి తెలిపారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం కొరకు ఎంపిక కాబడిన వెంకటరాజును ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రసాదరావు, పాఠశాల టీచింగ్ సిబ్బంది, నాన్‌టీచింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాస్థాయి అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మోడల్ స్కూల్ పాతపట్నం ఉంచి ఉపాధ్యాయుడు ఎంపిక కావడంతో మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సచివాలయ భవనంను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే శాంతి

హిరమండలం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఎన్నో రోజులుగా బిల్లులు అందక ప్రారంభోత్సవానికి నోచుకోని మండలంలోని కొండ రాగోలు సచివాలయ నూతన భవనాన్ని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభోత్సవం చేశారు. 40లక్షల రూపాయలతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన కొండ రాగోలు గ్రామ సచివాలయం భవనంను స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల లోపే సచివాలయం భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, మిగతా ఎలాంటి ప్రభుత్వ భవనాలు అయినా తొందరగా నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈమె వెంట వైఎస్సార్ సీపీ నాయకులు అందవరం వెంకట్‌సురేష్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగపల్ల చిన్నారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎంపీడీఓ బి.శైలజ, సర్పంచ్ మూకళ్ల చిన్నయ , అల్లు శంకరరావు, కృష్ణారావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సర్పంచ్ గోవిందరావుకు సన్మానం

బూర్జ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



బూర్జ మండల పరిధిలో గల పెద్దలంకాం పంచాయతీ సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన కాగితాపల్లి గోవిందరావును సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జెడ్పీటీసీ బెజ్జపురం రామారావు దుశ్శాలువతో సన్మానించారు. ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, సర్పంచ్ ఎగ్గ అనురాధ, వైస్ ఎంపీపీ కర్ణపు కృష్ణంనాయుడు, సర్పంచ్ భూరి శ్రీరామ్మూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అడ్డంగి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని గొట్టిపల్లి సెగ్మెంట్ ఎంపీటీసీ సవర సుశీక భర్త అడ్డంగి గిరిజన గ్రామ పంచాయతీ సర్పంచ్ సవర కృష్ణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్న సంగతి అందరికీ తెల్సిందే. అయితే ఆదివారం రాత్రి ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో అడ్డంగి పంచాయతీ దుఃఖసాగరంలో మునిగిపోయింది. సోమవారం సర్పంచ్ అంత్యక్రియ యాత్రకు గిరిజన తండాలు పోటెత్తాయి. ఇదిలా ఉండగా విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం అడ్డంగి సర్పంచ్ స్వగ్రామమైన దిగువ ముల్లెలగూడ గ్రామానికి చేరుకుని సర్పంచ్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి జరిగిన విషయం గురించి చింతిస్తూ ఆమె తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతుడు సర్పంచ్ కుటుంబాన్ని కలిసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణతో పాటు పలువురు వైకాపా నేతలు కూడా ఉన్నారు.

## పెరిగిన ధరలు తక్షణమే తగ్గించాలి

బూర్జ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను తారాస్థాయికి చేర్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు కె.నాగమణి డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట వారు ధర్నా చేశారు. అనంతరం ప్రజా సమస్యలపై డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది యువత నిరుద్యోగంతో బాధపడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అలాగే విద్యుత్ చార్జీల బిల్లు ముట్టుకుంటేనే షాక్ కొడుతున్నాయని, నిరుపేదలు విద్యుత్ బిల్లులు చెల్లించలేక చీకట్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ చార్జీలుకూడా తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆమెతో పాటు సిఐటియు నాయకులు, కార్యకర్తలు, బాధితులు ఉన్నారు.

## మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆరుగురు ఎంపిక

వీరఘట్టం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

వీరఘట్టం మండలంలో రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో ఆరుగురిని ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపికచేసింది. వీరందరూ సెప్టెంబర్ 5వ తేదీ గురుపూజోత్సవం సందర్భంగా ఆయా వేదికల్లో గౌరవ పురస్కారాన్ని అందుకోనున్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా మండలంలోని చిట్టపుడివలస గ్రామ పాఠశాలకు చెందిన చాకేటి రాంబాబు ఎంపికయ్యారు. అలాగే జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా నీలానగరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గుంట్రెడ్డి రవిప్రసాద్, బిటివాడ హైస్కూల్ నుంచి ఏ.కేశవరావు, ఎం.రాజపురం నుంచి వి.దేవరాజు, బొడ్లపాడు నుంచి వి.రాంబాబు, నీలానగరం హైస్కూల్ నుంచి గణిత ఉపాధ్యాయులు ఎస్.సతీష్‌లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరందరికీ సెప్టెంబర్ 5వ తేదీన గురుపూజోత్సవం సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సత్కరించనున్నారు. వీరి ఎంపిక పట్ల మండలంలోని పలువురు విద్యావేత్తలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ వర్గాలు ప్రత్యేకంగా అభినందనలతో ముంచెత్తారు.

## సరస్వతి దేవి విగ్రహానికి కళారూపం

వంగర, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం ఆవరణలో ఉన్న సరస్వతిదేవి విగ్రహానికి తుది మెరుగులు తీర్చిదిద్దారు. ఎంఆర్‌సి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న డి.తవిటినాయుడు తన సొంత నిధులతో విగ్రహానికి మెరుగులు దిద్దించారు. ఈ విగ్రహానికి మండలం తలగాం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు చింతాడ అప్పన్నదొర (బుజ్జి మాస్టారు) విగ్రహానికి తుదిమెరుగులు దిద్దారు. ఈయన ఒక టీచరే కాక, ఇలాంటి ఎన్నో విగ్రహాలకు రంగులు దిద్ది, రంగుల మాస్టర్ టీచర్‌గా వంగర మండలంలో పేరు ఉంది. విగ్రహాలను తీర్చిదిద్ది, హంగులు దిద్దడంలో ఆయన ఒక దిట్టని చెప్పాలి. వీరు ఇరువురిని ఎంఈఓ వై.దుర్గారావు అభినందనలు తెలిపారు. ఇందులో ఎంఆర్‌సి ఎంఐఎస్ కోఆర్డినేటర్ డి.కిరణ్, అటెండర్ పారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం జారీ చేసిన 117 జీఓను వెంటనే రద్దు చేయాలి

వంగర, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబరు 117 రద్దు చేసి పాఠశాలల విలీనం నిలుపుదల చేయాలని సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్‌మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన వంగర మండల ఎపిటిఎఫ్ సంఘ సభ్యత్వ కాంపైనింగ్‌లో భాగంగా మండలంలో అరసాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్‌మోహన్, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీరాములునాయుడు, రామకృష్ణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఉమా మహేశ్వరరావు, పి.శ్రీకర్, రేగిడి మండల ప్రధాన కార్యదర్శి ఎల్.రామకృష ; ఎన్.శ్రీనివాసరావు, జె.కామరాజు, వాసుదేవరావు, మండల శాఖ కార్యదర్శి ఎం.రామప్పడు హాజరయ్యారు.

## ఇసుక తవ్వకాలను అడ్డుకున్న టీడీపీ కాపుచైర్మన్

సంతకవిటి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



సంతకవిటి మండలంలోని తమరాం గ్రామంలో మరల యధేచ్ఛగా మొదలుపెట్టిన అక్రమ ఇసుక త్వకాలను అడ్డుకున్న తెలుగుదేశంపార్టీ నాయకులు, మాజీ తూర్పు కాపు చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు. మండలంలో నాయకులు, గ్రామస్తులు ఎంత చెప్పినా వారి పని వారిదే అని మండిపడ్డారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## కొత్తూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

కొత్తూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త




నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి, ఉద్యోగాలు ఇవ్వాలి, కరెంట్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో కొత్తూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగినట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన రోజురోజుకి నిత్యావసర వస్తువుల ధరలు అదుపు లేకుండా ఆకాశాన్నంటుతున్నాయన్నారు. రూ.450 ఉన్నగ్యాస్ ధర రూ.1200లకు పెరిగిందన్నారు. కాయగూరలు, పప్పులు, నూనెలు 50శాతం వరకు పెరిగాయి. సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాల పేరుతో మోదీ జాబ్‌క్యాలెండర్ పేరుతో జగన్ ప్రభుత్వాలు యువతకు తీవ్ర అన్యాయం చేసాయన్నారు. కేంద్రంఠ కుమ్మక్కై రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై లేనిపోని భారాలు వేయడం సరియైన విధానం కాదన్నారు. దళితులకు, గిరిజనులకు 200 యూనిట్లు వరకు ఇచ్చే ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెడుతుందన్నారు. ప్రజలపై ప్రభుత్వాలు మోపుతున్న భారాలపై గత నెల 30నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రజలు వద్ద నుంచి సంతకాల సేకరణ, సచివాలయాల్లో వినతులు, అర్జీలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలను వీటిపై కదిలించేందుకు సిపిఎం కృషి చేసిందని ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలను మరింత తీవ్ర తరం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ధర్నా అనంతరం కొత్తూరు మండల తహశీల్దార్ ఎం.చక్రవర్తికి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నిమ్మక అప్పన్న, టి.తెల్లన్న, రామయ్య, సురేష్, దుర్గారావు, మోహన్ పాల్గొన్నారు.

## వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయి

### -సన్న బియ్యం మాటేమిటి? -టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్

ఆముదాలవలస, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



అన్ని రంగాల్లో సర్వనాశనం చేసిన వైసీపీ ప్రభుత్వం ఇంటికి పోవడానికి రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ జిల్లా అధ్యక్షులు కూనరవికుమార్ అన్నారు. సోమవారం రామచంద్రాపురం పంచాయతీ పొన్నంపేటలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మంచి చేస్తామని జగన్మోహన్‌రెడ్డి నమ్మబలికి మోసగించారని విమర్శించారు. సన్నబియ్యం అందిస్తానని నమ్మించి మహిళలకు మోసగించి దొడ్డు బియ్యం అందించారని దుయ్యబట్టారు. అన్ని వర్గాల వారిని మోసం చేసి ముఖ్యంగా మహిళలను నిలువునా ముంచేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో 12 లక్షలకోట్లు అప్పులు చేసి కనసీ మౌళిక వసతులైన రహదారి, సామన్యునికి గృహం, ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వాన్ని ఉంచడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని గీత, బోయిన సునీత, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, ఎండ అప్పలనాయుడు, ఇప్పిలి సూర్యారావు, కోటేశ్వరరావు, బొడ్డేపల్లి గౌరీపతిరావు, కోరుకొండ వెంకటరమణ, గొర్లె సూర్యం, అన్నెపు భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## భూరీసర్వేలో సమస్యలు పరిష్కారం

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన భూరీసర్వేలో సమస్యలు పరిష్కారమవుతున్నాయని రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. సోమవారం మండలంలోని వాంగ్రాడ గ్రామంలో సుమారు 40లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయం చిన్నబమ్మిడి ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారు 61లక్షలతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులు నిమ్మాడలో సుమారు కోటి 85లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం నిమ్మాడ పిహెచ్‌సి దగ్గరలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్రిటిష్‌పాలనలో జరిగిన భూసర్వే అనంతరం వంద సంవత్సరాలు తర్వాత ఇంత వరకు ఏ ప్రభుత్వాలు చేయని పని శాశ్వత కార్యక్రమం ఈ ప్రభుత్వంలో చేపట్టడం జరిగిందని సమస్యల పరిష్కారంతో పాటు గొడవలకు కూడా తావు లేకుండా రైతుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా భూపత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయుడు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మరోసారి ప్రజలకు మోసం చేయడానికి ఇదొక ఎత్తుగడ అన్నారు. ప్రజలకు ఉపయోగపడే శాశ్వతమైన పని వారు అధికారంలో ఉన్నప్పుడు చేపట్టలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని దానికి 12,800 కోట్లు రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. నిమ్మాడ గ్రామంలో వైసీపీకి ఓటు ఉన్నప్పటికి గ్రామానికి ఎన్నో సంక్షేమ పథకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ మూడు పంచాయతీల్లో జాయింట్ కలెక్టర్‌తో సమస్యలపై సమావేశం త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి నర్తు రామారావు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి, కోటబొమ్మాళి, నందిగాం ఎంపీపీలు రోణంకి ఉమామల్లేశ్వరరావు, శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్కరోజా రామకృష్ణారెడ్డి, సీనియర్‌నాయకులు అన్నెపు రామారావు, మెండ తాత, మెండ అసిరినాయుడు, ప్రజలు, అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## వివాహితపై లైంగిక దాడి

రాజాం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

రాజాం మండలం గెడ్డవలస గ్రామానికి చెందిన మహిళపై అదే గ్రామానికి చెందిన బురాడ వెంకటరావు అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో చొరబడి నా భార్యపై లైంగిక దాడికి పాల్పడ్డాడని, ఆమె భర్త నరసింహులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా రాజాం పట్టణ సిఐ కె.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు నుంచి జారిపడి వృద్ధుడు మృతి



బూర్జ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని లక్కుపురం పంచాయతీ పనుకుపర్తి గ్రామానికి చెందిన మక్క దుర్గారావు (74) అనే వృద్ధుడు ఆదివారం సాయంత్రం రైలులో ప్రయాణిస్తుండగా జారిపడి అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం దుర్గారావు విశాఖపట్నంలో ఉన్న తన కుమార్తె వద్దకు రైలులో వెళ్తుండగా ఆముదాలవలస దూసి మధ్యలో ఈ ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని జిఆర్‌పి ఎస్సై శ్రీనివాసరావు ఇచ్చిన సమాచారం మేరకు మృతదేహాన్ని సోమవారం గుర్తించి పోస్టుమర్టాం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆయన అకాలమరణంతో పనుకుపర్తి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే అదే గ్రామం, అదే కుటుంబానికి చెందిన మక్కా రామారావు (48) అనే వలస కార్మికుడు విజయవాడలో మృతి చెందగా సోమవారం తన స్వగ్రామమైన పనుకుపర్తి గ్రామానికి మృతదేహాన్ని తీసుకు వచ్చారు. ఈయన ఉపాధి కోసం విజయవాడ వెళ్లారు అక్కడ అకాల మరణం చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం

కవిటి, సెప్టెంబరు4ప్రభాతవార్త



మండలం నెలవంక గ్రామములో ఇటీవల అగ్నిప్రమాదంలో పీత బైరమ్మ ఇళ్ళు పూర్తిగా కాలిపోయింది, ఈ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డున పడింది. పరిస్థితిని తెలుసుకున్న ఇచ్చాపురం గ్రామానికి చెందిన రాజు, బొండాడ మహేష్, శ్రీను రెడ్డి, హేమరాజులు సంయుక్తంగా పదివేల రూపాయిల ఆర్థిక సహకారం సోమవారంనాడు అందించారు. ఈ కార్యక్రమములో సిఆర్‌పి బాగ తులసిలతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.




# నం.1 ర్యాంకు కోల్పోయిన స్వియాటెక్

## జెలెనా ఓస్టాపెంకో చేతిలో వరుస సెట్లలో ఓటమి

**న్యూయార్క్:** యుఎస్‌ఓపెన్‌లో మరో సంచలనం రికార్డయింది. మహిళల టెన్నిస్‌లోప్రపంచనంబర్‌వన్ పోలండ్‌స్టార్ ఇగా స్వియాటెక్ ఓటమి పాలయింది.జెలెనా ఓస్టాపెంకో చేతిలో వరుస సెట్లలో ఓడిన ఆమె ప్రపంచనంబర్‌వన్ ర్యాంకును కోల్పోయింది. ఈ ర్యాంకును బెలారస్ టెన్నిస్ క్వీన్ ఆరీనా సబలెంక సొంతంచేసుకుంది. అగ్రస్థానం కోల్పోయినందుకు స్వియాటెక్ ఎంతో బాధపడుతోంది. యుఎస్ ఓపెన్‌లో రౌండ్‌ఆఫ్ 16లో జెలెనా, స్వియాటెక్‌లు పోటీపడ్డారు. ఈ మ్యాచ్‌లో మంచి జోరుమీద కనిపించిన స్వియాటెక్ 3-6 తేడాతో తొలిసెట్‌ను గెలిచింది. కానీ తర్వాత రెండుసెట్లను 6-3, 6-1 తేడాతో జెలెనా నెగ్గింద.ఇ ఇలా వరుసగా సెట్లు కోల్పోయిన స్వియాటెక్ మ్యాచ్ ఓటమి పాలయింది. ఈ ఓటమితో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకును కూడా కోల్పోయింది. ఈర్యాంకు తనకు చాలా గొప్పదని, అది కోల్పోయినందుకు బాధగా ఉందని వెల్లడించింది. త్వరలోనే మరింత బలంగా తిరగొస్తానని ప్రకటించింది. అదేసమయంలో మరోస్టార్ కరోలిన్ వోజ్నియాకీని యుఎస్ సంచలన స్టార్ కోకోగాఫ్ చిత్తుచేసింది. ఈ మ్యాచ్‌లో 6-3, 3-6, -61 తేడాతోకోకో గెలిచి ముందంజవేసింది. ఈ విజయంతో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. క్వార్టర్స్‌లో స్వియాటెక్‌ను ఓడించిన జెలెనాను కోకోగాఫ్ ఢీకొడుతోంది. పురుషుల సింగిల్స్ విభాగంలోప్రపంచ రెండో ర్యాంకర్ జొకోవిచ్ ముందంజలో ఉన్నాడు. క్రొషిన్ ఆటగాడు బోర్నా గోజోపై ఆధిపత్యంతో ఉన్న జోకో 6-2, 7-5, 6-4 తేడాతో విజయం సాధించాడు. ఆతడితోపాటు పదవ సీడ్ టియాఫో తొమ్మిదవ సీడ్ టేలర్‌ఫ్రిట్జ్‌కూడా ముందంజవేసారు. క్వార్టర్‌లో ఫ్రిట్జ్, జోకోవిచ్ తలపడతారు.

# లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లోకి క్రికెట్ ఎంట్రీ!



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ క్రీడల్లోక్రికెట్‌నుచేర్చాలని ఒలింపిక్స్ కమిటీ తీవ్రంగా పరిశీలిస్తోంది. 2028లో లాస్‌ఏంజెల్స్‌లో నిర్వహించే ఒలింపిక్స్‌కోసంముంబయిలో సుమారు 100 మంది ఐఒసి సభ్యులు సమావేశం అయి ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈనెల 8వ తేదీ స్విట్జర్లాండ్‌లోని లౌసన్నేలోఐఒసి కార్యవర్గ సభ్యుల భేటీలోనే దాదాపు తుదినిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. దీనితో ఐఒసి అధ్యక్షుడు థామస్ బాచ్‌కూడా పాల్గొంటారు. దీనినే ఐఓసీ ముంబయి సమావేశంలో ప్రవేశపెడతారు. క్రికెట్‌తోపాటు ఒలింపిక్స్‌లోస్థానం కోసం పోటీపడుతున్న క్రీడల్లో ఫ్లాగ్‌ఫుట్‌బాల్, కరాటే, కిక్‌బాక్సింగ్, బేస్‌బాల్ సాఫ్ట్‌బాల్, లాక్రోస్, బ్రేక్‌డ్యాన్సింగ్; స్క్వాష్, మోటార్ స్పోర్ట్‌లు వంటివి ఉన్నాయి. ఒలింపిక్స్‌లో కొత్తక్రీడల ప్రవేశంపై ఐఒసి మాజీ మార్కెటింగ్ రైట్స్ డైరెక్టర్ మిచెల్‌పేన్ మాట్లాడుతూ పరిస్థితులు పరిశీలిస్తేక్రికెట్ ఒలింపిక్స్‌లో చేరడం ఖాయమనే చెప్పారు. అమెకరికాలోక్రికెట్ అభిమానులసంఖ్యపెరుగుతున్నట్లు గుర్తుచేసారు. ఇప్పటికే కొన్ని పెద్ద టెక్‌సంస్థలు మేజర్‌లీగ్‌లోభారీగా పెట్టుబడులుపెట్టాయని అన్నారు. 2032లో ఆస్ట్రేలియాలో ఒలింపిక్స్ జరగనున్నాయి. అక్కడ క్రికెట్ అతిపెద్దక్రీడ అనిమిచెల్ అన్నాడు. అక్కడిబ్రిస్బేన్ నగరంలో ంక్రికెట్‌కు పెద్దసంఖ్యలో ఫ్యాన్స్ ఉన్నారన్నాడు. లాస్‌ఏంజెల్స్ నిర్వహణ కమిటీ అధిపతి కెసి వాస్సెర్మాన్‌కూడా క్రికెట్‌లోని ఆర్థిక అవకాశాలను అందిపుచ్చుకుంటారని వెల్లడించారు. దక్షిణాసియా, ఇండియాలోని భారీ క్రికెట్‌మార్కెట్‌ను దక్కించుకోవాలని ఐఓసి చూస్తున్నట్లు మిచెల్‌చెప్పారు. ప్రపంచంలో ఒలింపిక్స్ అతితక్కువగా ప్రభావంచూపించే ప్రదేశాలు ఉపఖండంలోని భారత్; పాకిస్థాన్‌లుమాత్రమేనన్నారు. దీనివల్లక్రికెట్‌ను ఒలింపిక్స్‌లోచేరిస్తే అక్కడి ఫ్యాన్స్‌కూడా ఆసక్తి చూపిస్తారన్నారు. మరోవైపు భారత్‌లో 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు బిడ్‌దాఖలుచేయాలని చూస్తోంది. ప్రస్తుతం ఆరంభదశలోనే ఉంది. 1900 సంవత్సరంలో చివరిసారిగా క్రికెట్‌ను ఒలింపిక్స్‌లో నిర్వహించారు. దీనిలోబ్రిటన్ ఫ్రాన్స్ స్వర్ణపతకంకోసం పోరాడితే బ్రిటన్ విజేతగా నిలిచింది.

# తండ్రి అయిన జస్‌ప్రీత్‌బుమ్రా



**ముంబయి:** టీమిండియా స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా తండ్రి అయ్యాడు. ఆతడి భార్య సంజనా సోమవారం పండంటి మగబిడ్డకు జన్మనించింది. బుమ్రా తన కుమారుడిపేరును సైతం వెల్లడించాడు. తన బుల్లి బుమ్రాకు అంగద్ జస్‌ప్రీత్‌బుమ్రాగా పేరుపెట్టినట్లు వెల్లడించాడు. మా చిన్న కుటుంబం పెరిగింది. మేం మా లిటిల్‌బాయ్ అంగద్‌జస్‌ప్రీత్ బుమ్రానను ఈప్రపంచంలోకి స్వాగతించాం. మాజీవితంలో సరికొత్త అధ్యాయం ప్రారంభం అయిందని జస్‌ప్రీత్ సంజన పేర్లతో సందేశాన్ని సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. తనభార్యతోకలిసి చిన్నారి చేతిని పట్టుకున్న ఫోటోను బుమ్రా ఫ్యాన్స్‌తో పంచుకున్నాడు. బుమ్రాన్యూస్‌తో పలువురుక్రికెటర్లు, మాజీలు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. సూర్యకుమార్,అజింక్యా రహానె, దినేశ్‌కార్తీక్ తదితరులు విషెస్ చెప్పినవారిలో ఉన్నారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడిన అనంతరం బుమ్రా తిరిగి స్వదేశానికి వచ్చేసాడు. తన భార్య ప్రసవ సమయంలో ఆమె వద్దనే ఉండేందుకు బుమ్రా వచ్చాడు. మళ్లీ ఈనెల 10నుంచి సూపర్‌ఫోర్‌దశతో బుమ్రా జట్టులోకి చేరుకుంటాడు. బుమ్రా సంజనా గణేశన్ ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. ఇద్దరు 2021 మార్చి15న వివాహంచేసుకున్నారు.

# రవిచంద్రన్ అశ్విన్ అంటే ఎంతో ఇష్టం

## చెస్‌గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద



**చెన్నై:** చెస్‌ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద తనకు క్రికెట్‌లో రవిచంద్రన్ అశ్విన్ అంటే ఎంతో ఇష్టం అన్నాడు. తాను ఎంతో ఇష్టపడే చెస్‌తోపాటు క్రికెట్‌ను కూడా ఫాలో అవుతానని చెప్పాడు. టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంటే ఎంతో ఇష్టమని అన్నాడు. ఫిట్‌నెస్ గోల్స్, ఆహార అలవాట్లుకూడా వెల్లడించిన ప్రజ్ఞాన్ ఆటపై ఏకాగ్రతను పెంచుకోడంకోసం యోగా ధ్యానంచేస్తానని చెప్పాడు. గేమ్ ఆడేందుకు ముందు భారతీయ ఆహారం తీసుకుంటానని, నాకు మన వంటలే ఇష్టమని, ముఖ్యంగా అమ్మచేసిన ఇంటిభోజనం ఎక్కువ ఇష్టపడతానని ప్రజ్ఞానందచెప్పాడు. ఢిల్లీలోప్రధానిని కలవడం తనకు మధురక్షణాలని, ఆయనతో మాట్లాడుతున్నపుడు కంగారుగా ఉన్నా ప్రధాని నాతో చాలా సాధారణంగా ఉన్నారని, నాశిక్షణ, మానాన్న ఉద్యోగం తదితర అంశాలపై అడిగిన ప్రధాని కొన్ని సలహాలుకూడా ఇచ్చారన్నారు. నాకు అండగా నిలిచినందుకు ప్రధానికి కృతజ్ఞతలని చెప్పాడు. ఇకచెస్ ఫిడే విజేత కార్ల్‌సన్ అజేయుడేమీ కాదని, మానసికంగా, శారీరకంగా బలంగా ఉన్నందువల్లనే ఎక్కువ ఓటములు లేకుండా స్థిరంగా విజయాలు సాధిస్తున్నట్లు చెప్పాడు. చెస్‌లో నేనింకా సాధించాల్సింది చాలా ఉందని, ప్రపంచకప్‌లో ప్రదర్శన తొలి అడుగు మాత్రమేనని, ఛాంపియన్‌షిప్ నెగ్గాలంటే మానసికంగా శారీరకంగా బలంగా ఉండాలని అన్నాడు.

# కోహ్లీఫ్యాన్స్‌పై గంభీర్ మళ్లీ సీరియస్!



**పల్లెకేలే:** ఆసియాకప్ 2023లోభాగంగా భారత్‌నేపాల్‌జట్లమధ్య మ్యాచ్ సందర్భంగా మళ్లీ రగడ మొదలయింది. మ్యాచ్‌మధ్యలో కోహ్లీ అభిమానులు భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్‌నున ఆటపట్టించేప్రయత్నంచేసారు. మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించిన సమయంలో గంభీర్ మైదానంనుంచి కామెంట్రీ బాక్స్‌వైపు వెళుతుండగా కొందరు కోహ్లీ కోహ్లీ అంటూ అరిచారు. దీనితో చిర్రెత్తుకొచ్చిన గంభీర్ కోహ్లీ ఫ్యాన్స్‌కు తన చేతి మధ్యవేలును చూపించి వారి తిక్క కుదిర్చాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్‌గా మారింది. దీనితో కోహ్లీ ఫ్యాన్స్‌తోపాటుక్రికెట్‌ఫ్యాన్స్‌కూడా గంభీర్‌ను తప్పుపడుతున్నారు. ఓ మాజీ క్రికెటర్గఆ పార్లమెంటుసభ్యుడిగా గంభీర్ ఇలా దిగజారి ప్రవర్తించడం సరికాదని మండిపడుతున్నారు. కోహ్లీపై కోపం ఉంటే ఇలా అభిమానులపై చూపించడం సరికాదన్నారు. అభిమానులు హద్దులు దాటితే మాజీక్రికెటర్‌గా హుందాగా ఉండాలని పోస్టులు పెట్టారు. ఆసియాకప్ టోర్నీకి గౌతమ్ గంభీర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. తొలిమ్యాచ్‌లో కోహ్లీ ఔట్ అయిన తారును గంభీర్ తప్పుపట్టాడు. చెత్తషాట్‌తో వికెట్ పారేసుకున్నాడని విమర్శించాడు. ఈకామెంట్స్ నేపథ్యంలోనే గంభీర్ కనిపించగానే కోహ్లీఫ్యాన్స్ కాస్త రెచ్చిపోవడంతో గంభీర్ మధ్యవేలును చూపించి వారిని గేలిచేసాడు.

# నేపాల్ టీమ్‌కు 'అర్ణ'బీర్స్ బంపరాఫర్



**పల్లెకేలే:** ఆసియాకప్ 2023 లో సూపర్ ఫోర్‌దశకు వెళ్లా లంటే తప్పక గెలిచే మ్యాచ్‌కోసం నేపాల్‌రెడీ అవుతోంది. ఈమ్యాచ్‌కోసం సిద్ధం అవుతున్ననేపాల్ టీమ్‌కు ఒక కంపెనీ బంపరాఫర్ ఇచ్చింది. నేపాల్‌కు చెందిన అర్ణబీర్‌కంపెనీ ఈప్రకటన చేసింది. టీమిండియాతో మ్యాచ్‌లోనేపాల్ బౌలర్లు వేసే ప్రతి వికెట్‌కు లక్షరూపాయలు నజరానా ప్రకటించింది. ఇలా కేవలం బౌలర్లకే కాదు బ్యాటర్లకు మంచి ఆఫర్ ఇచ్చింది. టీమిండియా బౌలర్లు వేసే ఏబంతిని సిక్సర్ బాదినా ఒక్కో సిక్సర్‌కు లక్ష బహుమతి ఇస్తామని చెప్పింది. అలాగే ఫోర్ బాదితే 25 వేలు నజరానా వెల్లడించింది. దీనివల్ల ప్లేయర్లు మరింత మోటివేట్ అవుతారని అర్ణ బీర్స్ ప్రకటించింది. అయితే ఈమ్యాచ్‌కు వర్షం ముప్పుకూడా ఉంది. భారత్‌పాక్ మ్యాచ్‌లాగే సగం మాత్రమే జరిగేలా ఉంది.

# భారత్ ప్రాజెక్టుల్లో అమెజాన్ ఫండ్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్‌లో ప్రకృతి ఆధారిత ప్రాజెక్టుల్లో ప్రాథమికంగా మూడు మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సోమవారం ప్రకటించింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ప్రకృతి ఆధారిత ప్రాజెక్టులకు కేటాయించిన 15 మిలియన్ల డాలర్ల నుంచి వీటిని వెచ్చించనున్నట్లు తెలిపింది.



తొలి ప్రాజెక్టులో భాగంగా పశ్చిమ కనుమల్లో జీవవైవిధ్య సంరక్షణకు కృషి చేస్తున్న 'సెంటర్ ఫర్ వైల్డ్‌లైఫ్ స్టడీస్'తో కలిసి పనిచేయను న్నట్లు అమెజాన్ వెల్లడించింది. భారత వన్య ప్రాణ జాతుల్లో 30శాతం పశ్చిమ కనుమల్లోనే ఉన్నట్లు పేర్కొంది. ఆసియా పులులు, ఏనుగుల్లో అత్యధికంగా ఈ ప్రాంతంలోనే ఉంటున్నట్లు గుర్తుచేసింది. అలాగే 'వైల్డ్ కార్బన్' కార్యక్రమం కోసం సిడబ్ల్యూఎస్‌కు ఒక మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపింది. దీని ద్వారా పళ్లు, కలపతో పాటు ఔషధ గుణాలున్న చెట్లను నాటి, సంరక్షించేలా రైతులకు సాయం అందించనున్నట్లు వివరించింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతం భారీ అడవులు, విలువైన కోస్తా తీరాలకు నెలవని పేర్కొంది. కానీ ఈ ప్రాంతం పర్యావరణ మార్పులు, జీవజాతులు అంతరించిపోవడం, నేలసారం కోల్పోవడం వంటి దుష్ప్రభావాలకు అధికంగా లోనవుతోందని తెలిపింది. వీటన్నిటి నుంచి ఈ ప్రాంతాన్ని సంరక్షించడం కోసం పెద్దఎత్తున ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని చెప్పింది. అలాగే క్షేత్రస్థాయి ప్రణాళికలు కూడా అవసరమని తెలిపింది. ఈ రెండు స్థాయుల్లో అమెజాన్ పెట్టుబడులు పెడుతుందని పేర్కొంది.

# 'నజారా'లో జెరోధా పెట్టుబడులు!

**ముంబై, సెప్టెంబరు 4:** స్టాక్ మార్కెట్ ప్రపంచంలో అనేక మంది పెట్టుబడిదారులను ప్రభావితం చేసిన వ్యక్తి రాకేష్ ఝున్‌ఝున్ వాలా.అందుకే ఆయన బిగ్‌బుల్‌గా మంచి గుర్తింపును పొంది, లక్షల మంది పెట్టుబడిదారులకు మార్గదర్శిగా నిలిచారు. గేమింగ్ కంపెనీ నజారా టెక్నాలజీస్ షేర్లు సోమవారం భారీగా పెరిగాయి. బిఎస్‌ఇలో కంపెనీ షేర్లు 10శాతానికి పైగా లాభపడి 839.15 రూపాయలకి చేరుకున్నాయి. నజారా టెక్నాలజీస్ షేర్ల ధర పెరుగుదల వెనుక ప్రముఖ దేశీయ బ్రోకరేజ్ సంస్థ జెరోధా సహ వ్యవస్థాపకులు నిఖిల్, నితిన్ కామత్ నజారా టెక్నాలజీలో తమ పెట్టుబడి వాటాను పెంచుకుంటున్నారు. గేమింగ్ కంపెనీలో ఝున్‌ఝున్ వాలా కుటుంబానికి దాదాపు 9.96 శాతం వాటా ఉంది. కొత్తగా నజారా కంపెనీలో నిఖిల్, నితిన్ సోదరులు 100 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. దీనికి సంబంధించి ఒక్కో షేరును 714 రూపాయల చొప్పున మొత్తం 14,00,560 షేర్లను జారీ చేసేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపినట్లు నజారా టెక్నాలజీస్ సెప్టెంబరు 4న ప్రకటించింది. అయితే ఈ షేర్లు కామత్ అసోసియేట్స్ అండ్ ఎన్‌కెస్క్వేర్‌లకు జారీచేయబడతాయి. జెరోధా వ్యవస్థాపకులు కొనుగోలు చేసిన షేర్లకు ఆరు నెలల లాక్-ఇన్ పీరియడ్ ఉంది. అంటే ఈ కాలంలో వారు తాము కొనుగోలు చేసిన వాటాలను విక్రయించటానికి కుదరదు. కామత్ ఇప్పటికే నజారా టెక్నాలజీస్‌లో దాదాపు ఒకశాతం వాటాను కలిగి ఉన్నారు. తాజాగా చేసిన పెట్టుబడితో కంపెనీలో వీర పెట్టుబడి 3.5 శాతానికి పెరగనుంది. గడచిన ఆరు నెలల కాలంలో నజారా టెక్నాలజీస్ కంపెనీ షేర్లు మార్కెట్లో 59శాతం మేర ర్యాలీని నమోదు చేశాయి.



# గ్రీన్ టెక్నాలజీతో పెట్రోడీజిల్ వినియోగం తగ్గింపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** సాంప్రదాయ ఇంధనాలపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు వాహనాల్లో ఎలక్ట్రిక్, హైబ్రిడ్, ఫ్లెక్స్-ఫ్యుయెల్ సహా అన్ని రకాల గ్రీన్ టెక్నాలజీలు భారత్‌కు అవసరమని ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. భారత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని వాహన తయారీ కంపెనీలు తమ కార్లలో అన్ని రకాల పవర్ ట్రెయిన్‌లను తయారు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వినియోగం తగ్గించేందుకు అన్ని రకాల టెక్నాలజీలను ఉపయోగించాలని కంపెనీ కంట్రీ హెడ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ గులాటీ పేర్కొన్నారు. తాము ఇప్పటికే క్లీన్ ఎనర్జీ టెక్నాలజీకి మారేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. తద్వారా భారత్ లాంటి దేశాల్లో వినియోగదారులకు ఎక్కువ ఆప్షన్లలో కార్లను తీసుకొచ్చామని విక్రమ్ అన్నారు. భారత్ లాంటి మార్కెట్లలో ఈ రకమైన అన్ని టెక్నాలజీలను అందుబాటులో ఉంచేందుకు అవకాశంఉంది. మిగిలిన కంపెనీలు కూడా అన్ని రకాల టెక్నాలజీ అప్‌గ్రేడ్‌కోసం భారీ పెట్టుబడులు కూడా అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక తయారీ ద్వారా ప్రత్యామ్నాయ ఇంధనాలతో నడిచే కార్లధరలను తగ్గించేమార్గాలపై కృషి చేయాలని, దీనికి ప్రభుత్వం నుంచి అనుకూల విధానాలు అందించాలని విక్రమ్ అన్నారు.

# తగ్గిన రష్యా చమురు దిగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** చౌకైన రష్యా చమురు దిగుమతులు వరుసగా మూడో నెల క్షీణించాయి. ఆగస్టు నెలకు సంబంధించి రష్యా నుంచి భారత చమురు దిగుమతులు ఏడునెలల కనిష్టానికి తగ్గి 14.6 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. అంతకుముందు జులైలో 19.9 లక్షల బ్యారెళ్ల రష్యా చమురు దిగుమతి జరిగింది. దేశీయంగా వర్షాకాలం కావడంతో డిమాండ్ తగ్గడమే దీనికి కారణమని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. గతేడాది రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగా రష్యా తక్కువ ధరలకు చమురును విక్రయించడం ప్రారంభించింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు వినియోగ దేశంగా ఉన్న భారత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం రష్యా నుంచి చౌక చమురును కొనుగోలు చేసింది. 2022 ఫిబ్రవరి ముందు వరకు భారత్ చమురు దిగుమతుల్లో ఒకశాతం వాటా ఉన్న రష్యా, ఆ తర్వాత గణనీయంగా పెరిగింది. దాదాపు సగం దిగుమతులు రష్యా నుంచే వచ్చే స్థాయికి చేరింది. ఇటీవల దేశీయ డిమాండ్ తగ్గడం, చమురు సంస్థల మెయింటెనెన్స్ కారణంగా దిగుమతులు తగ్గాయి. మరోవైపు రష్యాతో పాటు ఇరాక్ నుంచి కూడా భారత చమురు కంపెనీలు దిగుమతులను తగ్గించాయి. జులైలో 8.91లక్షల బ్యారెళ్ల నుంచి ఆగస్టులో 8.66 లక్షల బ్యారెళ్లకు క్షీణించాయి. ఇదే సమయంలో సౌదీ అరేబియా నుంచి చమురు దిగుమతి 4.84 లక్షల బ్యారెళ్ల నుంచి 8.20 లక్షల బ్యారెళ్లకు పెరగడం విశేషం.




# 5జి కోసం రిలయన్స్ భారీ రుణ సేకరణ!

**ముంబై, సెప్టెంబరు 4:** దేశంలో అతిపెద్ద టెలికం కంపెనీగా కొనసాగుతున్న రిలయన్స్ జియో, నిధుల సేకరణకు దిగింది. 5జి నెట్‌వర్క్ విస్తరణ కోసం ఈ అమౌంట్‌ను వెచ్చించాలని నిర్ణయించుకుంది. 2023 చివరి నాటికి ఇండియాలోని ప్రతి పట్టణం, నగరానికి 5జిని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని సాకారం చేసుకునేందుకు ఇన్వెస్ట్‌మెంట్స్ స్వీకరణకు మొగ్గుచూపుతోంది. బిఎన్‌పి పరిబాస్ సాయంతో 2 బిలియన్ డాలర్ల ఆఫ్‌షక్షర్ లోన్లు సేకరించడానికి జియో సిద్ధమైంది. ఎరిక్సన్ నుంచి 5జి గేర్ పొందడం కోసం వీటిని వినియోగించనుంది. మొత్తం 9 నెలల వ్యవధిలో ఈ మొత్తాన్ని రుణంగా పొందడానికి రిలయన్స్ ప్లాన్ చేసింది. రాయితీ ప్రక్రియ ద్వారా ఈ నిధులు అందుకోనున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. అయితే ఇదే 9నెలల వ్యవధిలో ఓ వైపు బిఎన్‌పి పరిబాస్ నుంచి లోన్ తీసుకుంటూనే, మరోపక్క బ్యాంకులు సహా పరిబాస్‌కు కూడా తిరిగి చెల్లించాలని చూస్తోంది. అందువల్ల వడ్డీ భారం కూడా తక్కువగానే నమోదుకానుంది. ఇటీవల స్వీడన్‌కు చెందిన ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ ఏజెన్సీ ఇకెఎన్ జియోకు 2.2 బిలియన్ డాలర్ల బీమా కవర్ అందించింది. తద్వారా రుణదాతల్లో భయాందోళనలను అవకాశం లేకుండా పోయింది. జియో ఇప్పటికీ 50 మిలియన్ల 5జి కస్టమర్ బేస్ సొంతం చేసుకుందని రిలయన్స్ ఇండస్ట్రీస్ వార్షిక సమావేశంలో ముఖేశ్ అంబానీ ప్రకటించారు. ఎక్కువ మంది 5జి ఫోన్లకు అప్‌డేట్ కావడం, నెట్‌వర్క్ పరిధి పెంచడం వల్ల ఈ సంఖ్య మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అందుకే ఇప్పటికైతే 5జి ద్వాఆర టెల్కోలు పెద్దగా ఆర్జించనప్పటికీ, భవిష్యత్తులో వృద్ధి భరోసాతో జియో భారీగా విస్తరణ ప్రణాళికలు రచించింది.




# వాణిజ్యం

## యుపిఐతో ఎస్‌బిఐ ఇ-రూపీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఇ-రూపీ చెల్లింపులకు సంబంధించి కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా డిజిటల్ రూపీ చెల్లింపులు చేసేలా యుపిఐ ఇంటర్ ఆపరబుల్ సదుపాయాన్ని ప్రారంభించింది. దీని ద్వారా ఎస్‌బిఐ ఇ-రూపీ యాప్‌ను వినియోగిస్తున్న వారు ఇక మీదట యుపిఐ స్కాన్ ద్వారా లావాదేవీలను నిర్వహించవచ్చని సోమవారం వెల్లడించింది. అలాగే క్యూఆర్ కోడ్‌లను వాడుతున్న వ్యాపారులు రోజువారీ లావాదేవీలకు డిజిటల్ రూపీని ఉపయోగించవచ్చు. ఇప్పటికే ఈ సౌకర్యాన్ని ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో పాటు యాక్సిస్ బ్యాంకు, కెనరా బ్యాంకు, ఎస్ బ్యాంకులు తీసుకొచ్చాయి. భారతీయ రిజర్వ్ బ్యాంకు గతేడాది పైలట్ ప్రాజెక్టుగా తీసుకొచ్చిన ఇ-రూపీ మొదట హోల్ సేల్ విభాగంలోనూ, అనంతరం రిటైల్ చెల్లింపులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే ఎస్‌బిఐతోపాటు ఐసిఐసిఐబ్యాంకు, ఎస్‌బ్యాంకు, ఐడిఎఫ్‌సిబ్యాంకు, యూనియన్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, కోటాక్ మహీంద్రా బ్యాంకులు ఇందులో పాల్గొన్నాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. లాభాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 240.98 పాయింట్లు పెరిగి 65,628.14 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 93.50 పాయింట్లు పెరిగి 19,529.29 పాయింట్ల వద్ద నిలిచింది. దాదాపు అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్, మెటల్, ఆటో, రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, పిఎస్‌యు బ్యాంకు ఒక శాతం నుంచి 2.8శాతం మధ్య పెరిగాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒక శాతం మేర పెరిగాయి. అలాగే జియో ఫైనాన్షియల్ షేరు వరుసగా లాభపడుతూ లిస్టింగ్ ప్రైస్‌ను అధిగమించడం విశేషం. కోల్‌ఇండియా, విప్రో, హెచ్‌సిఎల్‌టెక్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్ వంటి షేర్లు పుంజుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, నెస్లే, ఏసియన్ పెయింట్స్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. ఆగస్టులో 52.3 మిలియన్ టన్నుల ఉత్పత్తిలో సంవత్సరానికి 13శాతం వృద్ధిని నమోదు చేయడంతో కోల్ ఇండియా టాప్ గెయినర్‌గా నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.